17035

అస్పర్శయోగము

అనే

శ్రీ మద్భగవద్గీత

రాజయోగీయము

ప్రథమ భాగము

(6 అధ్యాయములు)

వ్యాఖ్యాత:
శ్రీ దయానంద పొన్నాల రాజయోగి,
శికింద్రాబాద్.

ACCN
5259

కాపీరైట్ రిజిష్టర్డు

వెల రు. 4/-

పీఠిక

కురుపాండవ సంగ్రామంలో దుర్యోధనుని పక్షం వహించి తమతో యుద్ధముచేయుటకై వచ్చినవారెవరో నవలోకించు అర్జునునకు వృద్ధుడగు భీష్మపితామహుడును, ధనుర్విద్యాగురువగు ద్రోణాచార్యులు, గురుపుత్రుడగు నశ్వత్థామయును, పినతండ్రులు. బావమరదులు మొదలగు బంధువులు కనబడిరి. కేవలం రాజ్యసంపాదనకై వీరి నందరిని జంప నుద్యుక్తులమైతిమి గదా యను విషాదము మనమున నుద్భవిల్లి అర్జునునకు మిక్కిలి చిత్తవిక్షోభముకల్గెను.

క్షాత్రధర్మమొకవంక యుద్ధమునకు ప్రోత్సాహించుచుండ మరొకవంక పితృభక్తి, గురుభక్తి బంధుప్రేమ, పాపభయము నాతని వెనుకకు లాగుచుండెను. ఈ సంకటమున బడిన అర్జునుడు కర్తవ్యమేదియో తోచనివాడై

శ్లో॥ కార్పణ్య దోషోపహత స్వభావః
పృచ్ఛామిత్వాం ధర్మ సమ్మూఢచేతాః
యచ్ఛ్రేయ స్స్యాన్నిశ్చితం బ్రూహితన్మే
శిష్యస్తేఽహం శాధిమాంత్వాం ప్రపన్నమ్ ॥

శ్లో॥ నహిప్రపశ్యామి మమాప నుద్యాత్
యచ్ఛోక ముచ్ఛోషణ మింద్రియాణామ్
అవాప్య భూమావసపత్న మృద్ధమ్
రాజ్యం సురాణామపి చాధిపత్యమ్ ॥

అనగా న్యాయాన్యాయ విచార రహిత మనస్కుడగు నేను నిన్నడగుచున్నాను. నిశ్చయపూర్వకముగా నది నాకు చెప్పుము. నేను నీకు శిష్యుడను, శరణాగతుడను. నాకుపదేశింపుము. పృథ్వియందు శత్రుశూన్యమై సర్వసంపదలతోనున్న రాజ్యముగానీ, లేక దేవతలపై నధికారముగల స్వర్గరాజ్యముగాని లభించినను నాకు యీ యుద్ధమువలదు. ఇంద్రియములను తపింపచేయు యీ శోకము నివారించు నుపాయము కనుగొనజాలకున్నాను అని అర్జునుడు శ్రీకృష్ణుని

శరణుజొచ్చెను. భగవంతుడర్జునునకు గీతోపదేశము చేసెను. యుద్ధముచేయనొల్లనని అస్త్ర శస్త్రములను జారవిడచిన ఆ అర్జునుడే నిజేచ్ఛచే చివరకు యుద్ధముసేయుటకు పూనుకొనునట్లుచేసెను. గీతలలోనున్న రహస్య మిదియే.

శ్లో॥ సర్వధర్మాన్ పరిత్యజ మామేకం శరణంవ్రజ
అహంత్వాం సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచ॥

అర్జునా! ప్రవృత్తి నివృత్తి ధర్మములను పాటించువారు, జనన మరణ ప్రవాహమునుండి విడివడకుండా దుఃఖముల బొందుచున్నారు. ఒకరి నిర్ణయ మొకరికి సరిపడదు. కనుక నీవు ఆ ధర్మాధర్మముల నన్నింటిని పరిత్యజించి గర్భ, జన్మ, జరా, మృత్యువర్జితుడనగునన్నా శ్రయింపుము. నేను నీకు ధర్మాధర్మ రూపములగు పుణ్యపాపముల నుండి విముక్తి కల్గింతును. శోకింపకుము యని గీతోపదేశము సమాప్తి గావింపబడినది. గీతయందలి వుపక్రమోపసంహారములివియే.

ప్రవృత్తి నివృత్తి రహిత పరిపూర్ణ పద్ధతి తెలియనివారు కొందరు "తత్వమసి" వాక్యమును ఛాందోగ్యమునుండి గ్రహించి గీత, త్వం, తత్, అసి అను పదార్థ నిర్ణయముగావించెనని నిర్ణయించినారు. కొందరు, కర్మ భక్తి లేక జ్ఞాన పద్ధతులలో నొకదానినే గీత నిర్ణయించినదనియు, మరికొందరు జ్ఞాన కర్మ సముచ్ఛయ పద్ధతిగా భగవానులు గీత ప్రబోధించిరనియు, తమ తమ మత నిర్ణయ పద్ధతుల విడువలేక, భగవంతుని నిర్ణయ విధానము తెలుసుకోక నిర్ణయించినారు. ఆభాష్యము లొకదాని కొకటి సంబంధము లేక "యెవరికివారే యమునాతీరే" నను పద్ధతిగానున్నవి. సర్వధర్మములు పరిత్యజించి నన్నొక్కనినే శరణువేడుమని భగవానుడు నొక్కిచెప్పియున్నాడు. కనుక కర్మ త్యాగము, కర్మఫలత్యాగము గాక, కర్తృత్వ త్యాగ పద్ధతిగా కర్మాచరణ మొనర్చుమని గీత ప్రబోధించుచున్నదని సిద్ధాంతము.

ఇట్లు
పీఠాధిపతి : దయానంద పాన్నాల రాజయోగి, (వ్యాఖ్యాత)

శ్రీ శివరామదీక్షిత అచలగురు పీఠాధిపతి

శ్రీ మదచలఋషి దయానంద
స్వాముల రాజయోగీంద్రులు,
(గ్రంథకర్త.)

స్తోత్ర శ్లోకాః

శ్లో॥ కృష్ణం కమల పత్రాక్షం, పుణ్యశ్రవణ కీర్తనమ్,
వాసుదేవం జగద్యోనిం। నౌమినారాయణం హరిమ్॥

శ్లో॥ కృష్ణాయ యాదవేంద్రాయ జ్ఞానముద్రాయ యోగినే,
నాథాయరుక్మిణీశాయ । నమో వేదాంత వేదినే॥

శ్లో॥ ప్రపన్న పారిజాతాయ । తోత్రవేత్రైక పాణయే,
జ్ఞానముద్రాయ కృష్ణాయ గీతామృత దుహేనమః॥

శ్లో॥ సారథ్య మర్జునస్యాజౌ, కుర్వన్ గీతామృతందదౌ,
లోకత్రయోపకారాయ, తస్మైకృష్ణాత్మనేనమః॥

శ్లో॥ ఏకంశాస్త్రం దేవకీపుత్రగీత । మేకోదేవో దేవకీపుత్రఏవ।
ఏకోమంత్రో దేవకీపుత్రనామ।కర్మాప్యేకం దేవకీ పుత్రసేవా॥

శ్రీ గీతా మహాత్మ్యము

ధరోవాచ :

శ్లో॥ భగవన్! పరమేశాన! భక్తిరవ్యభిచారిణీ.
ప్రారబ్ధం భుజ్యమానస్య; కథంభవతిహేప్రభో!॥ 1

భూదేవి పలికెను. భగవంతుడా, పరమేశ్వరా, ప్రభూ ప్రారబ్ధము ననుభవించు మనుష్యులకు జనన మరణ రహిత అచల స్థితి యెట్లు లభింపగలదు.?

శ్రీవిష్ణురువాచ :

శ్లో॥ ప్రారబ్ధం భుజ్యమానోఽపి గీతాభ్యాసరతః సదా,
సముక్తఃససుఖీలోకే కర్మణానోపలిప్యతే॥

శ్రీ విష్ణువు చెప్పెను. ప్రారబ్ధ భోగియగు మనుష్యుడు యెల్లప్పుడు గీతను అభ్యసించు చుండెనేని యిహలోకముననే ముక్తుడై సుఖించును కర్మమునందు లిప్తుడు కాకుండును.

శ్లో॥ మహాపాపాది పాపాని గీతాధ్యానం కరోతిచేత్।
క్వచిత్ స్పర్శం నకుర్వంతి నళినీదళ మంబువత్॥ 3

గీతాధ్యాన మొనర్చు చుండిన యెడల పద్మపత్రమును నీరుఅంటజాల నట్లు, మహాపాపములును అతిపాపములును కూడ అంటజాలవు అనగా నీటియందు పుట్టిన పద్మ పత్రమును నీరు యెట్లు అంటజాలదో అదే పద్ధతిగా ప్రారబ్ధ కర్మాను భవమునకు పుట్టిన మనుష్యుని. కర్మ అంట జాలదు.

శ్లో॥ గీతాయాఃపుస్తకం యత్ర యత్రపాఠః ప్రవర్తతే,
తత్రసర్వాణి తీర్థాని ప్రయాగాదీని తత్రవై॥ 4

శ్లో॥ సర్వేదేవాశ్చఋషయో యోగినఃపన్నగాశ్చయే,
గోపాలా గోపికాశ్చాపి నారదోద్ధవపార్షదైః॥ 5
సహాయోజాయతే శీఘ్రం యత్ర గీతా ప్రవర్తతే॥

యెచ్చట గీతా గ్రంథముండునో, (గీతాధనము వుండునో) మరియు నెచ్చట గీతా పాఠము రీతిగా ప్రవర్తన జరుగునో అచ్చట ప్రయాగాది సర్వతీర్థములు వెలయు చుండును. మరియు అచ్చట సమస్త దేవతలును ఋషులును యోగులును, పన్నగులును, నారదుడును వుద్ధవుడును, పార్షద సహితులగు గోపాలుడను గోపికలను వుందురు. గీతాపఠనము జరిగెడుచోట వీరిసాహాయ్యము శీఘ్రముగనే లభించును

శ్లో॥ యత్రగీతావిచారశ్చ పఠనం పాఠనం శ్రుతమ్,
తత్రాహం నిశ్చితం పృథ్వి!నివసామి సదైవహి॥ 6

ఓ భూదేవి గీతలు విచారింపబడెడు తావునను గీతా పఠన పాఠన శ్రవణములు జరిగెడు చోటను నేను సర్వదా వాసమొనర్తునని నీవు నిశ్చితముగా గ్రహింపుము.

శ్లో॥ గీతాశ్రయోఽహంతిష్ఠామి గీతామేచోత్తమంగృహమ్।
గీతాజ్ఞానముపాశ్రిత్యత్రీన్లోకాన్పాలయామ్యహమ్॥ 7

గీతయే నాకాశ్రియము. గీతయే నాకు వుత్తమమగు గృహము. గీతాజ్ఞానము ననుసరించియే నేను త్రిలోకములను పాలించు చున్నాను.

శ్లో॥ గీతాయే పరమా విద్యాబ్రహ్మ రూపా నసంశయః।
అర్ధమాత్రాక్షరా నిత్యా స్వనిర్వాచ్య పదాత్మికా॥ 8

గీత నన్ను నుసరించి తెల్పెడి పరవిద్యయును బ్రహ్మరూపమును అయి యున్నది ఈ గీతా జ్ఞానము అవాఙ్మానస గోచరమును వినాశరహితమును నిత్యమును అనిర్వాచ్యమును అను విషయమున సందేహము లేదు.

శ్లో॥ చిదానందేన కృష్ణేనప్రోక్తా స్వముఖతోఽర్జునమ్।
వేదత్రయీ పరానంద తత్త్వార్థ జ్ఞానసంయుతా॥ 9

వేదస్వరూపమును పరమానంద ప్రదమును తత్త్వజ్ఞాన బోధకమును అగు గీతను శ్రీ కృష్ణుడు స్వయముగా అర్జునునకు బోధించినాడు.

శ్లో॥ యోఽష్టాదశజపేన్నిత్యంనరో నిశ్చలమానసః,
జ్ఞానసిద్ధింసలభతే తతో యాతి పరంపదమ్॥ 10

గీతను దానియందలి నిర్ణయ పద్ధతిని తెలుసుకొని నిశ్చల చిత్తమున పఠించు వ్యక్తి, జ్ఞాన సిద్ధిని పొందును.పిదప నతడు జన్మరహితుడగును

శ్లో॥ పాఠేఽసమర్థః సంపూర్ణే తదర్ధం పాఠమాచరేత్,
తదా గోదానజంపుణ్యం, లభతేనాత్ర సంశయః॥ 11

గీతయందలి నిర్ణయ పద్ధతి తెలియక పఠించువారు సంపూర్ణ ఫలము పొందక భ్రాంతి జన్య ఫలము మాత్రము పొందగలరు. గోదాన పుణ్యం అనగా ఆవును దానము చేసినవాడు నేను పుణ్యాత్ముణ్ణనే అనుకొని సంతోషించినట్లు గీతయందలి నిర్ణయ పద్ధతి తెలియక పఠించువాని పుణ్యము అంతగానే వుండును.

శ్లో॥ త్రిభాగం పఠమానస్తు గంగాస్నానఫలం లభేత్,
షడంశం జపమానస్తు సోమయాగఫలం లభేత్. 12

శ్లో॥ ఏకాధ్యాయంతు యో నిత్యం పఠతే భక్తిసంయుతః,
రుద్రలోకమవాప్నోతి గణో భూత్వా వసేచ్చిరమ్. 13

శ్లో॥ అధ్యాయంశ్లోకపాదంవా నిత్యం యః పఠతే నరః,
సయాతి నరతాం యావన్మనుకాలం వసుంధరే. 14

శ్లో॥ గీతాయాః శ్లోకదశకం సప్త పంచ చతుష్టయమ్,
ద్వౌ త్రి ఏకం తదర్ధంవా శ్లోకానాం యః పఠేన్నరః 15

శ్లో॥ చంద్రలోకమవాప్నోతి వర్షాణామయుతం ధ్రువమ్,
గీతాపాఠసమాయుక్తో మృతో మానుషతాం వ్రజేత్. 16

శ్లో॥ గీతాభ్యాసం పునః కృత్వా లభతే ముక్తిముత్తమామ్,
గీతేత్యుచ్చారసంయుక్తో మ్రియమాణో గతిం లభేత్. 17

శ్లో॥ గీతార్థశ్రవణాసక్తో మహాపాపయుతోఽపివా,
వైకుంఠం సమవాప్నోతి విష్ణునాసహ మోదతే. 18

మూడవ భాగము పఠించు వానికి గంగా స్నానఫలము లభించును. ఆరవభాగవము పఠించు వానికి సోమ యాగఫలము లభించును. ఒక అధ్యాయము చదువు వానికి రుద్రలోకము దొరకును. ప్రతి దినము ఒక అధ్యాయమును లేక నాల్గు శ్లోకములు పఠించువాడు మన్వంతరము వరకు మనుష్యుడై జన్మించును. పది, ఏడు, ఐదు నాలుగు, రెండు, మూడు. ఒకటిలేక అర్ధశ్లోకమును పఠించు మనుష్యుడు చంద్రలోకమున వెయ్యి సంవత్సరములు వుండును. యీ పద్ధతిగా గీత పఠించువాడు. మరణానంతరము మనుష్యుడై పుట్టును. యితరములగు హీన జన్మల చేందడు. అతడు మరల గీత పాఠమొనర్చి వుత్తమమగు ముక్తిని పొందును. మరియు మరణ సమయమున గీత శబ్దమునుచ్ఛరించిన సద్గతి లభించును.

గీతార్థమును శ్రవణము చేయవలయునని శ్రద్ధగలవాడు మహా పాపాత్ముడే యైనను వైకుంఠము పొంది విష్ణునితో గూడ ఆనందించును

గీతోపదేశం

అస్పర్శయోగము అనే
శ్రీమద్భగవద్గీత
రాజయోగీయము
ప్రథమాధ్యాయము
అర్జున విషాదయోగము.

ధృతరాష్ట్ర ఉవాచ :

శ్లో॥ ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః,
మామకాః పాండవాశ్చైవకిమకుర్వత సంజయ ! ౧

ఓ సంజయా! ఏ క్షేత్రమును ప్రజలు ధర్మక్షేత్రమని యందురో అట్టి కురుక్షేత్రమునకు పాండవులును, నా కుమారులును, యుద్ధము చేయుటకై వెళ్ళియున్నారు. వారు యేమిచేసిరో నాకు చెప్పుము. అని పుత్రమోహమున ధృతరాష్ట్రుడడిగెను.

సంజయ ఉవాచ :

శ్లో॥ దృష్ట్వాతు పాండవానీకం వ్యూఢం దుర్యోధనస్తదా,
ఆచార్యముపసంగమ్య రాజా వచనమబ్రవీత్. ౨

శ్లో॥ పశ్యైతాం పాండుపుత్రాణా మాచార్యమహతీంచమూమ్,
వ్యూఢాంద్రుపదపుత్రేణ తవ శిష్యేణ ధీమతా 3

పాండవులసేన వ్యూహాకారముగ చేరుటగాంచి, రాజగు ధుర్యోధనుడు ద్రోణాచార్యుని కడకేగి, "మీవద్ద యుద్ధవిద్యాశిక్షణ పొంది నేర్చుకొనిన దృష్టద్యుమ్నుడు, ఈ వ్యూహము నేర్పరచినాడు. పాండవులసేన యేరీతిని విస్తరింపజేసెనో జూడుము:

శ్లో॥ అత్రశూరా మహేష్వాసా భీమార్జునసమా యుధి,
యుయుధానో విరాటశ్చ ద్రుపదశ్చ మహారథః ౪

శ్లో॥ ధృష్టకేతుశ్చేకితానః కాశిరాజశ్చ వీర్యవాన్,
పురుజిత్ కుంతిభోజశ్చ శైబ్యశ్చ నరపుంగవః. ౫

శ్లో॥ యుధామన్యుశ్చ విక్రాంత ఉత్తమౌజాశ్చ వీర్యవాన్,
సౌభద్రో ద్రౌపదేయాశ్చ సర్వ ఏవ మహారథాః. ౬

అభిమానమునందు, బలమునందు, పరాక్రమమునందు భీమార్జునులతో సమానులగువారు ఈ సైన్యమునందున్నారు. చూడుడు. సాత్యకి, విరాట్ రాజు, వీరశ్రేష్టుడగు ద్రుపదుడు, ధృష్టకేతువు, చేకితానుడు, కాశీరాజు, పురుజిత్తు, కుంతిభోజుడు, శైబ్యుడు, యుధామన్యుడు, ఉత్తమౌజుడు, అభిమన్యుడు, ఉపపాండవులు, మున్నగు మహారథులు గలరు.

శ్లో॥ అస్మాకం తు విశిష్టాయేతాన్నిబోధ ద్విజోత్తమ !
నాయకా మమ సైన్యస్య సంజ్ఞార్థం తాన్ బ్రవీమి తే. ౭

శ్లో॥ భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ కృపశ్చ సమితింజయః,
అశ్వత్థామా వికర్ణశ్చ సౌమదత్తిర్జయద్రథః. ౮

బ్రహ్మదేవుడుకూడ నిర్ణయించ జాలనంత సామర్థ్యముగల వీరులు, ప్రసిద్ధులగు శూరులు, మన సేనయందు గలరు. చూడుడు. మీరు(అనగా)భీష్ముడు, కర్ణుడు, కృపాచార్యులు, వికర్ణుడు, అశ్వత్థామ సమితింజయుడు, సౌమదత్తుడు మొదలుగాగల వారలున్నారు.

శ్లో॥ అన్యేచ బహవశ్శూరా మదర్థే త్యక్త జీవితాః,
నానాశస్త్ర ప్రహరణాస్సర్వే యుద్ధ విశారదాః. ౯

శస్త్రవిద్యానేర్పరులు, అనగా, శస్త్రములు ముక్త, అముక్త, ముక్తాముక్త, యనిత్రివిధములు, ముక్తయనగా, చక్రాదులు; అముక్తయనగా, ఖడ్గాదులు; ముక్తాముక్తయనగా, నారాచాదులు (అచ్చము ఇనుముతో చేసినవి).

అస్త్ర, శస్త్ర ప్రయోగ మంత్ర విద్యలలో శత్రునాశనమునకు గాను, మారణ, ఆకర్షణ. స్థంభన, ఉచ్చాటన, మోహన క్రియల యందు నేర్పరులు.

తమ అవయవములు పరితాపముతో నిండియుండి. మల్ల విద్యయందు పరిపూర్ణమైన నేర్పు గలవారు, హృదయపూర్వకముగా త్రికరణశుద్ధితో, తమ ప్రాణములనైన లక్ష్యపెట్టక, నాకొఱకై (అనగా) ప్రభుభక్తిగలిగి నన్ను అనుసరించినవారు అసంఖ్యాకులున్నారు.

శ్లో॥ అపర్యాప్తం తదస్మాకం బలం భీష్మాభిరక్షితమ్,
పర్యాప్తం త్విదమే తేషాం బలం భీమాభిరక్షితమ్. ౧౦

శ్లో॥ అయనేషుచ సర్వేషు యథాభాగమవస్థితాః,
భీష్మమేవాభిరక్షంతు భవంతస్సర్వ ఏవహి. ౧౧

భీష్మ పితామహునిచే నిర్మింపబడిన ఈ సేన ఒక దుర్గమువలె శత్రువునకు ఱభేద్యముగా, నేత్రములకు అపారముగా కన్పించుచున్నది. పాండవసేన చాలా కొద్దిది. పరిమితముగా తెలియుచున్నది. భీమసేనుడు సేనాధిపతిగా నుండి రక్షించుచున్నాడు. ఈ సేనకు మహావీరుడగు భీష్ముడు సేనాధిపతిగా నియమింపబడిరి. "మీరందరు భీష్ముని ఆజ్ఞలను మన్నించి పాలించుడు. మహారథుల విభాగ పద్ధతిగా మీమీ సేనల నిర్ణయించుకొని భీష్ముని రక్షించుడు. ఎందుకనగా, ఈ సైన్య శక్తియంతయు వీరిపైన ఆధారపడి యున్నది." అని దుర్యోధనుడు చెప్పెను.

శ్లో॥ తస్య సంజనయన్ హర్షం కురువృద్ధః పితామహః,
సింహనాదం వినద్యోచ్చై శ్శంఖం దధ్మౌ ప్రతాపవాన్. ౧౨

శ్లో॥ తత శ్శంఖాశ్చ భేర్యశ్చ పణవానక గోముఖాః.
సహసైవాభ్యహన్యంత స శబ్దస్తుములోఽభవత్. ౧౩

సేనాధిపతియగు భీష్ముడు, రాజగు దుర్యోధనుని మాటలువిని, సంతోషచిత్తుడై, దుర్యోధనునకు, ఆనందము కలుగునట్లు శత్రుసేనకు భీతికలుగునట్లు, సింహనాదము చేసి శంఖమును ఊదెను. పిమ్మట, అసంఖ్యాకములగు శంఖములు, భేరులు, ఢక్కలు, రణశృంగములు ఒకేసారిగా వాయింపబడెను. అందువలన, ఎంతటి వీరులకైనా అచ్చట నిల్చుటకు భయంకరముగా నుండెను.

శ్లో॥ తత శ్శ్వేతై ర్హయైర్యుక్తే మహతిస్యందనేస్థితౌ,
మాధవః పాండవశ్చైవ దివ్యౌ శంఖౌ ప్రదధ్మతుః. ౧౪

శ్లో॥ పాంచజన్యం హృషీకేశో దేవదత్తం ధనంజయః,
పౌండ్రం దధ్మౌ మహాశంఖం భీమకర్మా వృకోదరః. ౧౫

శ్లో॥ అనంతవిజయం రాజా కుంతీపుత్రో యుధిష్ఠిరః
నకుల స్సహదేవశ్చ సుఘోష మణిపుష్పకౌ. ౧౬

భయంకరమగు రణభేరులు వినినపిదప, తెల్లగుఱ్ఱములతో కట్టబడిన గొప్ప రథమున శ్రీకృష్ణుడు, అర్జునుడు దివ్యములగు శంఖద్వయమును (అనగా) పాంచజన్యమను శంఖమును, హృషీకేశుడగు శ్రీకృష్ణుడును, దేవదత్తమను శంఖమును ధనంజయుడను అర్జునుడును ఊదిరి. ధర్మరాజు అనంతవిజయమను శంఖమును, నకులుడు సుఘోషమను శంఖమును, సహదేవుడు మణిపుష్పకమనెడి శంఖమును ఊదిరి. ఈ శంఖారావముల వలన, కౌరవసేన రణవాద్యములు ఆగిపోయెను. వారలకు ఈ శంఖధ్వనులు భయంకరముగా తోచసాగెను.

శ్లో॥ కాశ్యశ్చ పరమేష్వాస శ్శిఖండీ చ మహారథః,
ధృష్టద్యుమ్నో విరాటశ్చ సాత్యకి శ్చాపరాజితః. ౧౭

శ్లో॥ ద్రుపదో ద్రౌపదేయాశ్చ సర్వశః పృథివీపతే!
సౌభద్రశ్చమహాబాహు, శ్శంఖా౯ దధ్ముః పృథక్ పృథక్ ౧౮

శ్లో॥ సఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్,
నభశ్చ పృథివీంచైవ తుములో వ్యనునాదయ౯. ౧౯

ఓ ధృతరాష్ట్ర భూపతీ! ఆ సమయమును కాశీరాజు, శిఖండి, ధృష్టద్యుమ్నుడు, విరాటుడు, సాత్యకి, ద్రుపదుడు, ద్రౌపదీ పుత్రులు, అభిమన్యుడు మొదలగువారు నలువైపుల నుండి వేరువేరుగా తమ తమ శంఖములను ఊదిరి. అట్టి ధ్వని భూమ్యాకాశములు ఆవరించి దుర్యోధనాదుల హృదయములు భేదించి కంపన మొనర్చెను.

శ్లో॥ అథవ్యవస్థితా౯ దృష్ట్వా ధార్తరాష్ట్రా౯ కపిధ్వజః,
ప్రవృత్తే శస్త్రసంపాతే ధనురుద్యమ్య పాండవః ౨౦

శ్లో॥ హృషీకేశం తదా వాక్యమిదమాహ మహీపతే,

ఓ మహీపతీ! ఉభయ సైన్యములు యుద్ధసన్నద్ధులుకాగా కపిధ్వజుడగు అర్జునుడు గాంచి తన విల్లునెత్తి శ్రీ కృష్ణునితో నిట్లు పలికెను.

అర్జున ఉవాచ:

సేన యోరుభయోర్మధ్యే రథం స్థాపయ మేఽచ్యుత. ౨౧

శ్లో॥ యావదేతాన్నిరీక్షేఽహం యోద్ధుకామానవస్థితాన్,
కైర్మయా సహ యోద్ధవ్య మస్మిన్ రణసముద్యమే. ౨౨

శ్లో॥ యోత్స్యమానానవేక్షేఽహం య ఏతేఽత్ర సమాగతాః,
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధేర్యుద్ధే ప్రియ చికీర్షవః. 23

ఓ దేవా! ఉభయ సేనల మధ్యను నారథము నిలుపుము. ఎందుకనగా, దుర్బుద్ధి యగు దుర్యోధనుని హితులగు శూరులు యుద్ధము చేయుటకు యిటకు వచ్చియున్నారు. ముఖ్యముగా నేను యెవ్వరితోడ యుద్ధము చేయవలయునో, వారందరిని చూచుటకొఱకు రథము నిల్పుమనియున్న అర్జునుని మాటలు ధృతరాష్ట్రునకు చెప్పి, సంజయు డిటులనెను.

సంజయ ఉవాచ:

శ్లో॥ ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత!
సేనయోరుభయోర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్. ౨౪

శ్లో॥ భీష్మ ద్రోణ ప్రముఖత స్సర్వేషాం చ మహీక్షితామ్,
ఉవాచ పార్థ! పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి. ౨౫

ఓ ధృతరాష్ట్రా! అర్జునుడు శ్రీకృష్ణపరమాత్మతో నిట్లుచెప్పగా శ్రీకృష్ణుడు భీష్మ ద్రోణుల యెదుట, ఇతర రాజుల యెదుట, రెండు సేనల మధ్యగా రథశ్రేష్ఠమును నిల్పి, అర్జునా! ఇచట చేరియున్న ఈ కౌరవ సేనను చూడుమని చెప్పెను.

శ్లో॥ తత్రాపశ్యత్ స్థితాన్ పార్థః పితౄనథ పితామహాన్,
ఆచార్యాన్ మాతులాన్ భ్రాతౄన్ పుత్రాన్ పౌత్రాన్
సఖీంస్తథా ౨౬

శ్లో॥ శ్వశురాన్ సుహృదశ్చైవ సేనయోరుభయోరపి
తాన్ సమీక్ష్య స కౌంతేయ స్సర్వాన్ బంధూనవస్థితాన్ ౨౭

శ్లో॥ కృపయా పరయాఽవిష్టో విషీదన్నిదమబ్రవీత్

అతడు రెండుసేనలయందున్న గురువులను, తాతలను, మేనమామలను, పుత్రులను, పౌత్రులను, స్నేహితులను చూచి అత్యంత మోహావిష్టుడై శ్రీకృష్ణభగవానునితో నిట్లు పలికెను.

అర్జున ఉవాచ:

దృష్ట్వేమం స్వజనం కృష్ణ! యుయుత్సుం సముపస్థితం. ౨౮

శ్లో॥ సీదంతి మమగాత్రాణి ముఖంచపరి శుష్యతి,
వేపథుశ్చ శరీరేమే రోమహర్షశ్చ జాయతే. ౨౯

శ్లో॥ గాండీవం స్రంసతే హస్తాత్ త్వక్చైవ పరిదహ్యతే
నచ శక్నోమ్యవస్థాతుం భ్రమతీవ చ మే మనః 30

ఓ శ్రీకృష్ణా! యుద్ధార్థమరుదెంచిన బంధువులనుజూడ నా అవయవములు పట్టు తప్పుచున్నవి. నా శరీరము వణకుచున్నది. రోమములు నిక్కుచున్నవి. గాండీవము చేతినుండి జారుచున్నది. చర్మము దగ్ధమగుచున్నట్లున్నది. మనస్సు చంచలత్వమునొందినది. స్థిరముగా నేను నిల్వజాలకున్నాను. మరియు అమంగళ సూచకములగు అపశకునములను జూచుచున్నాను.

మోహ నిర్ణయము

ఆకాశపంచకము

శ్లో॥ కామ[illegible] స్తథాలోభో భయం మోహనమేవచ
ఆకాశస్య గుణాః ప్రోక్తా స్సమాంశాః పరికీర్తితాః

కోరిక. క్రోధము, [illegible]భము, మోహము, భయము, ఈ అయిదు

ఆ కా శ పం చ క ము.

కోరికయనగా:- ధన ధాన్యాది వస్తువాహన రూప [illegible] కాంక్షలు గల చిత్తవృత్తి, ఇది ఆకాశాంశమునందలి వాయువా[illegible] వలన కల్గును. దీనికి స్థానము కంఠము.

2. క్రోధమనగా:- తాను చేయునట్టి పనులకు విఘ్నముచేయు వానిని శిక్షించవలయుననే ఉగ్రతగల చిత్తవృత్తి. ఇది ఆకాశము నందలి అగ్ని అంశము వలన కల్గును. దీని స్థానము ముఖము.

3. లోభమనగా:- తనకు లభించిన పదార్థ మితరుల కియ్యగూడదను, చిత్త వృత్తి. ఇది ఆకాశాంశమునందలి అవకాశాంశము వలన కలుగును. దీని స్థానము భ్రూమధ్యము.

4. మోహమనగా:- పుత్రి, పౌత్ర, కళత్రాదుల యందు మిక్కుటమగు ప్రేమ కలిగి యుక్తా యుక్తముల నెరుగని చిత్త వృత్తి. ఇది ఆకాశాంశమునందలి జలాంశము వలన కలుగును. దీని స్థానము నాభి.

5. భయమనగా:- తనయొక్క ధన, మాన, ప్రాణంబులకు భంగము కలుగగలదనే చిత్తవృత్తి. ఇది ఆకాశము నందలి పృథ్వ్యాంశము వలన కల్గును. దీని స్థానము హృదయము.

సీ॥ "కోరుట కామంబు, కోరినయర్థంబు కొనసాగకుండిన క్రోధమగును," అనే న్యాయమున, రాయభాగాదులవలన రాజ్యకాంక్షసిద్ధించనందున పాండవులు క్రోధావేశులై యుద్ధభూమి కరుదెంచి యుద్ధసన్నద్ధులై యుండగా అర్జునుడు, పుత్ర పౌత్ర, గురు, బంధు జనాళిని చూచి క్రోధమును విడనాడి మోహపరవశుడై చుక్కాని లేక సుడిగాలిలో చిక్కుకొని దరిదాపులు లేక అల్లాడుచుండు నావ రీతి అర్జునుడు యుక్తాయుక్తము లెరుగని వాక్యములు పలుకుచున్నాడు. కామ, క్రోధ లోభ మోహ భయాదులు ఒక్క అర్జుననే భ్రమింపచేసినవనే నిర్ణయముకాదు. జంగమ జీవోపాధులలో ముఖ్యముగా మానవోపాధిని అధికముగా భ్రమింపజేయును గనుక, ఆకాశ పంచకమగు కామ, క్రోధ, లోభ, మోహ, భయాదులు మానవాళికి ప్రథమ శత్రువులని తెలియవలెను.

శ్లో॥ నిమిత్తాని చ పశ్యామి విపరీతాని కేశవ!
నచ శ్రేయో௨ నుపశ్యామి హత్వా స్వజనమాహవే. ౩౧

ఓ కృష్ణా! పెక్కు విధముల యోచించి చూడగా యుద్ధమున స్వజనులను చంపగా గలిగెడి మేలును గ్రహింపజాలకున్నాను. గనుక, యుద్ధము చేయకుండుటే శ్రేష్ఠమని నాకు తోచుచున్నది. ఈయుద్ధము చేయకుండ కలిగెడి మేలు ఏదైనయున్నచో కలుగనిమ్ము.

శ్లో॥ నకాంక్షే విజయం కృష్ణ! న చ రాజ్యం సుఖాని చ,
కిం నో రాజ్యేన గోవింద! కిం భోగైర్జీవితేనవా. ౩౨

శ్లో॥ యేషామర్థే కాంక్షితం నో రాజ్యం భోగా స్సుఖాని చ,
తఇమే௨ వస్థితా యుద్ధే ప్రాణాం స్త్యక్త్వా ధనాని చ. ౩౩

శ్లో॥ ఆచార్యాః పితరః పుత్రా స్తథైవ చ పితా మహాః,
మాతులాః శ్వశురాఃపౌత్రాఃశ్యాలాః స్సంబంధిన స్తథా ౩౪

ఓ కృష్ణా! నేను యుద్ధమున జయముగోరను, రాజ్యభోగంబులు కూడ నాకక్కరలేదు. ఎందుకనగా, ఎవరికొరకు రాజ్యమును, సుఖమును, భోగమును, కోరుచుంటిమో, ఆ పుత్రపౌత్ర గురుబంధు జనంబులు తమ తమ ధన మాన ప్రాణంబుల పైన ఆశను వదలి యుద్ధసన్నద్ధులై నిలచియున్నారు. గనుక, నే నెవరిపై నా అస్త్రములను ప్రయోగించను?

శ్లో॥ ఏతాన్నహంతుమిచ్ఛామి ఘ్నతో௨ పి మధుసూదన,
అపి త్రైలోక్య రాజ్యస్య హేతోః కి న్నుమహీ కృతే. ౩౫

శ్లో॥ నిహత్య ధార్తరాష్ట్రా న్నః కా ప్రీతిః స్యా జ్జనార్దన!
పాపమేవా శ్రయేదస్మాన్ హత్వై తానాతతాయినః ౩౬

ఓ మధుసూదన ! ఒకవేళ వీరునన్ను చంపదలచినప్పటికీ వీరిని

నేను చంప నిష్టపడను. భూలోక రాజ్యమేగాదు, స్వర్గ పాతాళంబులు చేరి త్రిలోక రాజ్యాధిపత్యము లభించినను వీరిని చంపను. "ఆతతాయి పద్ధతియగు, ఇంటికి నిప్పంటించుట, విషముపెట్టి చంపుట, ధనము అపహరించుట, భూమి నపహరించుట, పరస్త్రీల చెరుపుట, అస్త్రము చేతబూనుట, పాపపద్ధతి. ఇట్టి పాపపద్ధతి వీరియందుగలదు; గనుక వారిని చంపుము"నియెదవేమో! పాపాత్ములనుచంపిన పాపమేసంభవించును. అందువలన నామానవధర్మము నశించి పశుప్రాయుడను కాగలను. ఎట్లనగా, అడవియందు ఆశ్రయము కలిగించుకొన్న చకోరము అడవికినిప్పంటుకొనడముచూచి అడవిని విడచి ఇతరానుకూల స్థానమాశ్రయముగా నిర్మించుకొన్నట్లు, ధర్మము నాఅంతఃకరణమును విడనాడి ఇతర స్థానము నాశ్రయించును. గనుక, ఈపాపరూపమైన యుద్ధము నేను చేయను.

శ్లో॥ తస్మాన్నార్హా వయంహంతుంధార్తరాష్ట్రాన్ సబాంధవాన్,
స్వజనం హి కథం హత్వా సుఖినః స్యామ మాధవ ! 32

ఓ మాధవా ! మానవత్వము నన్ను విడిచిపోయిన యెడల నాకు యెట్టి సుఖముండబోదు. అందువలన బంధుజనులగు దుర్యోధనాదులను జంపుట నాకు తగదు.

శ్లో॥ యద్యప్యేతే న పశ్యంతి లోభోపహత చేతసః,
కులక్షయకృతం దోషం మిత్రద్రోహే చ పాతకమ్. ౧౮

శ్లో॥ కథం న జ్ఞేయమస్మాభిః పాపాదస్మాన్నివర్తితుమ్,
కులక్షయ కృతం దోషం ప్రపశ్యద్భిర్జనార్దన ! 39.

ఈ దుర్యోధనాదులు లోభపూరిత చిత్తులై మానవనాశనము వలన కలుగు దోషమును మిత్రద్రోహమువలన కలుగు పాపమును

తెలియక అంధులై యుద్ధమొనర్చుటకు సంసిద్ధులైనారు. కులక్షయము వలన కలుగు ఈ పాపమునుండి నేను ఏల తప్పించుకొనకూడదు? శ్రు॥ దుష్టాదూరవర్జితః, అను న్యాయమున, ఈ దుష్టులకు మనము దూరముగా నేల యుండకూడదు? ఈవిషయము నీవు యోచింపుము.

శ్లో॥ కులక్షయే ప్రణశ్యంతి కులధర్మా స్సనాతనాః,
ధర్మే నష్టే కులం కృత్స్న మధర్మో ఽభిభవత్యుత. ౪౦

శ్లో॥ అధర్మాభిభవాత్ కృష్ణ! ప్రదుష్యంతి కులస్త్రియః,
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణ సంకరః. ౪౧

పరమేశ్వరోపాధియందుగల స్థావరజంగమ జీవోపాధులయందు ఒక తెలివిగలస్థావరంబులు, రెండు తెలువులుగలజలచరంబులు, మూడు తెలువులుగల పక్షులు, నాల్గు తెలువులు గలవి పశువులు. ఐదు తెలువులుగలవారు మానవులుగానున్నారు. తమ దుష్టత్వమువలన ఒకరినొకరు చంపుకొనినయెడల మానవజాతియంతయు నాశనమగును అందువలన పరంపరగా వచ్చే త్రికరణశుద్ధి రూపమగు మానవవంశాచారము పురుష శిక్షకులు లేనందున ప్రణశించి ఆత్మఘాతుకమగు నధర్మము పాలగుదురు. (అనగా) మానవత్వము విడనాడి పశుప్రాయులగుదురు), కులస్త్రీలు దుష్టులగుదురు.

ఎప్పుడిట్టి దుస్థితి కలుగునో అప్పుడు వర్ణ సంకర మేర్పడును. ఏలననగా.

శ్లో॥ అన్నాత్తేజో మనఃప్రాణ శ్చక్షుఃశ్రోత్రం యశోబలం
ధృతిశ్శ్రీ స్తధాశుక్లం పరాన్నం వర్జయేద్బుధః

(శంఖలిఖితస్మృతి)

అన్నమువల్ల తేజస్సు, ప్రాణము, కన్ను, చెవి, కీర్తి, బలము,

ooooooooooooooooooooooooooooooooooooooooooooooooooo

...స్థ్యము. సంతతిసృష్టియ జ్ఞానము: యుత్పత్తికి కారణమగు శుక్లము, అన్నమువలన కలుగుచున్నవి గనుక పరాన్నమును పెద్దలు వర్జించెదరు, ఎందుకనగా,

శ్లో॥ పరాన్నేనతు భుంక్తేనా మైథునం యోగగచ్ఛతి:
యస్యాన్నం తస్యతేపుత్రాః అన్నాచ్ఛుక్లం ప్రవర్తతే.

ఎవరికి పరుల అన్నము భుజించి వృద్ధి పొందిన మైథునమునల్ల పుత్రులు కలుగుచున్నారో, ఎవరి అన్నమువల్ల శుక్లము కలుగుచున్నదో వారిసంతానమగుచున్నది. పరమేశ్వరోపాధియందుగల సర్వులు అన్నమువలనపుట్టి, అన్నమువలన పెరిగి, అన్నరూపమైన పృథివియందు లయమును పొందుచున్నారు గనుక, భుజించు అన్నపానాదులు పాపరహితముగా యుండవలయును. అందువలన, దానినుండి తేజస్సు (ఓజస్సు) మనస్సు, ప్రాణము, శరీర అవయవంబులు, కీర్తి, బలము, ధైర్యము, ధర్మాధర్మ నిర్ణీత శాస్త్రజ్ఞానము ఉపాధికి కారణమగు శుక్లము, పరమేశ్వర సృష్టి నిర్ణయానుసారముండును. పాపభూయిష్ఠమైన అన్నము, (అనగా, లంచము, కూటసాక్ష్యము, జారత్వము, చోరత్వము, మొదలుగాగలవానివల్ల కలిగినదగు నెడల దాని నుండి ఉపాధులగు శరీర అవయవంబులు మనస్సు, ప్రాణము, బలము, ధైర్యము, పరమేశ్వర సృష్టికి వ్యతిరిక్తముగా పాపరూపపద్ధతితో నుండును. గనుక, మనము వీరిని చంపినయెడల వీరిభార్యాపుత్రాదులను రక్షించువారులేక అధర్మ ప్రవర్తకులుగా త్రికరణశుద్ధి లేనివారలై పరాన్నముకై నాధారపడి బ్రతుకనేర్చిపాపాత్ములగుచున్నారు. అందువలన పరమాత్మసృష్టియందు పరంపరగా ఉపాధియగుచున్న మానవోపాధి చెడి, పశుపక్షి క్రిమికీటకాది ఉపాధులు గలుగుచున్నందున మానవోపాధియొక్క వర్ణసంకరమగుచున్నది.

శ్లో॥ సంకరోనరకాయైవ కులఘ్నానాం కులస్య చ,
పతంతిపితరోహ్యేషాం లుప్తపిండోదక క్రియాః. ౪౨

మానవోపాధియొక్క వర్ణసంకరము నరక కారణమగుచున్నది. అనగా తిరిగిమానవోపాధి కలుగునంత వరకు నీచోపాధులగు క్రిమికీటక జంతుజాలములయందే ఉపాధి కలుగును గనుక నరకమని చెప్పబడును. మానవోపాధులు, ఇకముందు పుట్టబోవు ఉపాధులు ఇప్పుడు పుట్టి యున్న జీవులు, మానవధర్మ ప్రవర్తకులు (అనగా, ధర్మానుకూల (పిండ) అన్నపానాదులొసంగువారు) లేనందుననరకప్రాప్తి చెందెదరు.

శ్లో। దోషైరేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః,
ఉత్సాద్యంతే జాతిధర్మాః కులధర్మాశ్చశాశ్వతాః. ౪౩

మరియు, వర్ణసంకరకారణములగు దోషములవలన మానవ కులనాశనమును సృష్ట్యాదినుండి వచ్చుచున్న మానవస్వధర్మమును సమూలముగా నశించుచున్నవి.

శ్లో। ఉత్సన్న కులధర్మాణాం మనుష్యాణాం జనార్దన!
నరకే నియతం వాసో భవతీత్యను శుశ్రుమ. ౪౪

శ్లో। అహో బత! మహత్ పాపం కర్తుం వ్యవసితావయమ్,
యద్రాజ్య సుఖలోభేన హంతుం స్వజనముద్యతాః. ౪౫

ఓ! జనార్ధన, స్వధర్మ భ్రష్టులగు మానవులు దీర్ఘకాలము నరకమున యుండగలరని ముందుగా వినియుండియూ, ఇట్టి ఘోరపాపమును జేయుటకు సంసిద్ధులమైతిమి. శరీరసుఖమునకు రాజ్య భోగంబులు గోరుచుంటిమి. శరీరసంబంధులగు బంధునాశనమునకు ప్రయత్నించుచుంటిమి, గనుక, ఇట్టి మహాపాపము తగని పని గనుక

శ్లో॥ యది మామప్రతీకారమశస్త్రం శస్త్రపాణయః,
ధార్తరాష్ట్రా రణే హన్యుస్తన్మే క్షేమతరం భవేత్. ౪౬

అస్త్రశస్త్రములులేని నిరాయుధుడనగు నన్ను బాణములచేత దుర్యోధనాదులు జంపిన, జంపనిమ్ము. అదియే మంచిది. గాని, మహాపాపరూపమైన ఈ యుద్ధము నేను చేయను. అని అర్జునుడు ఖిన్నకుండెను.

సంజయ ఉవాచ:

శ్లో॥ ఎవ ముక్త్వార్జున స్సంఖ్యే రథోపస్థ ఉపావిశత్,
విసృజ్య సశరం చాపం శోక సంవిగ్నమానసః. ౪౭

అర్జునుడిట్లు పలికి, ఎక్కుపెట్టిన విల్లును విడిచి శోక మోహస్వరూపచిత్తుడై రథమున గూర్చుండెనని ధృతరాష్ట్రునితో సంజయుడు చెప్పెను.

క్రమముగా కామ క్రోధమోహ భయకంపితమగు చిత్తవృత్తిగల అర్జునునకు పరమాత్మయగు శ్రీకృష్ణుడు ఏ పద్ధతిగా అచల పరిపూర్ణస్థితి కలుగజేసెనో, ఆ పద్ధతి రెండవ అధ్యాయమున వివరించదగును. పాఠకులు గ్రహించెదరుగాక,

శ్రీకృష్ణార్జున సంవాద మగు అస్పర్శయోగమను భగవద్గీతయందు అర్జున విషాదయోగముఅనే ప్రథమాధ్యాయముసంపూర్ణము.

అస్పృశ్యయోగము అను భగవద్గీత

ద్వితీయాధ్యాయము

సాంఖ్యయోగము

సంజయ ఉవాచ:-

శ్లో॥ తం తథాకృపయాఽఽవిష్టమశ్రుపూర్ణాకులేక్షణమ్,
విషీదంతమిదం వాక్యమువాచ మధుసూదనః 1

ఓ ధృతరాష్ట్ర మహారాజా! వినుము, అడుసులోబడిన మానవుడు ఆధారమగు చోటుగానక శోకించునట్లు, భయకంపితచిత్తవృత్తిగల అర్జునుడు కర్తవ్యజ్ఞాన మూఢుడై రథముపై చతికిలబడుట శ్రీకృష్ణభగవానుడుచూచి అతనితో నిట్లనెను.

శ్రీభగవానువాచ:-

శ్లో॥ కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థితమ్,
అనార్యజుష్ట మస్వర్గ్య మకీర్తికర మర్జున. 2

శ్రీకృష్ణుడు పల్కెను,

అర్జునా, యుద్ధము చేయుటకు సంసిద్ధముగానున్న ఈ సమయమందు, శ్రు॥ దుర్లభం మానుషం దేహ, మనే న్యాయమున దుర్లభమైన మానవోపాధికి తగనిది నరక ప్రాప్తి కలిగించునది అపకీర్తిదాయకమైనది ఈ హృదయ దౌర్బల్యము నీకెట్లు కలిగినది?

శ్లో॥ క్లైబ్యం మాస్మగమః పార్థ నైతత్త్వయ్యుపపద్యతే,
క్షుద్రం హృదయ దౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప! 3

ఓఅర్జునా! నీహృదయ దౌర్బల్యమునకు కారణమేమొ గ్రహించక పొరబడినావను విషయమునకు ఏలాటి సందేహములేదు. ఎందుకనగా, వీరిని నీవు ఇంతకుపూర్వముచూచియుండలేదా? నీబంధువులుగా

నీకీ సమయముననే కల్పించినారా! భయకంపితమొనర్చు నీహృదయ దౌర్బల్యమును విడచి, ధైర్యము వహించి యుద్ధమొనర్చుము. లెమ్ము.

అర్జున ఉవాచ:-

శ్లో॥ కథం భీష్మమహం సంఖ్యే ద్రోణం చ మధుసూదన!

ఇషుభిః ప్రతియోత్స్యామి పూజార్హావరి సూదన! ౪

శ్లో॥ గురూనహత్వా హి మహానుభావాన్

శ్రేయో భోక్తుం భైక్ష్య మపీహ లోకే,

హత్వార్థ కామాంస్తు గురూనిహైవ

భుంజీయ భోగాన్ రుధిర ప్రదిగ్ధాన్. ౫

శ్లో॥ నచైతద్విద్మః కతరన్నో గరీయో

యద్వా జయేమ యది వానో జయేయుః

యానేవ హత్వా న జిజీవిషామ

స్తేఽవస్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః ౬

అర్జునుడు పలికెను:-

శత్రుమర్దనుడవగు ఓ మధుసూదనా! పూజనీయులగు భీష్మ ద్రోణులతో యుద్ధము నేనెట్లు చేయగలను? ఎందుకనగా, ఈ భీష్మ ద్రోణులు నాకు ధనుర్విద్యనేర్పి నాకెంతయో మేలుజేసిరి. అట్టి వారిని యుద్ధములో చంపినచో ఆ పిమ్మట రాజ్యసుఖమనుభవించ వలయును. అట్టి సుఖభోగముకంటె బిచ్చమెత్తుకొని జీవించుటయో లేక అరణ్యప్రదేశములలో నివసించి కందమూలాది ఫలములు భక్షించి జీవించుటయో మేలు. మరి ఈ యుద్ధమందు మనలను వారు జయింతురో లేక మనము జయింతుమో నిశ్చయించ లేకున్నాను. ఎవరిని చంపి జీవించదలచితిమో వారు మనయెదుట నున్నారు. అందువల్ల యుద్ధము

చేయుట మంచిదా? ఈ యుద్ధమునుండి తప్పించుకొనుట మంచిదా? నాకు దెలియకున్నది.

శ్లో॥ కార్పణ్య దోషోప హతస్వ భావః
పృచ్ఛామిత్వాం ధర్మసంమూఢ చేతాః,
యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితంబ్రూహితన్మే
శిష్యస్తేఽహంశాధి మాంత్వాం ప్రపన్నమ్ ౭

కామ క్రోధ లోభాన్వితమగు భీతి నా అంతఃకరణ నావరించి నన్ను పశుప్రాయుని చేసినది. పశువుల దృష్టి తమవరకే ప్రకాశించి సామాన్యజెంది యుండును. ఆస్థితియే నాకిప్పుడు తటస్థించినది. అందువల్ల ఏది హితమో, యేది అహితమో నాకు తెలియకున్నది. గనక నాకు తల్లివి, తండ్రివి, దాతవు, వల్లభుడవు, బాంధవుడవు, వసుధీశుడవు తెల్లమిగ దేవుడవు గనుక నాకు ఎయ్యది శుభకరమో అది నిశ్చయించి చెప్పుము. నేను నీకు శరణాగతుడను, శిష్యుడను

శ్లో॥ నహి ప్రపశ్యామి మమాప నుద్యా
ద్యచ్ఛోకముచ్ఛోషణ మింద్రియాణామ్
అవాప్య భూమావసపత్న మృద్ధమ్ రాజ్యం సురణా
మపిచాధిపత్యమ్ ౮

ఈ గురుబంధు జనాళిని చూచినప్పటినుండి వంటగదని పొగ గ్రమ్ముకొని మలిన మొనర్చినట్లు మోహాంధకారము నా అంతఃకరణమును ఆవరించి మలిన మొనర్చినది. అందువలన, ఎండు సొరకాయ సముద్రమధ్యమున నున్నయెడల స్థిమితము లేక ఎట్లు చలించునో అట్లు నాజ్ఞానకర్మేంద్రియములు స్థిమితము లేక చలించు చున్నవి. శత్రువిహీనమైన భూలోక రాజ్యమేకాదు, స్వర్గాధిపత్యము కలిగినను కూడ శోక రహితమగు ఇంద్రియ స్థిరత్వము కలుగునట్లు లేదు.

శ్లో॥ ఏవముక్త్వా హృషీకేశం గుడాకేశః పరంతపః,
న యోత్స్య ఇతి గోవింద ముక్త్వా తూష్ణీం బభూవహ. ౯

సంజయ ఉవాచ:-

శ్లో॥ తమువాచ హృషీకేశః ప్రహసన్నివ భారత!
సేనయోరుభయోర్మధ్యే విషీదంతమిదం వచః ౧౦

ఓ కృష్ణా! యేమైన కానిమ్ము. నేనీ యుద్ధము చేయనని నిస్సందేహముగా చెప్పుచున్నాను, అని మౌనము దాల్చెను. ధృతరాష్ట్రా! రెండుసేనలమధ్య విషాదగ్రస్తుడైయున్న అర్జునుని శ్రీకృష్ణుడు చూచి పరిహసించువానివలె చిరునగవుతో నిట్లనెను,

శ్రీ భగవానువాచ:-

శ్లో॥ అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే,
గతాసూనగతాసూంశ్చ నానుశోచంతి పండితాః ౧౧

శ్రీకృష్ణ భగవానుడు పలికిన దేమనగా,

దుఃఖింప దగనివారిని గురించి దుఃఖించుచున్నావు. జ్ఞానివలె భాషించుచున్నావు. నిజము తెలిసినవారు చచ్చినవారిని గురించియు బ్రతికియున్నవారిని గురించియు దుఃఖింపరు.

దుఃఖింప దగని వారెవరనగా:-

జంగమ జీవులలో అధిష్టానచేతన సత్తాధిక్యతకలిగి ఉపాధియగుచున్న మానవోపాధియొక్క ఆధిక్యత విస్మరించి మారణ, మోహన, స్థంభన, ఉచ్చాటన, ఆకర్షణ, ఇంద్రజాల, మహేంద్రజాల విద్యలచే ప్రపంచమును బాధించు రాక్షస ప్రకృతి గలవారెంత తొందరగ నశించిన మానవ సమాజమునకు అంత తొందరగా మేలు చేకూరగలదు. గనుక, ఇట్టి పద్ధతిగలవారు చంపబడుదురు గదాయని దుఃఖించ నవసరము లేదు.

జ్ఞాని లక్షణము

అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనంద మయములను పంచకోశములుప్రకృతిజన్యములు. హిరణ్మయకోశమగు చేతనము పరబ్రహ్మ స్వరూపము. ప్రకృతి అశాశ్వతము. అధిష్టానచేతనబ్రహ్మము శాశ్వతముగా నున్నను ప్రకృతిబద్ధమువల్ల పరబ్రహ్మమగు అధిష్టానము నేను నాదియని వ్యవహరించుచున్నది. అట్టి వ్యవహారము ప్రకృతియొక్క భ్రాంతిజన్యమేకాని పరబ్రహ్మ వ్యవహారము కాదు అను పద్ధతిగల పెద్దలు జ్ఞానులు, ఇతరుల ధన, మాన, ప్రాణములు అపహరింపచూచువారిని హింసించినప్పటికీ ఆత్మద్రోహమగు మహాపాపమే. గాక "మహాత్మాసర్వభూతాంతరాత్మా"యనే శ్రుతికి అనర్థకము వచ్చునని నిశ్చయించి కొందరు ఉన్న ఊరిలో ఉండకుండ, భిక్షాటనమువల్ల బ్రతుకుచుందురు. లేక అరణ్యములకేగి కందమూలాదులు భక్షించెదరు. వీరే జ్ఞానులనబడుదురు. ఇట్టి జ్ఞానులవలన మానవ సమాజమునకెట్టి ప్రయోజనమునూ లేదు.

"నిజము తెలిసినవారే, పండితులు"

పురుషుని విడిచి పురుషశక్తి యుండనట్లు, బీజమును విడిచి వృక్షము, వృక్షమునువిడిచి బీజము ఉండనట్లు, ఆత్మప్రకృతియనునవివేరు కావు. ప్రకృతి పరిణామము ఆత్మ. ఆత్మ పరిణామము ప్రకృతియుగా నున్నందున పుట్టింది, చచ్చింది,యన్న గుర్తేకాని, నిజమువిచారించిన యెడల అది పుట్టాలేదు, చావనూలేదని తెలియును; గనుక, పండితులు (ఉన్నదున్నట్లు నిజము తెలిశినవారు) చచ్చిన వారిని గురించి. బ్రతికియున్నవారిని గురించి దుఃఖింపరు.

శ్లో॥ న త్వేవాహం జాతునాసం, నత్వం నేమే జనాధిపాః
న చైవ నభవిష్యామ సర్వే వయమతః పరమ్. ౧౨

ఓ అర్జునా! నేనును, నీవును, ఈరాజులును ఒకప్పుడుంటిమి. ఇకమీదటనూ ఉందుము. ఎట్లనగా, నేను చెప్పబోవు విషయమును శ్రద్ధవహించి చక్కగా వినుము. బంగారము మూసయందుంచి అగ్నిస్పర్శవలన ద్రవరూపమొనర్చి ఎట్టి యాకారములు దాని లోపల బోసిన అట్టి యాకారమది వహించును. ఆకారము మారినంతమాత్రమున బంగారము లేక పోయినదా? మరియు, అగ్నిస్పర్శవలన బంగారము ద్రవరూపకము పొందక పోవునా? తప్పక ద్రవరూపకము పొందునట్లు స్థూలసూక్ష్మభాగములుగానుండు ఆత్మస్థూలసూక్ష్మాకారములుగా నెన్ని మార్పులు చెందినను ఆత్మ యుండునట్టిదే గనుక, ఆకారములు మారినంతమాత్రమున, మనము లేక పోవుచున్నామని యనుకొనరాదు.

శ్లో॥ దేహినోఽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా,
తథా దేహాంతరప్రాప్తి ర్ధీరస్తత్ర న ముహ్యతి. ౧౩

ఆత్మయొక్క స్థూలభాగమగు శరీరము జనించినపిదప బాల్యము, యౌవనము దానియందే కలుగుచున్నవి. బాల్యావస్థలు నశించినట్లు కొందఱు యెంచుచున్నారు. కాని అది పొరపాటు ఎట్లనగా, శరీరమందలి సర్వరూపములు యౌవ్వన కౌమారములందు మార్పొందినవేకాని నశించలేదు. అదే విధముగా ప్రతి ఉపాధియందు కర్మ నిర్మితముగా శరీరాత్మలకు మార్పుగలుగుచుండును గనుక, ఈ విధముగా వస్తు నిశ్చయము తెలిసినవారు దుఃఖమును పొందబోరు.

శ్లో॥ మాత్రాస్పర్శాస్తు కౌంతేయ శీతోష్ణ సుఖదుఃఖదాః,
ఆగమాపాయినోఽనిత్యాస్తాం స్తితిక్షస్వ భారత. ౧౪

ఓ! అర్జునా! అంతఃకరణ పరిణామమును జ్ఞానేంద్రియములచే తెలియబడు విషయేంద్రియ పంచకము, అనగా శబ్దస్పర్శరూపరసగంధములయందు తనకు అనుకూలముగా యుండునది క్షేమకరమని తనకు ప్రతికూలముగా నుండునది దుఃఖకరమని అంతఃకరణమునందు నిర్ణయించుకొని సుఖదుఃఖరూపములు పొందుచుండును. ఎట్లనగా, శ్రోత్రముచే తెలియునది శబ్దము. అది నిందాస్పదముగా నున్నచో తనకు దుఃఖము కలిగించును. స్తుతిరూపకముగా నున్నచో సంతోషము కలిగించును. త్వగేంద్రియముచే తెలియునది స్పర్శ. ఇది భార్యా పుత్రాదులయొక్కయు పట్టుపీతాంబరములు నవరత్నఖచితనగలు హంసతూలికాతల్పములయొక్కయు స్పర్శసంతోషము కలిగించును. భార్యా పుత్రాది బంధువియోగంబును. పట్టుపీతాంబరాది నవరత్న ఖచిత భూషణాదులయొక్క వియోగమును కటికనేల పడకయు దుఃఖము కలిగించును. నేత్రేంద్రియముచేత తెలియునది రూపము. ధనధాన్య వస్తువాహనాదులున్నా ఆరోగ్యవంతమగు జీవన పద్ధతులున్నా సౌఖ్యము గలిగించును. వీనికి వ్యతిరిక్తముగు ధనధాన్యాభావమురోగబాధలు దు:ఖము కలుగజేయును. జిహ్వేంద్రియముచే తెలియునది రసము. ఇది తీపి, చేదు, కారము, ఉప్పు, పులుపు, వగరు అని ఆరువిధములు. రోగరహితముగానున్నప్పుడు ఈ రుచులు ఆనందదాయకముగా నుండును. వ్యాధిగ్రస్తులకు దుఃఖము కలిగించును. నాశికేంద్రియముచే తెలియునది గంధము. ఇది సుగంధముగానున్న ఆత్మకు సౌఖ్యము. దుర్గంధముగానున్న రోగాలను కల్గించును. కనుక యీ తన్మాత్రలు వ్యష్టి పద్ధతిగా గాక సమష్టి పద్ధతిగా అనుభవించువారలకు ఆత్మానందము కలుగజేయును.

అచల పరిపూర్ణ పరబ్రహ్మమును తెలిసినవారు కారు. యెందుకనగా యొకరిచేత చంపబడదు. అది యొకరిని చంపదు.

శ్లో॥ నజాయతే మ్రియతేవాకదా చిన్నాయం భూత్వా
భవితావానభూయః
అజోనిత్యశ్శాశ్వతోఽయం పురాణో నహన్యతే
హన్యమానే శరీరే॥ ౨౦

శ్లో॥ వేదాఽవినాశినం నిత్యం యఏనమజ మవ్యయమ్
కథంసపురుషః పార్థ! కం ఘాతయతి హన్తికమ్? ౨౧

ఈ పరిపూర్ణ మొకప్పుడు పుట్టుటలేదు. చచ్చుటలేదు. ఒకప్పు డుండి యొకప్పుడు లేనిదికాదు. దీనియందు పుట్టి చచ్చే స్థావరజంగ మాత్మకమగు జీవేశ్వరోపాధులు నశించుచున్నను పరిపూర్ణ పరబ్రహ్మ మును తెలిసికొన్న వ్యక్తి యేదిచచ్చునని యెంచును? దేనినిచంపును?

శ్లో॥ వాసాంసిజీర్ణాని యథావిహాయనవాని గృహ్ణాతి నరోఽపరాణి
తథా శరీరాణి విహాయజీర్ణా న్యన్యాని సంయాతి నవాని దేహీ॥ ౨౨

మానవులు పాతవస్త్రమును తీసివైచి క్రొత్త వస్త్రమును ధరిం చునట్లు చైతన్యమగు జీవాత్మ యొక శరీరమును విడిచి మరొక శరీర మును ధరించును గనుక పరిపూర్ణపరబ్రహ్మము జడచేతన పద్ధతిగల జీవాత్మ కాదని తెలియుము.

శ్లో॥ నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావకః
నచైనం క్లేదయంత్యాపోనశోషయతి మారుతః ౨౩

శ్లో॥ అచ్ఛేద్యోఽయమదాహ్యోఽయమక్లేద్యోఽశోష్యఏవచ
నిత్య సర్వగతః స్థాణురచలోఽయం సనాతనః ౨౪

ఈ పరిపూర్ణ పరబ్రహ్మమనాది. అచలము,వుపాధిరహితముగా నున్నందున, అధిష్టానపరిణామమగుజడచేతనముగానున్న అస్త్రశస్త్రం

బులు పరబాహ్యమును ఛేదింపజాలవు. సూక్ష్మచేతనమగు బడబాగ్ని దహింపజాలదు. చైతన్య పరిణామమగు జలప్రళయము అచలపరిపూర్ణ పరబాహ్యమును తడుపనేరదు. మహావాయువు పరబాహ్యమును ఎండింపజాలదు. ఎందుకనగా అది జడాజడరూప పద్ధతిగలపరమాత్మనంటి పదార్థముగాదు. గనుక చీల్చబడదు. కాల్చబడదు. తడపబడదు. ఎండింప బడదు, ద్రవ్య గుణకర్మ సామాన్య విశేష సమవాయ అభావము అను పద్ధతులుగలది పదార్థమని చెప్పబడును.

శ్లో॥ అవ్యక్తోఽయమచింత్యోఽయమవికార్యోఽయముచ్యతే
తస్మాదేవం విదిత్వైనంనానుశోచితుమర్హసి॥ ౨౫

ఈ అచల పరిపూర్ణ పరబాహ్యము మానసేంద్రియములకు అగోచరము, అతీతము వికార రహితము (అనగా) జన్మాదులు బొందనిది, గనుక ఇది సత్యమని చెప్పబడుచున్నది. అచల పరిపూర్ణ పరబాహ్యమును తెలిసికొన్నచో నీకు దుఃఖముండదు.

శ్లో॥ అథ చైనం నిత్యజాతం నిత్యం వా మన్యసేమృతమ్,
తథాపిత్వం మహాబాహో! నైవం శోచితు మర్హసి ౨౬

శ్లో॥ జాతస్య హిధ్రువో మృత్యుర్ధ్రువం జన్మమృతస్యచ.
తస్మాద పరిహార్యే ఽర్థే నత్వం శోచితుమర్హసి ౨౭

దేహ స్వరూపమగు దేహి శరీరముతో పుట్టి శరీరముతో నశించినదిగా నీకు తెలియుచున్నను నీవు దుఃఖపడ నవసరములేదు. ఏలయనగా, పుట్టినది చచ్చుట, చచ్చినది పుట్టుట వాని స్వధర్మమని ముందే చెప్పియున్నాను.

శ్లో॥ అవ్యక్తాదీని భూతాని వ్యక్తమధ్యాని భారత!
అవ్యక్తనిధనాన్యేవ తత్రకా పరిదేవనా ౨౮

ఓ! అర్జునా! ఈ భూతములన్నియు జన్మించుటకు పూర్వము

బీజవృక్ష న్యాయమున ఆకారములేనివిగా నుండును. జన్మించినపిమ్మట ఆకారముగలవిగా నున్నవి. లయమును పొందినప్పుడు ఆకారములేనివిగానే యగుచున్నవి. దీనికి మూలమగు చేతనము బంగారము వంటిది. బంగారము అనేక నగల రూపకముగా మారినను అగ్నియొక్క స్పర్శవలన ఆకార రహితమై ఏకత్వము ఎట్లుపొందునో, అట్లు చేతన పరిణామము జీవేశ్వర జగత్తు రూపమున అనేక ఆకారములు పొందినను ప్రళయమునందు ఏకత్వమును చేతనముగానే అగుచున్నది గనుక

శ్లో॥ ఆశ్చర్య వత్పశ్యతి కశ్చిదేన మాశ్చర్య వద్వదతి తథైవచాన్యః
ఆశ్చర్య వచ్చైనమన్య శ్శృణోతి శ్రుత్వాఽప్యేనం వేదనచైవ
కశ్చిత్ ౨౯

చేతన రూపకమగు ఆత్మ అంతఃకరణ అధిష్టానముగా నుండు నని నిశ్చయించుకొని బాహ్యాంతర ప్రపంచవృత్తులు మఱచి రూప తన్మాత్రతో అంతఃకరణ రూపంబున దృష్టినిలిపి అధికాభ్యాసమువలన కొందరు జడులై పోయినారు.

మఱికొందఱు చేతనాత్మయొక్క నామరూపనటనలను వర్ణించి వర్ణించి పూర్తిచేయలేక విరక్తులయి అనిర్వచనీయమని నిర్ణయించినారు.

మరికొందఱు చేతనాత్మయొక్క స్వరూపమునందు ఐక్యము పొందగలమని ఆసనముద్ర లక్ష్య అభ్యాసంబులు చేయుచు భ్రూమధ్య స్థానంబున లేదా సహస్రారమున లేదా నాసికాస్థానమున, చేతనాత్మయందు ఐక్యం పొందినామనియు విరాగులమనియు నానాపద్ధతులుగా ఉన్మత్తులవలె తిరుగుచున్నారు. ఈ చేతనాత్మను ఉన్నదున్నట్లు స్పష్టముగా తెలియక పోవుటకు కారణమేమనగా. దీని ఉపాధికి ఎచ్చట కూడా మూలములేదు. జీవేశ్వర జగదోపాధికి తాను మూలముగా

ఉండియున్నట్లు తెలియుచున్నందున అధిష్ఠానచేతన బ్రహ్మము ఎండమావుల జలమువలె భ్రాంతిరూపకముగా తెలియుచుండును. అందువలన దీనిని ఆశ్చర్యముగా చూచుచుందురు.

శ్లో॥ దేహీ నిత్యమవధ్యోఽయం దేహే సర్వస్య భారత!
తస్మాత్సర్వాణి భూతాని నత్వం శోచితు మర్హసి 30

ఓ! భారత! సకల దేశములయందు సకలవస్తువులయందు సకల శరీరములయందు బాహ్యాంతరములనే నిర్ణయములేక నిండి నిబిడీకృతముగానున్నది. అచల పరిపూర్ణ పరబ్రహ్మము. దీనిని నాశన మొనర్చవలయునని మనస్సు సంకల్పించినను వాక్కు మంత్రోచ్చాటన మొనర్చినను హస్తపాద నేత్రంబులు సమ్మోహనాది అస్త్ర శస్త్రంబులు ప్రయోగించినను దానిని నాశనమొనర్పలేవు. సకల జీవోపాధులు తమ స్వధర్మమువలననే ఉత్పత్తిస్థితి లయములు పొందుచున్నవి. గనుక, ఈ నిర్ణయమునందు నీవు దేనికొరకును దుఃఖింపతగదు.

శ్లో॥ స్వధర్మమపి చావేక్ష్య న వికంపితు మర్హసి,
ధర్మ్యాద్ధి యుద్ధాచ్ఛ్రేయోఽన్యత్ క్షత్రియస్య నవిద్యతే 31

ఓ అర్జునా! నిన్ను తరింపజేయునట్టి నీ స్వధర్మముగు క్షేత్రధర్మము మఱచిపోతివి. నీ స్వధర్మముగు క్షేత్రధర్మము నీకు తెలియజేయుచున్నాను. దానిని తెలిసికొనినయెడల నీ విక్షేపలక్షణము నశించును. సృష్టియందుగల స్థావరజంగమాత్మకముగు జీవక్షేత్రంబులతో నీవు మానవక్షేత్రమందున్నావు. పంచ తన్మాత్ర విషయజ్ఞానమేగాక సత్యాసత్య స్వరూపముగు వస్తునిశ్చయ జ్ఞానముకూడ దీనికి కలదు. అందువలన అసత్యపరులకు దుష్టశిక్షణ, సత్యస్వరూపులకు శిష్టపరిపాలన మానవక్షేత్ర స్వధర్మమై యున్నది. నీకు హాని కలిగినప్పటికి యీజగత్తుకు ప్రళయము కలిగినప్పటికి నీ మానవ స్వధర్మము తప్పరాదు.

భార్యాపుత్రాది బంధువర్గ మోహమునను ధనధాన్యాది వస్తువాహన భ్రాంతివలనను శరీర ప్రాణనష్టదాయక భీతివలనను, నీ క్షేత్రధర్మము విడిచినయెడల మానవసమాజము వినాశనమగును. నీకు నీచయోని ప్రాప్తమగును. రాజమార్గమందు సంచరించువారికి ఎప్పుడూ ఏలాటి భీతియుండబోదో, స్వధర్మాచరణ పరాయణులకు ఏకాలమందు ఏదేశమందు ఏలాటిభీతి యుండబోదు. గనుక, ఓ అర్జునా! స్వధర్మము తెలిసికొని సంశయము రహితుడవై యుద్ధము చేయుము. ఇంతకన్న సులభపద్ధతి ఈ ఉపాధికి లేదు.

శ్లో॥ యదృచ్ఛయాచోప పన్నం స్వర్గద్వార మపావృతమ్,
సుఖినః క్షత్రియాః పార్థ! లభంతే యుద్ధమీదృశమ్. 32

ఓ! అర్జునా! పూర్వజన్మ పుణ్యావిశేషము గలవారికే స్వధర్మాచరణము కావించునవకాశము గలుగును. స్వయంవరాను కూలమైన కన్యను వరించి సంతోషపూర్వకముగా ఆహ్వానించినట్లు ఈ యుద్ధావకాశమును సంతోషపూర్వకముగా నాహ్వానించుకొనుము. నీవు దుఃఖపడవలసిన సమయముకాదు. ఎందుకనగా, దండి, మహాదండి, హంస, పరమహంస, పురుష, మహాపురుష అనువారలు సర్వసంగ పరిత్యాగులై యే గమ్యస్థానమును బొందుదురో నీవు ఈ యుద్ధమువలన అట్టి స్థానమును బడయగలవు.

శ్లో॥ అథచేత్త్వమిమం ధర్మ్యం సంగ్రామం న కరిష్యసి,
తతః స్వధర్మం కీర్తించ హిత్వా పాపమవాప్స్యసి. 33

ఈయుద్ధము నొనర్పకుండిన నీ స్వధర్మమాచరించ నందువలన గలిగెడి పాపము నిన్ను ఆవరించును. మానవ సమాజము నిన్ను అనేక విధములుగా నిందించును. అందువలన నీటినుండి వేరుపడిన మత్స్యమెట్లు తల్లడిల్లి నశించునో అట్లు నీవు నశించెదవు.

శ్లో॥ అకీర్తిం చాపి భూతాని కథయిష్యంతి తేఽవ్యయామ్,
సంభావితస్య చాకీర్తిర్మరణా దతిరిచ్యతే. 34

లోకమాన్యుడగు వానికి అపకీర్తి మృత్యువుకన్న ఘోరమగు నదిగా యుండును. నీ అపకీర్తి చిరకాలమువఱకు జనులు చెప్పుకొనుచుందురు.

శ్లో॥ భయాద్రణా దుపరతం మంస్యంతే త్వాం మహారథాః,
యేషాం చ త్వం బహుమతో భూత్వా యాస్యసి లాఘవమ్ 35

శ్లో॥ అవాచ్య వాదాంశ్చ బహూన్ వదిష్యంతి తవాహితాః,
నిందతస్తవ సామర్థ్యం తతో దుఃఖతరన్ను కిమ్ 36

ఓ! అర్జునా. నీవు భయపడి యుద్ధమునుండి పారిపోయినావని ఈ మహారథులు తలంతురు. ఇందువలన నీవు యుద్ధవీరుడవని ఎవ్వరిచేత మన్నింపబడుచుంటివో, ఇప్పటినుండి వారిచేతనే చులకనగాచూడబడెదవు. నీ శతృవులగు దుర్యోధనాదులు నీముందు నిలిచి నిన్ను అనరాని మాటలు అందురు. అందువలన నీకు అపారమగు దుఃఖంబు కలుగును.

శ్లో॥ హతో వా ప్రాప్స్యసి స్వర్గం జిత్వా వా భోక్ష్యసే మహీమ్
తస్మాదుత్తిష్ఠ కౌంతేయ! యుద్ధాయకృత నిశ్చయః 37

ఓ! కుంతీపుత్రా! యుద్ధమున నీ వసువులు బాసినచో స్వధర్మాచరణ పుణ్యమువలన స్వర్గసుఖము కలుగును. జయము కలిగినచో కీర్తివంతమయిన ఇహ భోగంబులు అనుభవింతువు. గనుక, నీ సంశయంబులు విడిచి నే జెప్పినది స్థిరమనినమ్మి ధనుర్బాణంబులను చేత నిడుకొని వెంటనే యుద్ధమును జేయుము.

శ్లో॥ సుఖదుఃఖే సమేకృత్వా లాభాలాభౌ జయాజయౌ
తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాపమవాప్స్యసి 38

సుఖమువలనసంతోషము దుఃఖము వలనవ్యాకులత మనుష్యుడు పొందరాదు. ఎందుకనగా, సుఖమునకు మూలము దుఃఖము, దుఃఖమునకు మూలము సుఖమునైయున్నవి. ఎట్టులనగా భార్యాపుత్రాది ధనధాన్య వస్తువాహన చీని చీనాంబర హంస తూలికాతల్పంబులచే కలుగునట్టి స్థాయి సుఖమని నిర్ణయించుకొనినను వానివలన కలిగే దుఃఖము సకల మానవాళికి సామాన్య విదితము. మరియు

శ్లో॥ ఘనసుఖదుఃఖములు రెండు గనుపడె నీకై,

అను న్యాయమున పుట్టడము సుఖము: గిట్టడము దుఃఖము అనే నిర్ణయ మున్నది. ఎట్టులనగా, అతి దరిద్రతవలన అన్న పానాదులు లేక భిక్షాటన మొనర్చి, బ్రతుకు భార్యాభర్తలకు సంతానము కలిగిన యెడల వారుగూడ అమితమైన ఆనందము బొందుదురేగాని, తమకే బ్రతుకు దెరువు లేదు; తమకు కలిగిన సంతానమునెట్లు బ్రతికించగలమనే దుఃఖము వారికుండదు. ధనధాన్యాది పుత్ర పౌత్ర బంధు జనంబులతోనుండి నూట ఇరువది సంవత్సరంబులు బ్రతికి పూర్ణవృద్ధుడై చచ్చినవానిని గురించిగూడ దుఃఖించుచునే యుందురు. గనుక సుఖమనునది పుట్టడము, దుఃఖమనునది చావడమని, పెద్దలచే నిర్ణయించబడినది.

శ్లో॥ పునరపి జననం పునరపి మరణం,

అనే న్యాయమున, చచ్చినవాడుపుట్టును; పుట్టినవాడుచచ్చును; గనుక, దుఃఖమునకు మూలము సుఖము, సుఖమునకు మూలము దుఃఖమని నిర్ణయము. దేహధారియగు దేహికి జనన మరణములనే సుఖదుఃఖములు సహజములైనందున స్వధర్మాచరణ మొనర్చు మానవులు లాభనష్టములను సుఖదుఃఖములను పరిగణించరాదు. వానిని అంతః

కరణములోనికి తేరాదు స్వధర్మాచరణమే మన ఆచరణ విధానము గనుక, ఈ యుద్ధము వలన రాజ్యము రానీ, రాకపోనీ దానిచింత మన కవసరములేదు గనుక, పాపభీతినివదలి యుద్ధము చేయుము.

శ్లో॥ ఏషాతేఽభిహితా సాంఖ్యే బుద్ధిర్యోగేత్విమాం శృణు
బుద్ధ్యా యుక్తోయయాపార్థ! కర్మబంధం ప్రహాస్యసి ౩౯

ఓ అర్జునా! జ్ఞానపరిణామమగు జ్ఞానేంద్రియ రూపమున శబ్ద స్పర్శ, రూప, రసగంధములను విషయపంచకము తెలిసి బుద్ధి రూపమున నిశ్చయించుట జ్ఞానస్వరూపమగు సాంఖ్యయోగమనియు, బుద్ధియొక్క నిశ్చయానుసారముగా కర్మేంద్రియములగు వాక్కు, పాణి, పాదము, గుహ్యము, గుదములచే యొనర్చుక్రియ, కర్మయోగమనియు నిర్ణయము. ఇందు జ్ఞానయోగమగు సాంఖ్యయోగమును ప్రబోధించి యున్నాను. బుద్ధియోగమగు కర్మయోగమును జెప్పుచున్నాను. వీని సమన్వయరూపమగు నిష్కామ్య కర్మ, జ్ఞానమునకు లభింపగ నేకర్మబంధము నిన్ను విడిచిపోవును.

శ్లో॥ నేహాభిక్రమనాశోఽస్తి ప్రత్యవాయో నవిద్యతే,
స్వల్పమప్యస్య ధర్మస్య త్రాయతే మహతో భయాత్ ౪౦

క॥ "జ్ఞానము నేనన నొక్కటె, జ్ఞానము నేవేరటంచు కనబోకుము"

అనే సిద్ధాంతరీత్యా బుద్ధియోగమగు కర్మయోగము జ్ఞానయోగమగు సాంఖ్యయోగము ఏకమేనని తెలియలేక,

క॥ "తెలియుట జ్ఞానము దానిచె జరిగేపని కర్మమనుచు జనులు"

రెండువిధములుగా నిర్ణయించి పాపపుణ్యస్వరూపమగు సంసార బంధమున తగులుకొనుచున్నారు. జ్ఞానకర్మ సమన్వయ స్వరూపము

తెలిసి ఆచరించు కర్మయే మోక్షదాయకము గనుక సంసారబంధము నుండి తప్పించును. ఈ యోగము కర్మను విడువకుండగనే కర్తృత్వ రహిత స్థితి గలదిగా నుండును.

శ్లో॥ వ్యవసాయాత్మికా బుద్ధి రేకేహ కురునందన!
బహుశాఖాహ్యనంతాశ్చ బుద్ధయోఽవ్యవసాయినామ్ ౪౧

ఓ! అర్జునా! కర్మజ్ఞాన సమన్వయము చేసుకొన్నవారల నిశ్చయాత్మ - ఏకత్వముగా నుండును. కర్మ జ్ఞానములు వేఱనేవారల చిత్తము అనేక విధములుగా చంచలత్వము జెంది బహు ముఖములుగా నుండును.

శ్లో॥ యామిమాం పుష్పితాం వాచం ప్రవదంత్య విపశ్చితః,
వేదవాదరతాః పార్థ! నాన్య దస్తీతి వాదినః ౪౨
శ్లో॥ కామాత్మాన స్స్వర్గపరా జన్మకర్మ ఫలప్రదామ్,
క్రియావిశేష బహుళాం భోగైశ్వర్య గతిం ప్రతి ౪౩
శ్లో॥ భోగైశ్వర్య ప్రసక్తానాం తయాఽపహృత చేతసామ్,
వ్యవసాయాత్మికా బుద్ధి స్సమాధౌ న విధీయతే ౪౪

అర్జునా? కర్మేంద్రియములగు వాక్కు, పాణి, పాదము, గుహ్యము, గుదములు, తమోగుణ ప్రధానములని. విషయేంద్రియ పంచకమగు శబ్ద స్పర్శరూప రసగంధములు, రజోగుణ ప్రధానములని, శ్రోత్రముత్వక్కు, చక్షు జిహ్వ ఘ్రాణములను జ్ఞానేంద్రియములు సత్వగుణ ప్రధానములని, వీనిచే నొనర్చు కర్మఫలంబులవలన (జిహ్వోపస్థ విషయంబులగు) స్వర్గాది భోగంబులుకలుగునని వేదములయందు నిర్ణయించియున్నారు. అంతకు మించిన ప్రత్యక్ష ఫలంబులు వేరుగాలేవని అవివేకులగువారు తామునమ్మి ఇతరులను నమ్మించి ఉత్తమమైన మానవోపాధిని అనర్థదాయక మొనర్చుచున్నారు. ఎట్లులనగా. వివిధ

అధ్యాత్మ, ఆధిదైవిక, ఆధిభౌతిక విధానాచరణీయ కర్మ పరమాత్మ నిర్ణయ పద్ధతిగా ఆచరించుట ఉత్తమ విధానము. ఇదియే సమష్టి అంతఃకరణ విధానమని చెప్పబడును. అధ్యాత్మిక, ఆధిదైవిక అధిభౌతిక విధాన కర్మవ్యష్టి. అంతఃకరణవృత్తితో ఆచరించుట అధమ విధానమని చెప్పబడును. గనుక నీవు సమష్టి కర్మాచరణాపద్ధతిని ఆశ్రయించుము.

శ్లో॥ బుద్ధియుక్తో జహాతీహ ఉభేసుకృత దుష్కృతే,
తస్మాద్యోగాయ యుజ్యస్వ యోగః కర్మ సుకౌశలమ్ ౫౦

శ్లో॥ కర్మజం బుద్ధియుక్తాహి ఫలం త్యక్త్వా మనీషిణః,
జన్మబంధ వినిర్ముక్తాః పదం గచ్ఛంత్యనామయమ్ ౫౧

శ్లో॥ యదాతే మోహ కలిలం బుద్ధిర్వ్యతితరిష్యతి,
తదాగంతాఽసి నిర్వేదం శ్రోతవ్యస్య శ్రుతస్యచ॥ ౫౨

సమష్ట్యంతకరణ రూప కర్మాచరణగల యోగి సుకృత దుష్కృత రూప స్వర్గనరకంబుల భ్రాంతివిడుచును. గనుక, జ్ఞానము నేనన నొక్కటె. జ్ఞానము నేవేరటంచు గనబోకుసుమీ" అనే న్యాయమున కర్మ ఆచరించుము. ఇట్టి ఆచరణీయపద్ధతి యోగమని చెప్పబడును. ఇట్టి యోగయుక్త కర్మాచరణపరులు కర్మఫలంబులయందు చిక్కక జనన మరణ భ్రాంతిరహిత నిశ్చయము పొందుచున్నారు. గనుక నీబుద్ధియందలి విషయ పరంపరలు ఎప్పుడు విడిచిపోవునో అప్పుడు నీవు కూడ అట్టివాడవే యగుచున్నావు.

శ్లో॥ శ్రుతి విప్రతిపన్నా తే యదా స్థాస్యతి నిశ్చలా,
సమాధావచలా బుద్ధిస్తదా యోగమవాప్స్యసి ౫౩

అర్జునా! సమష్ట్యంతఃకరణవృత్తిగల కర్మాచరణవలన అనగా అధ్యాత్మిక, అధిభౌతిక, ఆధిదైవికపద్ధతులు నానావిధ కర్మనిర్మిత ఫల

శాస్త్రీయులు వినినందున నీకు చిత్త చాంచల్యము గలిగినది. సమష్టి అంతః కరణ వృత్తిరూప విధానమగు యోగమువలన నిశ్చలత్వమును స్థిరత్వ మును కలుగును. అట్టి స్థిరత్వము నీకు కలిగినపుడు అనగా, పరమాత్మ సమాధియందు, బుద్ధి నిశ్చయరూప ఆనందము నీవు పొందెదవు.

అర్జున ఉవాచ .

శ్లో॥ స్థిత ప్రజ్ఞస్య కా భాషా? సమాధిస్థస్య కేశవ;
స్థిత ధీఃకిం ప్రభాషేత? కిమాసీత ప్రజేత కిమ్? ౫౪

కృష్ణా!

౧. సమాధియందుండు స్థిత ప్రజ్ఞుని లక్షణమేమి?

౨. అతడెట్లు పలుకును?

౩. అతడెట్లుండును?

౪. అతడు ఏ రీతిగ వ్యవహరించును?

శ్రీ కృష్ణ ఉవాచ :

శ్లో॥ ప్రజహాతి యదా కామాన్సర్వాన్పార్థ! మనోగతాన్
ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థిత ప్రజ్ఞస్త దోచ్యతే ౫౫

శ్లో॥ దుఃఖేష్వను ద్విగ్న మనా స్సుఖేషు విగతస్పృహః,
వీతరాగభయ క్రోధః స్థిత ధీర్ముని రుచ్యతే. ౫౬

జ్ఞాన పరిణామమగు జ్ఞానేంద్రియములచే విషయ పంచకము తెలిసి కర్మేంద్రియములచే కర్మ నొనర్చి వాసనత్రియ, ఈషణత్రియ ముల ఫలసిద్ధికి విషయవాసన అంతఃకరణమునందు నివసించియుండును. అందువలన, ఆత్మసుఖమునకు ఆటంకము కలుగు చుండును. ఆత్మ యొక్క వస్తు నిశ్చయము వలన, సమష్ట్యంతః కరణ వృత్తి గలిగి కోరికలు నిర్జీవమగును. అట్టి వాడే స్థిత ప్రజ్ఞుడని చెప్పబడును, తనకు అనుకూలముగా నుండని విషయములందు దుఃఖముగాని, అనుకూల

ముగానున్న విషయములందు సంతోషమునుగాని లేనివాడు భయ క్రోధములు లేనివాడు స్థిత ప్రజ్ఞుడని చెప్పబడును.

శ్లో॥ యః సర్వత్రానభిస్నేహ స్తత్తత్ ప్రాప్య శుభాశుభమ్,
నాభినందతి నద్వేష్టి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ౫౭

వ్యక్తుల యెడలగల సకల విషయములయందు, సమస్త వస్తు సముదాయమునందు, ప్రియా ప్రియములు లేక సమాన ప్రతిపత్తి గలిగి సకల జీవోపాధులయందు సమముగా వర్తించును. అట్టివానిని స్థిత ప్రజ్ఞునిగా తెలిసి కొనుము.

శ్లో॥ యదా సంహరతే చాయం కూర్మోఽంగానీవ సర్వశః,
ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ౫౮

ఓ! అర్జునా, తాబేలు తన అవయవములు నవసరాను సారముగా బయటకు తీయును. మరల తా నవయవములలోనికి ముడుచు కొనునట్లు, ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక విధానములందు ప్రవర్తించు తన అంతఃకరణ వృత్తిని యథానుసారముగా పరివర్తించ నీయక పరమాత్మ పద్ధతిగా బాహ్యాభ్యంతరములయందు ప్రవర్తింపచేసి. మరల తా నాలయములలో నిర్వికల్పముగా నా పరమాత్మ పద్ధతియగు తనయందు యిముడ్చుకొని ముడుచుకొన్నవాడు స్థిత ప్రజ్ఞుడని చెప్పబడును.

శ్లో॥ విషయా వినివర్తంతే నిరాహారస్య దేహినః,
రసవర్జం రసోఽప్యస్య పరం దృష్ట్వా నివర్తతే. ౫౯

ఓ! అర్జునా! శబ్దస్పర్శరూప రసగంధములనునవి విషయేంద్రియములు. వాక్పాణి పాదపాయూ గుదములు కర్మేంద్రియములు ఇందు శబ్దము శ్రోత్రేంద్రియము చేతను, స్పర్శ త్వగింద్రియము చేతను, రూపము నేత్రేంద్రియము చేతను, రసము జిహ్వేంద్రియము చేతను, గంధము ఘ్రాణేంద్రియము చేతను, తెలియబడు చున్నవి.

వాగింద్రియము వచించును. పాణీంద్రియము ఇచ్చి పుచ్చుకొనును. పాదేంద్రియము గమనించును, గుహ్యేంద్రియము ఆనందించును. గుదేంద్రియము విసర్జించును. ఇందు మౌనముద్రచేత వాగింద్రియమును, బ్రహ్మాంజలిచేత పాణీంద్రియమును, స్వస్తికాసనముచేత పాదేంద్రియమును, కామదహన ఆసనముచేత గుహ్యేంద్రియమును, మూలబంధముచేత గుదేంద్రియమును, నిరోధించవచ్చును. ఇది కర్మేంద్రియ నిరోధము, పరావాక్కు నిర్మితమగు ప్రణవ పద్ధతి వలన శ్రోత్రేంద్రియమును, గగన విద్య వలన త్వగింద్రియమును అహంగ్రహోపాసన వలన చక్షురింద్రియమును, ప్రాణవిద్యవలన ప్రాణేంద్రియమును, నిరోధించనగును. గాని జిహ్వేంద్రియ నిరోధము ఎంతటి యోగపురుషునికైనసాధ్యముగాక యున్నది. ఎందుకనగా, ప్రపంచమున గుహ్యానందము, పారమార్థికమున బ్రహ్మానందము, ప్రాణసత్తా భాసగాయున్నపుడే చక్కగా పొందగలరు. అన్నపానాదులున్న వారికే ప్రాణ సత్తాధిక్యత యుండగలదు. గనుక ఆసన ముద్ర లక్ష్యాది అభ్యాసములచేత ఎంతటి మహా మహులైనను రసనేంద్రియమును నిరోధించలేరు. రసనేంద్రియము ఉపాధికి బీజము వంటిది. ఎట్లనగా, జీవేశ్వర జగదోపాధులు పరిణామానంతరము అణురూపమైన గుప్తగా (ఏకముగ) యుండి, స్థావరజంగమాత్మకమగు ప్రపంచసృష్టి చేయునప్పుడు, యోగయోగాంగ సాధనలవలన సకలేంద్రియ వ్యాపారములుదయించి, అణురూపముగా రసగ్రాహ్యమగు జిహ్వేంద్రియము సందుండి, ప్రాణోపాధినిగావించి, ప్రాణపంచకమువలన కర్మపంచకము నిర్మించి. ఈ రెంటిసముదాయమువలన జ్ఞానేంద్రియపంచకమును స్థూల సూక్ష్మ ప్రపంచంబును నిర్మించివిషయవాసనలయందు బంధించును. గనుక రసనేంద్రియనిరోధక పద్ధతియు పరమాత్మానుభవమును పొందద

మానవుడు స్థితప్రజ్ఞుడని చెప్పబడును.

శ్లో॥ యతతో హ్యపి కౌంతేయ! పురుషస్య విపశ్చితః;
ఇంద్రియాణి ప్రమాథీని హరంతి ప్రసభం మనః ౬౦

ఓ అర్జునా! యమనియమాదుల వలన అష్టసిద్ధుల బడసి నను మంత్ర లయ హఠ రాజయోగంబులవలన అంతఃకరణ స్థిరత్వము జెందినను విరాట్టు హిరణ్యగర్భ అవ్యాకృత పరమాత్మోపాసన లొనర్చినను అహం బ్రహ్మాస్మియను బ్రహ్మవేత్తలకు గూడ అధో ఊర్ధ్వ పరిణామంబులుండును. అందువలన, ఈ ఇంద్రియంబులు విక్షేపమొనర్చిచీకాకు పర్చును గనుక ఇంద్రియముల బలము ఇంతయని నిర్ణయించుటకు వీలులేక విచిత్రముగా యున్నది గనుక

శ్లో॥ తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః
వశేహి యస్యేంద్రియాణి తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ౬౧

ఓ అర్జునా! ఇంద్రియములయొక్క ఉపాధికి మూలమగు ఆత్మనిర్ణయము తెలిసి విషయలోభముత్యజించి ఇంద్రియములను ఏకత్వమొనర్చినవాడు నిశ్చలత్వమునందు సమర్థుడగును. ఇట్టి లక్షణయుతుడు స్థిర ప్రజ్ఞుడని చెప్పబడును.

శ్లో॥ ధ్యాయతో విషయాన్పుంస స్సంగస్తే షూపజాయతే,
సంగాత్సంజాయతే కామః కామాత్క్రోధోఽభిజాయతే ౬౨
శ్లో॥ క్రోధాద్భవతి సమ్మోహ స్సంమోహాత్స్మృతి విభ్రమః,
స్మృతి భ్రంశాద్బుద్ధినాశో బుద్ధినాశాత్ ప్రణశ్యతి॥ ౬౩

ఓ అర్జునా! ఆత్మనిర్ణయ విధానమునందు ఇంద్రియములను ప్రవర్తింపజేసేపద్ధతి తెలియక ఇంద్రియములయొక్క విషయములందు వాంఛ గలుగుచున్నది. అట్టి వాంఛసిద్ధించనిచో క్రోధముగా మారుచున్నది క్రోధమువలన అవివేకముకలిగి స్వధర్మమునందు మఱుపుజనించి

మనుజుడు పశుప్రాయుడై పురుషార్థమునుండి సంపూర్ణముగా చెడిపోవుచున్నాడు.

శ్లో॥ రాగద్వేష వియుక్తైస్తు విషయానింద్రియైశ్చరన్,
ఆత్మవశ్యైర్విధేయాత్మా ప్రసాదమధిగచ్ఛతి. ౬౪

సమష్ట్యంతఃకరణగల పురుషుడు సర్వ కర్మముల నాచరించుచు విషయేంద్రియములకు లోనుగాక ప్రియాప్రియపద్ధతులు లేక వివేకవంతమునుండును. ఎట్లనగా, అగ్నిని అగ్నితో కాల్చుటకు వీలులేనట్లు నీరును నీటితో వేరుచేయుటకు సాధ్యముకానట్లు సమష్ట్యంతఃకరణ వృత్తి గలవారిని ఏ ఇంద్రియములు బాధించలేవు.

శ్లో॥ ప్రసాదే సర్వదుఃఖానాం హానిరస్యోప జాయతే,
ప్రసన్న చేతసోహ్యాశుబుద్ధిః పర్యవతిష్ఠతి. ౬౫

వ్యష్ట్యంతఃకరణ వృత్తివలన అధ్యాత్మిక ఆధిభౌతిక తాపములు, విషయస్వరూప దుఃఖములు కలుగును. సమష్ట్యంతకరణ వృత్తిగల వారలకు అట్టి దుఃఖములు కలుగవు. ఎందుకనగా, అమృతపాన మొనర్చిన వానికి ఆకలిబాధ యుండనట్లు పరమాత్మస్వరూప అఖండాకృతియందుండువారు గనుక యే బాధలు ఉండవు. సంపూర్ణవృత్తి గలిగియుందురు.

శ్లో॥ నాస్తి బుద్ధిరయుక్తస్య న చాయుక్తస్య భావనా,
నచాభావయతః శాంతి రశాంతస్య కుతః సుఖమ్ ౬౬

శ్లో॥ ఇంద్రియాణాం హి చరతాం యన్మనోఽనువిధీయతే,
తదస్య హరతి ప్రజ్ఞాం వాయుర్నావమి వాంభసి. ౬౭

శ్లో॥ తస్మాద్యస్య మహాబాహో నిగృహీతాని సర్వశః,
ఇంద్రియాణీంద్రియార్థేభ్యస్తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ౬౮

ఇంద్రియ సమన్వయము తెలియని వానికి వివేక బుద్ధి కలుగుట లేదు. విషయవాసనలు త్రిగుణముల రూపమున అంతఃకరణమునందు ప్రవేశించి బుద్ధియొక్క స్థిరత్వమును చలింపజేయు చున్నవి. అందు వలన, పరమార్థ పద్ధతియగు ఏకాగ్రత కావలయుననే కోరిక వానికి జనించుటలేదు. ఇట్టివానికి స్థిరత్వ పద్ధతిగల శాంతి ఎట్లు కలుగును? మఱియు విషయ పంచకమునందు ఏ విషయమును మనస్సు అనుసరించునో దాని పద్ధతిగానే ప్రవర్తించును. గనుక సకల భ్రాంతుల నుండి కడతేరినాననే అపోహతో లోకహితార్థము మఱియు తమ వినోదార్థము విషయేంద్రియములకు స్వాధీన మగునెడల వానిని పాతాళమునకు అణచి అధఃపతన మొనర్చి పశుప్రాయుని జేయును; గనుక ఓ అర్జునా! ఎవ్వని ఇంద్రియములు శబ్దాది విషయ పంచకము వలన భ్రమించక స్థిరత్వము గలిగి యుండునో అట్టివాడు స్థిత ప్రజ్ఞుడని చెప్పబడును.

శ్లో॥ యా నిశా సర్వ భూతానాం తస్యాం జాగర్తి సంయమీ,
యస్యాం జాగ్రతి భూతాని సా నిశా పశ్యతో మునేః ౬౯

స్థావర జంగమాత్మకమగు జీవోపాధుల మరణము అంధకారమగు రాత్రియని చెప్పబడును. ఇవి సంసారమును గాంచి పుట్టుట జాగ్రత్త యని చెప్పబడును. సకల జీవోపాధుల మరణరూప అంధకారమునందు స్థితప్రజ్ఞుడు మరణ రహితమగు మెలకువగా నుండును. సకల జీవోపాధుల పుట్టుకయగు జాగ్రతావస్థయందు స్థిత ప్రజ్ఞుడు ఎఱుక మరుపులు మొఱుగని స్థితియందు ఉండును.

శ్లో॥ ఆపూర్యమాణమచల ప్రతిష్ఠం సముద్ర మాపః ప్రవిశంతి యద్వత్
తద్వత్కామా యం ప్రవిశంతి సర్వే సశాంతిమాప్నోతి
నకామకామీ. ౭౦

నదులనుండి ఒడ్డుల నొరయుచు వాని నతిక్రమించి ప్రవహించు నీటి ప్రవాహము అతివేగముగా సముద్రమును ప్రవేశించినను సముద్రము తన హద్దును మీరక వానిని తనయందు లయపర్చుకొని స్థిరత్వ మొనర్చునట్లు, విషయ స్వరూప కర్మేంద్రియములు గుణత్రయ సహాయముచే అంతఃకరణమును కలవర పెట్టిన వేమైనను సమష్టి పద్ధతి యగు అచలస్థితిచే వాని ఉద్రిక్తత తగ్గించి తనయందు లయము చేసికొని తన స్థితిని చెడనీయక యుండునట్టివాడు స్థిత ప్రజ్ఞుడని చెప్పబడును గనుక,

శ్లో॥ విహాయ కామాన్య స్సర్వాన్పుమాంశ్చరతి నిస్పృహః.
నిర్మమో నిరహంకార స్సశాంతి మధిగచ్ఛతి. ౭౧

సమష్ట్యంత:కరణ వృత్తి విధానము యెవనికి అలవడునో అట్టివాడు ఆత్మ స్వరూప నిశ్చయము గలవాడై అన్ని విధములగు కోర్కెలు విడిచి అహంకార రహితుడై సంచరించు చుండును. సుఖ దుఃఖ రహితమగు స్వరూపమున నుండును గనుక.

శ్లో॥ ఏషా బ్రాహ్మీస్థితిః పార్థ! నైనాం ప్రాప్య విముహ్యతి,
స్థిత్వాఽస్యామంతకాలేఽపి బ్రహ్మనిర్వాణ మృచ్ఛతి. ౭౨

ఓ! అర్జునా, ఇదియే బ్రాహ్మీస్థితి. ఈ పద్ధతి నెరిగినవాడు విషయ వాసనా రూపమగు మోహమును బొందరు. తుదకు మరణ సమయ మందైన ఈ పద్ధతి గలిగినవాడు బ్రహ్మత్వము పొందగలడు.

శ్రీ కృష్ణార్జున సంవాదమగు భగవద్గీతలందు సాంఖ్యయోగమనెడి

ద్వితీయాధ్యాయము

అస్పర్శయోగము అను శ్రీమద్భగవద్గీత

రాజయోగీయము

తృతీయాధ్యాయము

కర్మయోగము

అర్జున ఉవాచ:-

శ్లో॥ జ్యాయసీ చేత్కర్మణస్తే మతా బుద్ధిర్జనార్దన!
తత్కిం కర్మణి ఘోరేమాం నియోజయసి కేశవ! ౧

అర్జునుడు పల్కెను:

జనార్దన! కర్మాచరణకంటే జ్ఞానాచరణమే శ్రేష్ఠమని నీ అభిప్రాయముగా తోచు చున్నది. అదే నిజమగుచో నన్ను హింసాత్మకమగు కర్మనొనర్ప నియోగించుటకు కారణమేమి.

శ్లో॥ వ్యామిశ్రేణేవ వాక్యేన బుద్ధిం మోహయసీవ మే,
తదేకం వద నిశ్చిత్య యేన శ్రేయోఽహమాప్నుయామ్. ౨

ఓ! దేవా, సందేహాస్పదంబులగు నీ వాక్యంబులు నా మనస్సును భ్రాంతియందు బడద్రోయు చున్నవి. గనుక, కర్మజ్ఞానములరెంటిలో దేనివలన నేను శ్రేయమును బడయగలనో నిశ్చయించి, చెప్పుము.

శ్రీకృష్ణ ఉవాచ:

శ్లో॥ లోకేఽస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయాఽనఘ!
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్. ౩

శ్రీకృష్ణుడు! పలికెను:

ఓ! అర్జునా, నే నిదివరకు జెప్పిన వాక్యములు సరియైనవే. కాని వానిని నీవు చక్కగా నవగాహనము చేసికొన జాలక కలవర

పడుచున్నావు. ఎట్లులనగా, ఇంతకు ముందు నీకు జెప్పిన ఆత్మ నిశ్చిత పద్ధతియందు (౨-౩౯) సాంఖ్యులగు జ్ఞానుల అనుష్ఠానము, కర్మ స్వరూపులగు యోగుల అనుష్ఠానము రెండు విధముల పద్ధతులు చెప్పి యున్నాను. ఎట్లులనగా, జ్ఞానపరిణామమగు జ్ఞానేంద్రియముల ద్వారా విషయ పంచకము దెలసి కర్మేంద్రియములద్వారా కర్మ యొనర్చుట జీవో పాధుల విధానమై యున్నది. ఇందు కర్మయోగుల విధాన మెట్లుందనగా, కర్మేంద్రియములగు వాక్కు పాణి, పాదము, గుహ్యము గుదములయందు నియమ పద్ధతిగలిగి యమ, నియమ, ఆసన, ప్రాణా యామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, సమాధులయందు ప్రవర్తిం చుచు వాని ఫలానుభవము పొందుచుండ వారుకర్మయోగులని చెప్ప బడుదురు. జ్ఞానయోగుల పద్ధతి ఎట్లులనగా, జ్ఞానేంద్రియములచేత తెలియబడు విషయ పంచకమును, మనో పద్ధతివలన బుద్ధిరూప నిశ్చ యము పొందనీయక జ్ఞానేంద్రియములద్వారా, బాటసారులు వచ్చి పోవు విధముగా పారదోలి సహజ రూపకర్మాచరణపరులై యుందురు ఇది జ్ఞానయోగులగు సాంఖ్యుల పద్ధతి ఈ విధానము నీకు చక్కగా తెలియునట్లు వస్తునిశ్చయముగా ప్రబోధించెదను శ్రద్ధగా వినుము. అందువలన నీకు గలిగిన కలవరము నశించును.

శ్లో॥ న కర్మణామనారంభాన్నైష్కర్మ్యం పురుషోఽశ్నుతే,
న చ సన్న్యసనాదేవ సిద్ధిం సమధిగచ్ఛతి ౪

మనుష్యుడు కర్మల నొనర్చక పోవుట వలన ఆత్మ స్వరూప యథార్థస్థితి పొందజాలడు. ఎట్లులనగా, కర్మయందు సుకర్మ, దుష్కర్మయని రెండు విధములు. సుకర్మవలన పుణ్యము. దుష్కర్మవలన పాపము కలుగుననే నిర్ణయము గనుక, కొందరు కర్మ యొనర్చక పాషాణరూప శిలలవలె ఒకచోటపడి యుందురు, వీరి బ్రతుకు కేవల

జడత్వము బొందియుండును. గనుక వీరికి ఆత్మ నిర్ణయము తెలియదు.

మఱికొందరు, పుణ్యాపాప విచక్షణయే లేక యథేచ్ఛగా కర్మల నాచరించెదరు. ఇట్టివారు కర్మ పాషండులుగా నుండి నీచయోని ప్రాప్తి జెందెదరు.

మఱి కొందఱు కొంతకాలము వఱకు కర్మలాచరించి ఇహపరముల సాధించవలెనని భార్యాపుత్రాదులను త్యజించి పుణ్యనదీ క్షేత్రాదులయందు నివసించి, పరాన్న భుక్తివలన జీవించెదరు. ఇట్టివారు మానవ పశువులని తెలిసియుండుము. ఎట్లులనగా,

శ్లో॥ నహికశ్చిత్ క్షణమపి జాతు తిష్టత్వ కర్మకృత్,
కార్యతే హ్యవశం కర్మసర్వః ప్రకృతి జైర్గుణై ॥

సృష్టికి మూలకారణమగు చేతన బ్రహ్మము (అఖండ ఎరుక) రాత్రి పగలు అను నిర్ణయము లేక స్థావరజంగ మాత్మకమగు జీవోపాధులను సృష్టి స్థితిలయము లొనర్చు చున్నది. గనుకనే ప్రాణవాయువు రాత్రి పగలనే నిర్ణయము లేక ఉచ్ఛ్వాస నిశ్వాసలు జేయుచున్నది. ప్రాణ సత్తా యున్నందున అధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆధిదైవిక వ్యవహారములు జరుగుచున్నవి. ప్రాణసత్తా లేనిచో సర్వము శూన్యమగు చున్నవి. గనుక, ప్రాణము అధిష్టాన చేతనమగు అఖండ ఎరుక యొక్క సత్తా (లేకశక్తి) యని చెప్పబడును. సనాతన కర్మ స్వరూపము అధిష్ఠాన చేతనమగు అఖండ చేతనయని చెప్పబడును. ఇట్టి ఎఱుకోద్భవులగు మానవులు కర్మరహిత మొనర్చవలయునని కర్మేంద్రియ జ్ఞానేంద్రియములచే అష్టాంగయోగములు శ్రవణ మనన నిధిధ్యాసలు యొనర్చుచు వానిచే కలుగు ఫలములు అంతఃకరణమునందు ప్రవేశింపజేసి లింగ శరీరమగు సూక్ష్మశరీరమును అజ్ఞాన ఆవరణమగు కారణ శరీరముతోగూడ ప్రత్యగాత్మ యగు శుద్ధ చేతనయందు లయ

చింతన చేసి సమాధి నిష్ఠయందుండి కాలాతీతులమగు కర్మరహితుల మని తలంచెదరు. కాని సమాధి నిష్ఠయందున్నా కర్మ జరుగుచునే యున్నది. ఎట్లులనగా, ప్రాణము నిలిచియున్నంత వఱకు అంతఃకరణ నిలిచియుండును. అంతఃకరణ యున్నంతవరకు జాగ్రిత్స్వప్న సుషుప్తి రూప అవస్థాత్రయములు తెలియక పోయినను బాల్య యౌవన కౌమార వృద్ధాప్యములు క్రిమముగా జరుగుచునే యుండును. గనుక మానసికావేశము వలన కర్మను విడిచినామనే నిర్ణయము మాత్రమే కాని ఎంతటి మహాత్ము లనిపించుకొను వారలు కూడా కర్మను విడువ లేరు గనుక కర్మను విడిచినామని అనుకొనుట కేవలము మూర్ఖత్వము.

శ్లో॥ కర్మేంద్రియాణి సంయమ్య య ఆస్తే మనసాస్మరన్,
ఇంద్రియార్థాన్వి మూఢాత్మా మిథ్యాచారస్స ఉచ్యతే ౬

ఏ మూఢుడు కర్మేంద్రియ కర్మలు అరికట్టి, అనగా, వాక్కుచే మానవ కళ్యాణార్థము చేయునట్టి ధర్మోపదేశము. పాణిచే జేయునట్టి దానధర్మాదులు, దుష్టశిక్షణ, శిష్టరక్షణ, పరిపాలన కార్యములు, పాదముచే యొనర్చునట్టి శరీర సాధనములు, గుహ్యేంద్రియముచే కలుగు లోక కళ్యాణ కరులగు సంతానము శరీరారోగ్య మొనర్చునట్టి మలమూత్రి విసర్జన అరికట్టి శబ్దాది విషయ పంచకము వలన కలుగు నట్టి పరలోక విషయ చింతన చేయువాడు మిథ్యాచారి అనగా కపట నాటక సూత్రిధారియని చెప్పబడును గనుక,

శ్లో॥ యస్త్వింద్రియాణి మనసా నియమ్యారభతేఽర్జున
కర్మేంద్రియైః కర్మ యోగమసక్తస్సవి శిష్యతే ౭

ఓ అర్జునా! శ్రోత్రము త్వక్కు చక్షువు జిహ్వ ప్రాణములను జ్ఞానేంద్రియములను, అధిదేవతా పద్ధతియగు అధిష్ఠాన స్వరూపము యందుంచి కర్మేంద్రియములచే కర్మయొనర్చువాడు చిత్తశుద్ధినిబడయు

చున్నాడు. అతని అంతఃకరణమునందు విషయములను గుఱించి భయముండదు.

శ్లో॥ నియతం కురుకర్మత్వం కర్మజ్యాయో హ్యకర్మణః,
శరీర యాత్రాఽపి చ తేన ప్రసిద్ధ్యేద కర్మణః

కర్మము జేయకుండుటకంటె కర్మాచరణ శ్రేష్ఠమైనది. గను నీస్వధర్మాను సారము కర్మ యొనర్పుము. కర్మ జేయక యున్న నీ జీవితము సౌఖ్యముగా నడువజాలదు.

శ్లో॥ యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర లోకోఽయం కర్మబంధనః,
తదర్థం కర్మ కౌంతేయ! ముక్తసంగస్సమాచర

శ్లో॥ సహాయజ్ఞాః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః,
అనేన ప్రసవిష్యధ్వ మేష వోఽస్త్విష్ట కామధుక్.

లోకమున ప్రతి మానవుడు చేయుచుండిన కర్మ అధిష్ఠానచేతః పద్ధతిని తెలియక స్వవిషయమని చేయుచున్నందున కర్మబద్ధుడై జననమరణాది సంసార బాధలు జెందుచున్నాడు; గనుక నీవు కర్తృత్వరహిత కర్మలను ఆచరించుము. అట్టి పద్ధతిగల వానిని ప్రాణ పంచ విషయములు కర్మబంధమున బడవేయ జాలవు. ఎట్లులనగా, అధిష్ఠానచేతన బ్రహ్మము ఈ సృష్టి చేయునపుడు సమస్త పదార్థములతో పాటు మానవులను సృజించి అవయవ స్ఫూర్తి కలిగించి వానికి తగిన ఇంద్రియ సముదాయమును వాని అధిదేవతలను నిర్ణయించి ప్రవర్తింపచేయుటకు ప్రయత్నించెను, కాని అధిదేవతాయుక్త ఇందిరియ సముదాయ అవయవము లన్నియును కార్యసాధకమగు చేతన బ్రహ్మము లేనందున మానవుడు ప్రవర్తించలేక పోయెను. అప్పుడు తాను మానవ దేహమందు ప్రవేశించుటకు దారి వెదకెను. గాని నియమితమగు స్థానములయందు అధిదేవతలు నియమింపబడి యుండిరి. గనుక, అధిష్ఠాన

చేతన బ్రహ్మము ప్రవేశించుటకు దారి లేక పోయెను. కనుక చేతన బ్రహ్మము కపాలము నుండి అనగా శిరోభాగ మధ్య ప్రదేశము నుండి ద్వారము నేర్పరచుకొని చక్కగా హృదయ నాళమందు నివసించుచూ సకలేంద్రియ అధిష్ఠాన దేవతలను చలింపచేసి జ్ఞానేంద్రియములను తమ తమ పద్ధతుల యందు ప్రవర్తింప జేయుచున్నది. జనులు సృష్టి నిర్ణయము ఉన్నదనుట్లు తెలియలేక స్వాభిమానమగు మోహాంధకారమున కార్యకర్తృత్వము వహించి ఆధ్యాత్మిక ఆదిభౌతిక అధి దైవికములందు ద్వైత భ్రాంతి నుంచి కర్మబంధములో పడుచున్నారు గనుక,

శ్లో॥ దేవాన్ భావ యతానేన తే దేవా భావయంతు వః,
పరస్పరం భావయంతః శ్రేయః పరమవాప్స్యథ ౧౧

శ్లో॥ ఇష్టాన్భోగాన్హి వో దేవా దాస్యంతే యజ్ఞ భావితాః,
తైర్దత్తాన ప్రదాయైభ్యో యోభుంక్తే స్తేన ఏవ సః ౧౨

నీవు స్వధర్మమగు కర్మాచరణ ద్వారా సర్వదేవతలను సంతోష పెట్టుము. ఎట్లులనగా, వృక్షముయొక్క తల్లి వేరునకు నీరు పోసిన ఎడల మొత్తము వృక్షము వృద్ధినొంది పువ్వులు కాయలు ఫలము లెట్లులొసంగు చున్నదో, అట్లే, అధిష్ఠాన చేతన బ్రహ్మ పద్ధతియగు నీస్వధర్మాచరణవలన ఇంద్రియాధి దేవతలు సంతోషించి లోకకల్యాణార్థమగు, సర్వవిషయములు సిద్ధింప జేయుదురు. సర్వదేవతలను ఆజ్ఞాపించు శక్తి నీలో నెలకొనగలదు. నీవాక్యము యెప్పుడునూ వ్యర్థముకాదు. సర్వమహాత్తులు నిన్ను వెంబడించును. నీవు స్వధర్మాచరణయందున్నంతవఱకు అధిదేవతలయందు నీవు నీయందు అధిదేవతలు ప్రేమ కలిగియుందురు. కాని సర్వసంపదలు చేజిక్కినప్పుడు స్వార్థపరుడవై ఇంద్రియములకు లోబడి మానవ లోకకళ్యాణాస్పదమగు మానవ సౌభ్రాతృత్వము,

అన్నము వలన కలుగు చున్నవి. అన్నముయొక్క ఉత్పత్తి మేఘముల వలన కలుగుచున్నది. మేఘములు యజ్ఞము వలన కలుగు చున్నవి. అనగా, యజ్ఞరూపమగు పరమాత్మసంకల్పమువలన ఋతు నిర్ణయము కలుగుచున్నది. యజ్ఞము కర్మమువలన కలుగుచున్నది. అనగా, సంకల్పరూపమగు యజ్ఞము అధిష్ఠాన చేతన బ్రహ్మము వలన కలుగు చున్నదని నిశ్చయము.

పురుషుని విడిచి పురుషశక్తి వుండనట్లు గుడమును విడిచి మధురముండనట్లు, కర్మను విడిచి సంకల్పరూపమగు యజ్ఞమును, యజ్ఞమునువిడిచిబ్రహ్మమును ఉండవు గనుక, పరమాత్మయందు సంకల్పరూప యజ్ఞము శాశ్వతముగా నుండును. సంకల్పరూపయజ్ఞమునందు స్వప్రకాశచేతన బ్రహ్మము ప్రతిష్ఠితమై యుండును.

శ్లో॥ ఏవం ప్రవర్తితం చక్రం నానువర్తయతీహ యః,
అఘాయురింద్రియారామో మోఘంపార్థ! సజీవతి ౧౬

ఓ! అర్జునా, యజ్ఞముయొక్క మూలస్వరూపము అనగా అధిష్ఠాన చేతన పద్ధతియగు కర్మచక్రము తెలిసి సమష్టి రూప కర్మాచరణ పద్ధతి ఆచరింపక ఇంద్రియా సక్తుడై వ్యష్టిపద్ధతిగా ప్రవర్తించునట్టివాడు పాపియగును. వాని జీవితము వ్యర్థమగును. ఎట్లనగా, సూక్ష్మశరీరమునందు సంకల్పరూపమున కర్మలు స్వాభావసిద్ధముగా నున్నవి. ఆచరణ యోగ్యమగు స్థూలశరీరము కలిగిన పిమ్మట లోక కళ్యాణాస్పదమగు సమష్టి కర్మలనొనర్చక ఉపేక్షించువాడు, స్వార్థమగు వ్యష్టికర్మలొనర్చు వాడు మూఢుడని తెలియుము.

శ్లో॥ యస్త్వాత్మరతి రేవ స్యాదాత్మ తృప్తశ్చ మానవః
ఆత్మన్యేవచ సంతుష్టస్తస్య కార్యం నవిద్యతే ౧౭.

ఏమనుజుడు ఆత్మయందు ప్రీతి,తృప్తి,సంతుష్టి, గలిగి సర్వము ఆత్మపద్ధతియేయని యున్నాడో అతడు కర్మఫలమును బొందడు. ఎట్లులనగా,అగ్నియందు అగ్నిని, నీటియందు నీటిని చేర్చినను యే బాధ యుండదో అట్లు ఆత్మ పద్ధతియందు కర్మ నొనర్చువాడు సుకృత దుష్కృత ఫలములను బొందడు. కర్మయనునది స్వయముగానే లేకుండ పోవును.

శ్లో॥ నైవతస్య కృతేనార్థో నాకృతేనేహ కశ్చన,
న చాస్య సర్వ భూతేషు కశ్చిదర్థ వ్యపాశ్రయః ౧౮

పై నిర్ణయ పద్ధతి గలవాడు లోకమునందు చేయు కర్మవలన తనకు ప్రయోజనము కలదని కాని, లేదనికాని నిర్ణయించు కొనడు. ఇతడు భూతసముదాయమును తన ప్రయోజనము కొఱకు ఆశ్రయించ నవసరములేదు. ఎట్లులనగా, చతుర్దశేంద్రియాధి దేవతలగు, చంద్రుడు, బృహస్పతి, క్షేత్రజ్ఞుడు, రుద్రుడు, దిక్పాలకులు,వాయువు సూర్యుడు, వరుణుడు, అశ్వినులు, అగ్ని,ఇంద్రుడు,ఉపేంద్రుడు, బ్రహ్మ, మృత్యువు, ఆత్మపాద చతుష్టయమగు విశ్వుడు, తైజసుడు, ప్రాజ్ఞుడు, ప్రత్యగాత్మ, వీని సమష్టి స్వరూపములగు, బ్రహ్మపాద చతుష్టయము అనగా విరాట్టు, హిరణ్యగర్భ, అవ్యాకృత, పరమాత్మలను, ఇట్టి దైవనిర్మిత లోకముల ఫలాను భవమునకు వ్యష్ట్యంతఃకరణ వృత్తిగల వారు ఆ దేవతల స్థానస్వరూప స్వభావము లెఱిగి, ఉపాసించెదరు. సమష్ట్యంతఃకరణ చేతన బ్రహ్మ నిర్మిత వృత్తిగలవారు అట్టి ఉపాసన చేయరు. మానవ లోకకళ్యాణాస్పదమునకు యొనర్చినను ఫలాను భవము నాశించరు. గనుక వారుచేయు సర్వకర్మలు స్వార్థ రహితముగాను లోక కళ్యాణముగాను, యుండును.

శ్లో॥ తస్మాదసక్త స్సతతం కార్యం కర్మసమాచర,
అసక్తోహ్యా చరన్‌కర్మ పరమాప్నోతి పూరుషః ౧౯

స్వధర్మమగు కర్మ కర్తృత్వ రహితముగా ఆచరించుము. అందు వలన జనన మరణ భ్రాంతి రహిత మోక్షమును బొందెదవు.

శ్లో॥ కర్మణైవ హి సంసిద్ధి మాస్థితా జనకాదయః,
లోక సంగ్రహ మేవాపి సంపశ్యన్ కర్తుమర్హసి ౨౦

జనకాది రాజ ఋషులు కర్తృత్వ రహిత కర్మాచరణ వలననే జనన మరణ భ్రాంతి రహిత మోక్షమును బొందియున్నారు. నీవు అదే విధమున లోక కళ్యాణమునకు కర్తృత్వ రహిత కర్మ ఆచరించి భ్రాంతి రహితమును బొందుము.

శ్లో॥ యద్యదాచరతి శ్రేష్ఠస్తత్త దేవేతరో జనః,
సయత్ప్రమాణం కురుతే లోకస్త దనువర్తతే ౨౧

శ్రేష్ఠుడు, అనగా, స్వార్థరహిత సత్య సంభాషణ గలవాడు, యే పద్ధతిగా కర్మల నొనర్చునో ఇతరజనములు అదే పద్ధతి ననుసరింతురు, ఈ పద్ధతి లోకమున ఎల్లప్పుడు జరుగుచుండును. గనుక స్వధర్మాచర విహితకర్మ శ్రేష్ఠుడగువాడు సహితం ఎప్పుడూవిడువరాదు

శ్లో॥ నమే పార్థాఽస్తి కర్తవ్యం త్రిషులోకేషు కించన,
నాఽనవాప్తమవాప్తవ్యం వర్త ఏవ చకర్మణి ౨౨

ఓ అర్జునా! ఇతరుల విషయము నీవు చూరస్తము నా స్వవిషయమును ఆలోచించి చూడుము గజకర్ణ, గోకర్ణ, ఇంద్రజాల, మహేంద్రజాల, మారణ, మోహన, స్థంభన, ఉచ్చాటన, ఆకర్షణాది చౌషష్టి విద్యలుగాక ముప్పది రెండు బ్రహ్మ విద్యలు, పదహారు కామ విద్యలు తెలిసి జనన మరణ భ్రాంతి రహితమునకు అచల పరిపూర్ణ పద్ధతి తెలిసి పరిపూర్ణత్వముననున్న నాకు మూడు లోక

ములయందు యేలాటి కర్మ చేయవలసిన అగత్యము లేక యున్నాను నాగురువగు సాందీపుని కుమారుడు మరణించి యమలోకమున యమ యాతనలు బడుచుండగా గురుమాత కోరికపైన నేను యమలోకమునకు వెళ్లి అతనిని తీసుకొని వచ్చితిని. నాకు యే ఫలములు అవసరము లేకపోయినను లోకహితార్థము, యెవ్వరు యే కోరికలు కోరుచుందురో వానిని సిద్ధింప జేయుటకు కర్మాచరణయందే ప్రవర్తించుచున్న విధము నీవు చూచుచునే యున్నావు.

శ్లో॥ యది హ్యహం న వర్తేయం జాతుకర్మణ్య తంద్రితః,
మమ వర్త్మాను వర్తంతే మనుష్యాః పార్థ! సర్వశః ౨౩

శ్లో॥ ఉత్సీదేయురిమే లోకా న కుర్యాం కర్మ చేదహమ్,
సంకరస్యచ కర్తా స్యాముపహన్యామిమాః ప్రజాః ౨౪

ఓ! అర్జునా, నేను కర్మ చేయకయున్న ఈ మానవ లోకమంతయు నా మార్గమునే అనుసరించును. అందువలన వారిని పశుప్రాయులను చేసిన వాడనగుదును. స్వధర్మాచరణయందు వారు పొరబడక యుండుటకే నేను స్వధర్మాచరణ మొనర్చు చున్నాను. పరిపూర్ణ జ్ఞానులగు ఉత్తమ పురుషులు ఈ లోకమున ఎన్నడు కూడ కర్మత్యాగము చేయరాదు. లేనిచో జనులు తమ మానవధర్మము నుండి పతితులుగాగలరు.

శ్లో॥ సక్తాః కర్మణ్య విద్వాంసో యథా కుర్వంతి భారత!,
కుర్యాద్విద్వాంస్తథాఽసక్తశ్చికీర్షుర్లోక సంగ్రహమ్. ౨౫

ఫలాసక్తులగు కర్మిష్ఠులు కర్మఫలంబులగోరి కర్మలయందు శ్రద్ధ వహించి యెట్లు కర్మ యొనర్చు చున్నారో, అట్లు లోకహితమునకు ఉత్తమ పురుషుడు కర్తృత్వ రహితుడై కర్మచేయవలెను.

శ్లో॥ నబుద్ధి భేదం జనయేద జ్ఞానాం కర్మ సంగినామ్.
జోషయే త్సర్వకర్మాణి విద్వాన్యుక్త స్సమాచరన్. ౨౬

అవివేకు లగువారు కర్మయందాసక్తి గలిగి కర్మ మొనర్చు చున్నను, వారిని కర్మరహితులను చేయరాదు. జ్ఞానియగువాడు తాను కర్మ యొనర్చుచు వారిని కర్మలయందు అధిక ఆసక్తి పరులను చేయవలెను.

శ్లో॥ ప్రకృతేః క్రియమాణాని గుణైః కర్మాణి సర్వశః,
అహంకార విమూఢాత్మా కర్తాహమితి మన్యతే ౨౭

పురుషుని విడచి పురుషశక్తి యుండనట్లు అధిష్టానమును విడచి చేతనముండదు, గనుక చేతనము ప్రకృతి యనబడును. ఈ ప్రకృతి సత్త్వరజస్తమంబులను త్రిగుణ సామ్యము. ఈ త్రిగుణముల చేతనే సర్వకర్మలు జరుగు చుండును. స్వార్థపరుడగు సంకుచిత దృష్టిగలవాడు వ్యష్ట్యంతఃకరణ వృత్తివలన సర్వమునకు తానే కర్తయని కర్మఫలములు తనపై నిడుకొని మూఢుడగు చున్నాడు.

శ్లో॥ తత్త్వ విత్తు మహాబాహో! గుణకర్మ విభాగయోః,
గుణాగుణేషు వర్తంత ఇతి మత్వా నసజ్జతే. ౨౮

ఈ సకల కర్మలకు మూలమగు ఆత్మ తత్త్వము తెలిసిన వారికి ప్రకృతియను మాయ యుండదు. గుణకర్మల అన్యోన్య సంబంధము తెలిసికొని గుర్తెరిగే దేహాభిమానము విడుతురు గనుక కర్మలయందు కర్తృత్వరహితులై యుందురు.

శ్లో॥ ప్రకృతేర్గుణసం మూఢాః సజ్జంతే గుణకర్మసు,
తా నకృత్స్నవిదో మందాన్ కృత్స్నవిన్నవిచాలయేత్ ౨౯

తాము చేయుపనులు ప్రకృతి గుణమున చిక్కి మాయా తంత్రము ననుసరించి చేయుచున్నామని తలంచు వారిని కర్మలు

బాధించును. సర్వజ్ఞుడగు ఆత్మవేత్తను కర్మలు బాధింపవు తాను ఇతరులను బాధింపడు.

శ్లో॥ మయి సర్వాణి కర్మాణి సన్న్యస్యాధ్యాత్మ చేతసా,
నిరాశీర్నిర్మమో భూత్వా యుధ్యస్వ విగత జ్వరః 30

కారణకర్మ, కార్యకర్మయని కర్మరెండు విధములు. కారణకర్మ యనగా? అధిష్ఠాన బ్రహ్మ చేతన కర్మ. ఇది, ఇతరుల కోరిక లేకనే తనంతట తాను జరుగు చుండును. అందువలన నిష్కామ కర్మ యనియు, నైష్కర్మ్య మనియు చెప్పుదురు. ఇది శరీరమును బాల్య యౌవన కౌమార వృద్ధాప్య మరణములు క్రమముగా బొందించి తిరుగా సృష్టించును. ప్రాణమును సూర్యచంద్ర నాడులద్వారా ఉచ్ఛ్వాస నిశ్వాస రూపమున ప్రవర్తింప జేయును. కార్య కర్మ యనగా?! అన్నపానాద్యష్టైశ్వర్యములచే రక్షింపబడు చున్నవాడ ననితలచి, అంతఃకరణ పరిణామంబునజ్ఞానేంద్రియములచే విషయపంచకము తెలిసి, కర్మేంద్రియములచే నన్నపానాది సంపాదనకు కర్మనాచరించి వాని సిద్ధికై వేచి యుండుట కార్య కర్మ యనబడును.

శ్రు॥ ఏకోదేవః సర్వ భూతేషు గూఢః. అనే న్యాయమున అధిష్ఠాన బ్రహ్మచేతనము సర్వులయందు అంతర్భూతముగా నుండి నేను నేనని వ్యవహరించు చున్నది. గనుక, నీవును నొనర్చు సమస్త కర్మలు నాయందుంచి వివేక బుద్ధిచే నుండుము. సంతాపము లేనివాడవై యుద్ధ మొనర్చుము.

శ్లో॥ యే మే మతమిదం నిత్యమనుతిష్ఠంతి మానవాః,
శ్రద్ధావంతోఽనసూయంతో ముచ్యంతే తేఽపి కర్మభిః 31

అభిమాన రహితమైన శ్రద్ధతో ఏ మానవులు నా సిద్ధాంతమును సర్వదా ఆచరింతురో వారు కర్మబంధముచే బంధింపబడరు. అనగా సర్వదాముక్తులై యుండెదరు.

శ్లో॥ యే త్వేతదభ్యసూయంతో నానుతిష్ఠంతి మేమతమ్,
సర్వజ్ఞాన విమూఢాంస్తాన్ విద్ధి నష్టా నచేతసః 32

నామతమును అనుష్ఠింపక యేమానవులు నిందించెదరో వారు వివేక హీనులు. అనగా, కర్మేంద్రియములకు దాసులు, పరమార్థ భ్రష్టులని తెలిసి కొనుము.

శ్లో॥ సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృతేర్ జ్ఞానవానపి,
ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహః కిం కరిష్యతి? 33

పూర్వ జన్మముల యందొనర్పబడిన ధర్మాధర్మముల సంస్కారము వర్తమాన జన్మమున ప్రకాశితమగును, శ్రు॥ బుద్ధిః కర్మానుసారిణీ, యనున్యాయమున వారు ప్రకృతిననుసరించి కార్యముల నొనర్చు చున్నారు. గనుక, నేను గాని మఱియొకరుగాని శాసించినను లేక నిషేధించినను ఫలమేమియుండును? అనగా, పూర్వ జన్మ కర్మ వర్తమాన జన్మమునందు కాలానుగుణ్యముగా అంతఃకరణమున ప్రవేశించి అంతరేంద్రియ నిర్మాణాను సారముగా కర్మ మొనర్చును. దీని వృత్తి విధానము తెలిసినవారు అధిష్ఠాన చేతన బ్రహ్మనిర్ణయముగానొనర్చెదరు. తెలియనివారు జ్ఞానులైనను అజ్ఞానులవలె ప్రకృతికి దాసులుగానుండెదరు ఇట్టివారికి నిజపద్ధతులు రుచించవు.

శ్లో॥ ఇంద్రియ స్యేంద్రియస్యార్థే రాగ ద్వేషౌ వ్యవస్థితౌ,
తయోర్న వశమాగచ్ఛేత్తౌహ్యస్య పరిపంథినౌ. 34

ఇంద్రియములు అనగా-అంతరేంద్రియములు ఐదు, ప్రాణేంద్రియములు ఐదు, జ్ఞానేంద్రియములు ఐదు, విషయేంద్రియములు ఐదు కర్మేంద్రియములు ఐదు ఇందు ప్రాణపంచకమునకు రాగ ద్వేషములు వుండవు. జ్ఞానేంద్రియములలో జిహ్వేంద్రియము, కర్మేంద్రియములలో ఉపస్థేంద్రియము, ఈ రెండు ప్రపంచ విషయములు విషయేం

ద్రియములలో శ్రోత్రేంద్రియము, అంతరేంద్రియములలో జ్ఞానేంద్రియము, ఈ రెండు పారమార్థిక విషయములు ప్రపంచ పారమార్థిక విధానముల ప్రవర్తన యందు రాగద్వేషంబులుండును గనుక మానవుని యొక్క శ్రేయోమార్గమునకవి ప్రతిబంధకములు.

శ్లో॥ శ్రేయాన్స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్.
స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః 35

అధిష్ఠాన బ్రహ్మ చేతనము యొక్క నీ స్వధర్మ ప్రవర్తన కష్టమైనదిగా నున్నను దానిని ఆచరించుటలోనే మానవ లోక కళ్యాణము గలదు. ఆధిభౌతిక, ఆధిదైవిక ప్రవర్తన విధానములు పైకి ప్రీతికరముగా నున్నను, అంతర విధానము విషపూరితములు. నీ స్వభావమునకు అన్యధర్మములు. గనుక స్వధర్మ ఆచరణ పైకి ఎంత కష్టతరముగా నున్నను పరమాత్మ సౌఖ్యము చేకూర్చును. ఆధిభౌతిక, ఆధిదైవిక, ప్రవర్తన విధానములు పైకి యెంతటి సుఖదాయకముగా తెలియుచున్నను, నవి నరక రూపమగు భీతిని చేకూర్చును.

అర్జున ఉవాచ :

శ్లో॥ అథ కేన ప్రయుక్తోఽయం పాపం చరతి పూరుషః
అనిచ్ఛన్నపి వార్ష్ణేయ బలాదివ నియోజితః 36

అర్జునుడు అడుగు చున్నాడు :

ఓ! కృష్ణస్వామీ, మానవులు పాపముచేయ నిచ్ఛయింపని వారైనను, ఎవరి వలననో ప్రేరేపింపబడి బలాత్కార పూర్వకముగా భృత్యునివలె పాపాచరణమున నియుక్తుడగుచున్నాడు. ఇట్లితని ప్రేరేపించునదేది?

శ్రీభగవానువాచ :

శ్లో|| కామ ఏష క్రోధ ఏష రజోగుణ సముద్భవః,
మహాశనో మహాపాప్మా విద్ధ్యేన మిహ వైరిణమ్ ౩౭
శ్లో|| ధూమేనా వ్రియతే వహ్నిర్యథాదర్శో మలేన చ,
యథోల్బేనావృతో గర్భస్తథా తేనేదమావృతమ్ ౩౮

ఓ అర్జునా! ఆకాశాదికమగు కూటస్థుని తమః ప్రధానమయిన ఆకాశమునుండి రజోగుణము వలన బుట్టినది కామము. దీని పరిణామము క్రోధ, మోహ, లోభ, భయములుగా నుండును మానవలోకమునకు యివి శత్రువులని నిర్ణయము. ఎట్లు లనగా, మురికి వలన అద్దము, బూడిద వలన నిప్పు, మావి వలన గర్భమున నుండు పిండము, ఎట్లు కప్పబడి యున్నవో, అట్లు వివేక జ్ఞానము కామాదుల వలన ఆవరింప బడియున్నది.

శ్లో|| ఆవృతం జ్ఞానమేతేన జ్ఞానినో నిత్యవైరిణా,
కామరూపేణ కౌంతేయ! దుష్పూరేణా నలేన చ ౩౯
శ్లో|| ఇంద్రియాణి మనోబుద్ధి రస్యాధిష్ఠాన ముచ్యతే,
ఏతైర్విమోహయత్యేష జ్ఞానమావృత్య దేహినమ్ ౪౦

ఓ కుంతీపుత్రా! కామము ఇచ్ఛారూపమైనది, తృప్తి జెందనిదిగా నున్నందున అగ్నిని యే వస్తువునందుంచినను దానిని కాల్చివేసి తానుకూడ నశించునట్లు ఆశ్రయమును దహింప జేసి తానుకూడ నశించును. ఇంద్రియ మనో బుద్ధులు కామము నాశ్రయించి అజ్ఞానులను ప్రపంచ విషయాదులయందు భ్రమింప జేయుచున్నవి. అన్నమయాది పుర నివాసియగు పురుషుని కామము నాశ్రయింపజేసి పారమార్థిక విషయాదులయందు భ్రమింపజేయుచున్నది.

శ్లో॥ తస్మాత్త్వ మింద్రియాణ్యాదౌ నియమ్య భరతర్షభ!
పాప్మానం ప్రజహి హ్యేనం జ్ఞాన విజ్ఞాన నాశనమ్ ౪౧
శ్లో॥ ఇంద్రియాణి పరాణ్యాహురింద్రియేభ్యః పరం మనః,
మనసస్తుపరా బుద్ధిర్యో బుద్ధేః పరతస్తుసః ౪౨
శ్లో॥ ఏవం బుద్ధేః పరం బుద్ధ్వా సంస్తభ్యాత్మానమాత్మనా,
జహి శత్రుం మహాబాహో కామరూపం దురాసదమ్ ౪౩

ఓ అర్జునా! నీవు మొదట, ఇంద్రియములను వశమొనర్చుకొని జ్ఞానమును విజ్ఞానమును పాడుజేయు కామమును పరిత్యజించుము ఎట్లనగా, దేహమునకంటె ఇంద్రియములు శ్రేష్ఠము ఇంద్రియములలో సంకల్ప రూపమగు మనస్సు శ్రేష్ఠము. సంకల్పరూప మనస్సు కంటె నిశ్చయాత్మకమగు బుద్ధి శ్రేష్ఠము. కామ్యకారణ కర్మలు ఏ అధిష్ఠాన బ్రహ్మచేతనము వలన జరుగుచున్నవో ఆబ్రహ్మనిశ్చయము కలిగిన బుద్ధి సర్వమునకు శ్రేష్ఠమని చెప్పబడును. ఇట్లు పవిత్రి మొనర్పబడిన బుద్ధి వలన మనస్సు సుస్థిరమొనర్చి అధిష్ఠానమగు ఆత్మనిశ్చయము కలిగి కామమును జయింపుము.

శ్రీకృష్ణార్జున సంవాదమగు భగవద్గీతయందు
కర్మయోగమను, తృతీయాధ్యాయం, సంపూర్ణము,

అస్పర్శయోగము అను శ్రీ మద్భగవద్గీత

రాజయోగీయము

చతుర్థాధ్యాయము

జ్ఞాన యోగము

ooooooooooooo

జ్ఞానయోగమునకు, కర్మయోగము సాధనము

యీ కర్మయోగము మూడవ అధ్యాయమునందు జెప్పబడినది అదియే నాల్గవ అధ్యాయమునందు విస్తరించి చెప్పబడుచున్నది. యీ కర్మ జ్ఞాన పద్ధతులు వేరువేరు కావనియు రెండు నేకమేననియు యీ యోగము, నిన్న నేడు కల్పించినది కాదనియు, అనాది నుండి సంప్రదాయముగా వచ్చుచున్నదనియు. యీ దిగువమూడు శ్లోకములలో శ్రీభగవానులు చెప్పుచున్నారు.

శ్రీకృష్ణ ఉవాచ :-

శ్లో॥ ఇమం వివస్వతేయోగం। ప్రోక్తవానహమవ్యయమ్।
వివస్వాన్మనవేప్రాహ। మనురిక్ష్వాకవేఽబ్రవీత్॥ 1

శ్రీకృష్ణుడు పలికెను :-

ఓ అర్జునా! నాశన రహితమగు నీయోగము నాచే సూర్యునికి తెలియచేయబడినది అతడు మనువునకును మనువు ఇక్ష్వాకునకు నిద్దానినుపదేశించియుండిరి.

శ్లో॥ ఏవం పరంపరాప్రాప్త మిమం రాజర్షయోవిదుః
సకాలేనేహమహతా యోగోనష్టః పరంతప॥ 2

శ్లో॥ సఏవాయంమయాతేద్యయోగః ప్రోక్తః పురాతనః
భక్తోఽసిమేసఖాచేతి రహస్యంహ్యే తదుత్తమమ్॥ 3

పరంపరాప్రాప్తమగు ఈ యోగము రాజర్షులు తెలిసికొనిరి. ఆ యోగము కాలక్రమంబున, మందమతులు అజితేంద్రియులు, అనధికారులైన, స్వార్థపరులను పొందినది. వారు కామక్రోధములకు చిక్కి-యీయోగమును చక్కగా నెరవేర్పనందున సంప్రదాయమునకు భంగము కలిగినది. నీవు నాకు భక్తుడవు. సఖుడవు. దానంజేశి యీ యుత్తమ రహస్యము నాచే నీకు చెప్పబడినది. నేను దక్క మరియొకరు దీనిని యెరుంగుటకు గాని చెప్పుటకుగాని సమర్థులు గారు నేను జెప్పినది సమస్త శ్రుతి స్మృతిపురాణేతిహాసముల యొక్క రహస్యముగాని వేరుగాదు. యిది స్వార్థపరులు తెలుసుకోబోరు. యెందుకనగా యిది అభిమాన రహిత శ్రేష్టమగు రహస్యము.

అర్జున ఉవాచ :

శ్లో॥ అపరం భవతో జన్మ పరంజన్మ వివస్వతః ।
కథమేతద్విజానీయాం త్వమాదౌ ప్రోక్తవానితి ॥ 4

అర్జునుడు పలికెను :

సూర్యుని పుట్టుక చాలా ముందైనది. నీవు తర్వాత పుట్టితివి. యీ యోగము సూర్యునికి నీవు చెప్పినట్లు యెట్లు తెలిసికోగలను.

శ్రీకృష్ణ ఉవాచ :

శ్లో॥ బహూనిమేవ్యతీతాని జన్మాని తవచార్జున!
తాన్యహం వేదసర్వాణి నత్వంవేత్థ పరంతప! ॥ 5

శ్రీకృష్ణుడు పలికెను :

అర్జునా నాకును నీకును పెక్కుజన్మములు గడిచినవి. నేనువాని నన్నిటిని యెరుగుదును. నీవు యెరుగవు. వ్యవహారమంతయు కారణ కార్య పరంపర రూపముననున్నది కారణమువలన కార్యము గలుగు

చున్నది. ఈ కార్యము మరియొక కార్యమునకు కారణమగుచున్నది. గనుక కారణము తెలిసినప్పుడు తత్కార్యము తెలిసినట్లేయగును. కావున నాకుజన్మాంతరములందు జరిగినవి జ్ఞప్తియుండును. ఆపద్ధతులు నీకు తెలియనందున, నీకు జ్ఞప్తియుండదు.

శ్లో॥ అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపిసన్ ।
ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా॥ 6

శ్లో॥ యదాయదాహిధర్మస్య గ్లానిర్భవతిభారత!
అభ్యుత్థానమధర్మస్య తదాఽఽత్మానం సృజామ్యహమ్॥ 7

జన్మరహితుడను. యెన్నడు లోపింపని జ్ఞానశక్తులతో కూడియుండు కారణుండగునాకు, కార్యరూపమగు జీవోపాధియెట్లు కలుగుచున్నదనిన, యెద్దానివలన యీ జగత్తువున్నదో ఆనాత్రిగుణాత్మకమగు ప్రకృతిని వశమొనర్చుకొని నామాయవలననే శరీరమును గైకొనుచున్నాను. యెప్పుడెప్పుడు ధర్మపతనము, అధర్మముయొక్క అభివృద్ధియగునో, అప్పుడునేను నాశరీరమును సృజించుకొనుచున్నాను. అనగా జీవుడు ప్రకృతికిలోబడియుండును. ప్రకృతి త్రిగుణాత్మకమైవుండును. గనుక జీవుడు మూడు గుణములకు లోబడివుండును. గుణములు కర్మపరతంత్రములు. గావున జీవులకు ఆయాగుణములనుబట్టి జన్మము కలుగుచున్నది. యేకర్మఫలమెప్పుడు అనుభవింపవలయునో యాయాకర్మ ఫలమునను భవించుటకు అనుకూలమగు జన్మమొస్తుచుండును జీవునికిని ఐనాయావతారమునకు కారణమేమనిన. ధర్మమునకెప్పుడెప్పుడు హానికలుగునో, (అందువల్ల అధర్మము వృద్ధిబొందును) అప్పుడప్పుడు నేను స్వేచ్ఛాపూర్వకముగా దేహధారణమొనర్తును. పరమేశ్వరుడు మాయకు లోబడడు పరమేశ్వరుని యాధీనమందే మాయవుండును. అందువల్ల జీవుని జన్మవలె కర్మబద్ధముకాక

స్వేచ్ఛాయుతమైవుండును, మనయిరువురి దేహధారణకుగల తారతమ్యమిదియని తెలుసుకొనుము.

ధర్మమనగా వర్ణాశ్రమధర్మంబులని కొందరి నిర్ణయము. వర్ణధర్మంబులు అంటుతగిలితే చెడిపోవును ఆశ్రమధర్మంబులు వేషము మారిస్తే చెడిపోతవి. ధర్మమనగాయిదికాదు. రహస్యంహ్యేతదుత్తమమ్॥ అనునదేదో అదే ధర్మము అనగా జ్ఞానకర్మపద్ధతులు వేరుకావు ఏకరూప ద్వంద్వమని నిర్ణయము.

శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం। వినాశాయ చదుష్కృతామ్।
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే 8

దుష్టశిక్షణ సాధురక్షణ ప్రతియుగమునందు జరుగుచుండును. అట్టి యవసరమొచ్చినప్పుడెల్ల నాయవతారము గలుగు చుండును.

శ్లో॥ జన్మకర్మచమే దివ్యమేవం యోవేత్తి తత్త్వతః।
త్యక్త్వాదేహం పునర్జన్మ నైతిమామేతిసోఽర్జున॥ 9

అర్జునా నాజననములోకసామాన్యమైనదిగాదనియు స్వేచ్ఛామయమైనదనియు, నేజేయు కర్మసాధురక్షణరూపమనియు నాయవతారప్రయోజనము ధర్మసంస్థాపనరూపమనియును, యెవ్వడు తెలుసుకొనునో వాడుమరుజన్మమునందు నన్నేపొందును.

శ్లో॥ వీతరాగభయక్రోధా మన్మయా మాముపాశ్రితాః।
బహవో జ్ఞానతపసా పూతామద్భావమాగతాః॥ 10

ఆసక్తి భయము కోపము లేకవున్నవారు నన్నేభావించి త్రికరణశుద్ధిగా ప్రవర్తించి నన్ను ఆశ్రయించి పరమాత్మజ్ఞానమను తపస్సునందు శుద్ధులై [illegible] నాస్వరూపమును పొందుచున్నారు.

శ్లో॥ యేయథామాంప్రపద్యంతే తాంస్తథైవభజామ్యహమ్।
మమవర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ! సర్వశః॥ 11

ఎవరేరీతిగా నన్నుపాసించుచున్నారో వారి నారీతిగనే అనుగ్రహించు చున్నాను. మనుష్యులు సర్వవిధముల నా మార్గమునే అనుసరించు చున్నారు. ఏకపద్ధతిగల నేను సృష్టి విధానమునందు ఆధ్యాత్మ ఆధిదైవిక ఆధిభౌతికములుగా వున్నందున వారు వారి అవసరానుసారంగా ప్రవర్తించిన ఫలము వారికి నావల్ల అనుగ్రహింపబడుచున్నది.

శ్లో॥ కాంక్షంతః కర్మణాం సిద్ధిం యజంత ఇహ దేవతాః।
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా॥

ఈలోకమున పెక్కుమంది కర్మఫలకాంక్షచే యితర దేవతలను పూజించుచున్నారు. మనుష్యలోకమున కర్మఫలములు శీఘ్రముగనే లభించుచున్నవి. అందువలన నన్ను శరణుబొందుటలేదు.

శ్లో॥ చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మ విభాగశః ।
తస్యకర్తారమపిమాం విద్ధ్యకర్తారమవ్యయమ్॥ 13

గుణకర్మ పద్ధతుల ననుసరించి నావలన నాలుగు వర్ణములు సృష్టింపబడినవి. సృష్టిరూపముననుసరించినేను కర్తనైనను, గుణకర్మ పద్ధతులు నాకు అంటవు గనుక నన్నుశ్రమరహితునిగను కర్తృత్వ బుద్ధిలేనివానిగను తెలిసికొనుము. పరమాత్మ సంకల్పముచేత సృష్టిమైన మానవోపాధియందు స్థూలశరీరము సూక్ష్మశరీరము కారణశరీరము మహాకారణశరీరము వీని గుణకర్మపద్ధతులు ననుసరించి సృష్టింపబడినవి పరమాత్మయీగుణకర్మ పద్ధతులకు కర్త కాదు. ఈ చాతుర్వర్ణ్యసృష్టి విధానము మానవ నిర్మిత వర్ణంబులగు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రములని కొందరి నిర్ణయము. యీ వర్ణ పద్ధతులు స్పర్శదోషములచే నశించునవి. పరమాత్మచే సృష్టింపబడిన శరీర చతుష్టయము సృష్టినిర్ణయము యెంతవరకు వుండునో వాని గుణకర్మ నిర్ణయము అంతవరకువుండును. గనుక పరమాత్మచేత సృష్టింపబడిన

నాచేస్సృష్టము గుణకర్మ పద్ధతి విభాగముగా స్థూల సూక్ష్మ కారణ మహాకారణంబులనేటువంటి శరీరంబులు

శ్లో॥ నమాంకర్మాణిలింపంతి నమేకర్మఫలేస్పృహా।
ఇతిమాంయోఽభిజానాతి కర్మభిర్నసబధ్యతే॥ 14

శ్లో॥ ఏవం జ్ఞాత్వాకృతంకర్మ పూర్వైరపిముముక్షుభిః।
కురుకర్మైవ తస్మాత్త్వం పూర్వైః పూర్వతరంకృతమ్॥ 15

కర్మములు నన్ను స్పృశింపవు నాకు కర్మఫలముల ఆసక్తిలేదు ఇట్లు యెవడు నన్ను యెరుగునో అతడు కర్మములవలన కట్టుపడడు. యీ నిర్ణయము గ్రహించిన పూర్వులగు మోక్షార్థులచే గూడ కర్మము అనుష్ఠింపబడినది. కనుక నీవు ప్రాచీనులచే నొనర్పబడిన కర్మమునే ఆచరింపుము.

శ్లో॥ కింకర్మకిమకర్మేతి కవయోఽప్యత్రమోహితాః॥
తత్తేకర్మప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్॥

ఆచరింపదగిన కర్మమెట్టిది? ఆచరింపదగనిది యెట్టిది? యీ విషయమున, మేధావులు గూడా భ్రాంతులైరి కనుక యెద్దానిని తెలుసుకొనిన జనన మరణ రూపమగు సంసారమనే అశుభమునుండి ముక్తుడవగుదువో ఆ కర్మతత్త్వము నీకు చెప్పెదను.

శ్లో॥ కర్మణోహ్యపిబోద్ధవ్యం బోద్ధవ్యంచవికర్మణః।
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనాకర్మణోగతిః॥ 17

శాస్త్రవిహితములగు కర్మల యొక్కయు, నిషిద్ధకర్మయొక్కయు, నైష్కర్మ్యము యొక్కయు పద్ధతులు యెరుగవలెను. యెందుకనగా కర్మము వికర్మము అకర్మముల పద్ధతి తెలియుట కష్టము.

శ్లో॥ కర్మణ్యకర్మయః పశ్యేదకర్మణిచ కర్మయః।
సబుద్ధిమాన్మనుష్యేషు సయుక్తః కృత్స్నకర్మకృత్॥ 18

మెవడు కర్మమందు అకర్తృత్వమును, కర్మాభావమున పూర్ణసిద్ధియు జూచునో అతడు జ్ఞాన యోగులలో పూర్ణయోగియు సర్వ కర్మలు ఆచరించినవాడు కృతకృత్యుడును.యని నిర్ణయము

శ్లో॥ యస్య సర్వే సమారంభాః కామసంకల్ప వర్జితాః
జ్ఞానాగ్ని దగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః॥ 19

ఎవని సమస్త కర్మంబులు కర్తృత్వాభిమానరహితములో అనగా జ్ఞానాగ్నివలన దహింపబడినవో వాతని బుధులు పండితుడని అందురు.

శ్లో॥ త్యక్త్వా కర్మ ఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవకించిత్కరోతి సః॥ 20

అతడు కర్తృత్వము ను పరిత్యజించి, సర్వదాపరితృప్తుడై యెవ్వానిని ఆశ్రయింపక, కర్మలొనర్చుచున్నను యేమియు నొనర్పనివాడేయగును యేలయన కర్తృత్వరహితమగు జ్ఞానాగ్నిచేత కర్మదగ్ధమగును. గనుక

శ్లో॥ నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః।
శారీరం కేవలం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషం। 21

కర్తృత్వరహిత కర్మాచరణ పద్ధతియందు శరీరరక్షణార్థము అనగా ఆకలిదప్పి నిద్రాదులకు సంబంధించిన కర్మలు నొనర్చినను పుణ్య పాపములను పొందడు. అనగా పరమాత్మ నిర్ణయ పద్ధతిగల వ్యక్తి మనస్సు నూతన కర్మాచరణకు సహాయపడదు గనుక పుణ్య పాప రూపమగు బంధములు కలుగవు.

శ్లో॥ యదృచ్ఛాలాభ సంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః
సమః సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే॥ 22

ప్రాణధర్మమగు ఆకలిదప్పులనివృత్తి కొరకు తన కర్మపద్ధతిననుసరించి యే పదార్థము తినినా అది పంచభక్ష్య పరమాన్నములుగానున్నను, గంజి మెతుకులుగానున్నను, భుజించి తృప్తి చెందును. ధనమూలమిదంజగత్

శ్లో॥ శ్రోత్రాదీనీంద్రియాణ్యన్యే, సంయమాగ్నిషు జుహ్వతి
శబ్దాదీన్విషయానన్యే, ఇంద్రియాగ్నిషు జుహ్వతి॥ 26

కొందరు సంయమ మను యజ్ఞము ననుష్ఠింతురు. అనగా ధారణ ధ్యానము సమాధి అను మూడు కలసి సంయమ మగును. మనఃకమలమునందో, భ్రూమధ్యమునందో, అష్టదళ కమల మధ్యముననో లేక మరియొండేని నొకచోట. మనస్సును చిరకాలము నిలుపుట ధారణయగును. దేనియందు మనస్సు నిల్పుదువో దాని వంకనే యి మనో ప్రవృత్తిని మొకతేగకుండా ప్రసరింపజేయుచు మరియొక వంకకు మరలకుండా చేయుట ధ్యానమనబడును. ధ్యానించు వస్తువు దక్క మరియొకటి స్ఫురింపకుండుట సమాధియగును. అనగా నైష్ఠిక బ్రహ్మచారులు, సన్యాసులు, జ్ఞానేంద్రియములను సంయమమను అగ్నియందు ఆహుతినొసర్చుచున్నారు. గృహస్థులు, శబ్దాది విషయ సమూహమును, ధర్మవిరుద్ధముగాని విషయములను మాత్రము గ్రహించి హోమబుద్ధితో భోగించుచున్నారు.

శ్లో॥ సర్వాణీంద్రియ కర్మాణి ప్రాణ కర్మాణి చాపరే.
ఆత్మ సంయమ యోగాగ్నౌ, జుహ్వతి జ్ఞాన దీపితే॥ 27

మరికొందరు అనగా ధ్యానయోగులు జ్ఞానప్రదీప్తమగు ఆత్మ నిగ్రహమను యోగాగ్నియందు యింద్రియ కర్మములను ప్రాణాది పంచవాయు కర్మములను లయమొనర్చుచున్నారు.

శ్లో॥ ద్రవ్యయజ్ఞాస్తపో యజ్ఞా యోగ యజ్ఞాస్తథాపరే.
స్వాధ్యాయ జ్ఞాన యజ్ఞాశ్చ యతయస్సంశితవ్రతాః॥ 28

పైన చెప్పినవిగాక. 1. ద్రవ్యయజ్ఞము (దానయజ్ఞము) 2. తపోయజ్ఞము 3. యోగయజ్ఞము 4. స్వాధ్యాయయజ్ఞము 5. జ్ఞానయజ్ఞము 6. వ్రతయజ్ఞము అని యారు యజ్ఞములు గలవు.

1. కొందరు ద్రవ్యదానమను యజ్ఞము నొనర్చు చున్నారు.
2. కొందరు చాంద్రాయణాది రూపమగు తపోయజ్ఞము నొనర్చుచున్నారు.
3. కొందరు ప్రాణాయామ ప్రత్యాహారములతో గూడిన యోగయజ్ఞము నొనర్చు చున్నారు.
4. కొందరు యతులు దృఢవ్రతులై వేదాభ్యాసమను స్వాధ్యాయ యజ్ఞము నొనర్చు చున్నారు.
5. వేదార్థమును విధిగా నెరుగుట జ్ఞానయజ్ఞమగును.
6. సంకల్పము పూర్తియగు వరకు నిద్రాహారములు మాని తీవ్రముగా పాటుపడుట, వ్రత యజ్ఞమగును.

శ్లో॥ అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానంతథాఽపరే.
ప్రాణాపానగతీరుద్ధ్వా ప్రాణాయామ పరాయణాః 29

యోగశాస్త్ర పద్ధతి ననుసరించి ప్రాణాయామ మనగా ప్రాణము అపానము ఈరెంటి వృత్తిని నిరోధించుట ప్రాణాయామ మనబడును. యిది రేచకము, పూరకము, కుంభకము అని మూడు విధములు.

1. అపాన వాయువున ప్రాణవాయువును హోమ మొనర్చుట పూరక ప్రాణాయామము.
2. ప్రాణవాయువున అపానవాయువును హోమ మొనర్చుట, రేచక ప్రాణాయామము.
3. ప్రాణా పానవాయువుల గతిని నిరోధించిన ప్రాణాయామ మును కుంభక మందురు.

అంతర బాహ్యములని, ఈ కుంభకము రెండు విధములు

1. వూపిరి పీల్చుకొన్న తర్వాత దాన్ని విడువక యట్లే యుండుట అంతర కుంభక మనబడును.

2. ప్రాణిని విడిచిన తర్వాత మరల పీల్చుకొనక యట్లేయుండుట బాహ్యకుంభక మనబడును.

శ్లో॥ అపరే నియతాహారాః ప్రాణాన్ప్రాణేషు జుహ్వతి.
సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపిత, కల్మషాః॥ 30

ప్రాణాయామము చేయునపుడు ఆహార నియతిగలదు. యెట్లనగా వుదరకోశములో రెండుపాళ్ళు అన్నము. వొక్కపాలు నీటితో నింపి వొక్కపాలు ఖాళీగా వుంచిన, వాయువు సంచరించుటకు వీలుగా వుండును. పైన చెప్పిన మూడు విధములైన ప్రాణాయామ పద్ధతులు గాక కొందరు ప్రాణములందు ప్రాణములను హోమము చేయుదురు. అనగా సారథి కళ్లెములను బిగబట్టినచో గుర్రములెట్లు కదలక నిలుచునో యట్లు ప్రాణములను బిగబట్టినచో యింద్రియములట్లు కదలక నిలుచును. యింద్రియములు నిలచినప్పుడు వానిచేష్టలుకూడా నిలుచును. ఆవిధముగా సర్వేంద్రియ నిగ్రహమను ధారణయను యోగము నభ్యసింతురు. ఈ యజ్ఞముల నెరుగువారును. ఆచరించువారును, పాపములనుండి ముక్తులగుచున్నారను నిశ్చయము.

శ్లో॥ యజ్ఞశిష్టామృతభుజో యాంతిబ్రహ్మ సనాతనమ్।
నాయంలోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ॥ 31

అట్టివారు యజ్ఞానంతరము మిగులు అమృతమును భుజించువారు శాశ్వతమగు బ్రహ్మమును పొందెదరు. యజ్ఞరహితునకు ఈ లోకమూ లేదు. పరలోకమూ లేదు.

శ్లో॥ ఏవంబహువిధా యజ్ఞావితతా బ్రహ్మణోముఖే।
కర్మజాన్విద్ధి తాన్సర్వానేవం. జ్ఞాత్వావిమోక్ష్యసే॥ 32

వేదముఖమందు పలువిధములగు యజ్ఞములు వివరింపబడి యున్నవి. అవి యన్నియు కర్మజన్యములని గ్రహించుము. యజ్ఞ

తెలుసుకున్నవాడు ముక్తుడగును.

శ్లో॥ శ్రేయాన్ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప।
సర్వంకర్మాఖిలం పార్థ! జ్ఞానే పరిసమాప్యతే॥ 33

అర్జునా కర్మములన్నియు ఫలసహితముగా ఆత్మజ్ఞానముననే అంతర్గతములగుచున్నవి గనుక ద్రవ్యయజ్ఞముకంటె జ్ఞానయజ్ఞమే శ్రేష్టమని తెలుసుకొనుము.

శ్లో॥ తద్విద్ధిప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా।
వుపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్వ దర్శినః॥ 34

జ్ఞానమును బడయగోరువాడు గురువునొద్దకు జని దీర్ఘ నమస్కార మొనర్చి ఆయనను సేవించుచు అవకాశము చూచుకొని బంధమనగా యేమి, మోక్షమనగాయేమి, అని వినయముతో అడిగి ఆయన అనుగ్రహించి యుపదేశించునట్లు వర్తింప వలయును. ఆ గురువు వుపదేశించుటకు దగినంత యనుభవ పరుడుగా నుండవలయును. అట్లాశ్రయింపగా గురువు వుపదేశించును. అనుభవ నిష్టగలవాని యుపదేశమే ఫలవంతమగును గాని వట్టి శాస్త్రజ్ఞానము గలవాని యుపదేశము ఫలవంతముగాదు.

శ్లో॥ యద్జ్ఞాత్వాన పునర్మోహమేవం యాస్యసి పాండవ!
యేన భూతాన్యశేషేణ ద్రక్ష్యస్యాత్మన్యథోమయి॥ 35

అర్జునా యెద్దానిని పొందిన మరల యిటువంటి మోహమును పొందవో. ఆ జ్ఞానము వలన నీవు బ్రహ్మమొండి స్థావరము పర్యంతముగల ప్రాణుల నన్నింటిని నీలోనను నాయందునను జూడగలవు.

శ్లో॥ అపిచేదసి పాపేభ్య స్సర్వేభ్యః పాపకృత్తమః
సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి 36

పాపులందరిలోను నీవు పాపిష్ఠుడవేయైనను జ్ఞానమను తెప్పతోడనే పాపిని అతిక్రమించగలవు గనుక ఆజ్ఞానమహాత్మ్యమిట్టిదని తెలుసుకొనుము.

శ్లో॥ యథైధాంసి సమిద్ధోఽగ్నిర్భస్మసాత్కురుతేఽర్జున.
జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతేతథా॥ 37

ఎట్లనా ప్రజ్వలితమగు అగ్నికట్టెలనన్నిటిని భస్మముచేయునో అట్లు జ్ఞానమను అగ్ని సమస్తమగు శుభాశుభ కర్మలను భస్మము చేయుచున్నది.

శ్లో॥ నహిజ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే
తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విందతి॥

లోకమున జ్ఞానతుల్యమగు శుద్ధవస్తువు మరియొకటిలేదు. కర్మయోగసిద్ధుడై ముముక్షువు తనయందుదాను బ్రహ్మజ్ఞానమును కాలక్రమమున బడయుచున్నాడు.

శ్లో॥ శ్రద్ధావాన్ లభతేజ్ఞానం తత్పరస్సంయతేంద్రియః
జ్ఞానం లబ్ధ్వాపరాంశాంతి మచిరేణాధి గచ్ఛతి॥ 39

శ్రద్ధాళువును. గురుసేవాప్రయుక్తుడును జితేంద్రియుడును అగువ్యక్తి బ్రహ్మజ్ఞానమును పొందును ఆత్మజ్ఞానమును పొంది దానితోబాటు మోక్షమును పడయును.

శ్లో॥ అజ్ఞశ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మావినశ్యతి.
నాఽయంలోకోఽస్తి న పరో నసుఖం సంశయాత్మనః॥ 40

గురువు కలిగినను, కొంచము జ్ఞానము కలిగినను, శ్రద్ధయున్నను, యిది సిద్ధించునో సిద్ధించదోయని సందేహపడువాడు భ్రష్టుడగును. సందిగ్ధచిత్తునకు ఈ లోకమూలేదు పరలోకమూలేదు అనగా సంసార సుఖమునకు ప్రయత్నింపబోవునప్పుడు యిందేమి సుఖమున్నదియని

ఛేయని విడచును మోక్షమును సాధించుటకు ప్రయత్నించుచు మనస్సు పిలకపగాపుండబోదని, యింత కష్టపడినను మోక్షము వచ్చునో, రాదో, యని సంశయించును. అందువల్ల స్వార్థవిషయాల నష్టము పొందును.

శ్లో॥ యోగసన్న్యస్త కర్మాణం జ్ఞాన సంఛిన్న సంశయమ్।
ఆత్మవంతం న కర్మాణి నిబధ్నంతి ధనంజయ॥ 41

అర్జునా ఆత్మజ్ఞానమువలన ధర్మాధర్మములు త్యజించినవాడును బ్రహ్మజ్ఞానమువలన సంశయములన్నియును తొలగినవాడును అగు అప్రమత్తుని కర్మలు బంధింపజాలవు.

శ్లో॥ తస్మాదజ్ఞాన సంభూతం హృత్స్థం జ్ఞానాసినాఽఽత్మనః
ఛిత్త్వైనం సంశయం యోగమాతిష్ఠోత్తిష్ఠ భారత॥ 42

అర్జునా అజ్ఞానజాతమును,హృదయస్థితమును, ఆత్మవిషయకమగు ఈ సంశయమును. జ్ఞాన ఖడ్గముచే ఛేదించి, కర్తృత్వరహిత కర్మయోగమునవలంబించి యుద్ధార్థము లెమ్ము.

జ్ఞానయోగమను చతుర్థాధ్యాయము సమాప్తము.

అస్పర్శయోగము అను శ్రీ మద్భగవద్గీత

రా జ యో గీ య ము

పం చ మో ఽ ధ్యా యం

క ర్మ స న్యా స యో గ ము

అర్జున ఉవాచ :-

శ్లో॥ సన్న్యాసం కర్మణాం కృష్ణ! పునర్యోగం చ శంససి,
యచ్ఛ్రేయ ఏతయో రేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్. 1

అర్జునుడు పల్కెను :

కృష్ణా! నీవు కర్మత్యాగమును కర్మానుష్టానమును రెండు చెప్పు చున్నావు యీ రెంటిలో యేది శ్రేయస్కరమో నూటిగా నాకు తెలియ జేప్పుము.

శ్రీభగవా నువాచ :

శ్లో॥ సన్న్యాసః కర్మయోగశ్చ నిశ్శ్రేయసకరావుభౌ,
తయోస్తు కర్మసన్న్యాసా త్కర్మయోగో విశిష్యతే. 2

శ్రీకృష్ణుడు పల్కెను :

కర్మసన్న్యాసము, కర్తృత్వ రహిత కర్మయోగము, రెండును గూడా ముక్తిదాయకములే కాని రెంటిలోను కర్మత్యాగము కంటె కర్తృత్వ రహిత కర్మానుష్టానము శ్రేష్టముత్తమము.

శ్లో॥ జ్ఞేయ స్స నిత్యసన్న్యాసీ యో న ద్వేష్టి న కాఙ్క్షతి,
నిర్ద్వన్ద్వో హి మహాబాహో! సుఖం బన్ధాత్ప్రముచ్యతే, 3

అర్జునా! యెవడు ద్వేషింపడో, మరియు కోరిక లేకుండా కర్మ మొనర్చుచున్నాడో అతడు కర్మమొనర్చుచున్నను. సన్యాసియని తెలియనగును. సుఖ దుఃఖాది ద్వంద్వహీనుడు అవలీలగానే సంసార బంధమునుండి ముక్తుడగుచున్నాడు.

శ్లో॥ సాఙ్ఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదన్తి న పణ్డితాః,
ఏక మప్యాస్థిత స్సమ్య గుభయో ర్విన్దతే ఫలమ్. 4

కర్మసన్యాసమును కర్మయోగమును వేరువేరని మూర్ఖులు చెప్పుచుందురు. పండితులు అట్లు చెప్పరు కర్తృత్వరహిత కర్మాచరణ యందు రెంటియొక్క ఫలముపొందును.

శ్లో॥ య త్సాఙ్ఖ్యైః ప్రాప్యతే స్థానం త ద్యోగై రపి గమ్యతే.
ఏకం సాఙ్ఖ్యంచ యోగంచ యః పశ్యతి సపశ్యతి. 5

జ్ఞాననిష్ఠులగు సన్యాసులు యే స్థానమును పొందుచున్నారో నిష్కామ కర్మయోగులు కూడా ఆస్థానమును పొందుదురు. అయినా జ్ఞానకర్మయోగములను వొకటిగా చూచువాడే యథార్థదర్శియని నిర్ణయము.

శ్లో॥ సన్న్యాసస్తు మహాబాహో దుఃఖ మాప్తు మయోగతః,
యోగయుక్తో ముని ర్బ్రహ్మ నచిరే ణాధిగచ్ఛతి. 6

కర్తృత్వ రహిత కర్మాచరణ లేకుండా జ్ఞాననిష్ఠారూపమగు కర్మసన్యాసము పొందుట కష్టతరము కర్తృత్వ రహిత కర్మ నిష్ఠుడు అగు మననశీలుడు శీఘ్రముగా బ్రహ్మమును పొందును.

శ్లో॥ యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేన్ద్రియః
సర్వభూతాత్మభూతాత్మా కుర్వ న్నపి న లిప్యతే. 7

కర్తృత్వ రహిత కర్మాచరణ కర్మయోగమనబడును. అట్టి యోగమనుష్ఠించువాడు చిత్తశుద్ధినిబడయును. చిత్తశుద్ధికలిగినవానికి

దేహేంద్రియములు వశమగును. అతడు పరిపూర్ణతత్వదర్శియగును. అట్టివారు లోకసంగ్రహార్థముగాని స్వాభావికముగాగాని చేయు కర్మము బంధకారణము గాదు.

శ్లో॥ నైవకించిత్కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్,
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్ నశ్నన్గచ్ఛన్ స్వపన్ శ్వసన్

శ్లో॥ ప్రలపన్ విసృజన్ గృహ్ణన్నున్మిషన్నిమిషన్నపి,
ఇంద్రియాణీంద్రియార్థేషు వర్తన్త ఇతి ధారయన్. 9

పూర్ణతత్వదృష్టిగల కర్మయోగి, చూచుచు, వినుచు, తాకుచు, వాసన చూచుచు, తినుచు, నడచుచు, నిద్రించుచు, గాలిపీల్చుకొనుచు, పలుకుచు, విడచుచు, తీసికొనుచు, కన్నులు తెరచుచు కన్నులుమూయుచు వానివాని స్వభావానుసారం తన యింద్రియములు వర్తించుచున్నవి అని నిశ్చయించుకొని, ఏ కొంచెమైనను తనకు నేనుగాయొనర్చునది లేదని తెలియును

శ్లో॥ బ్రహ్మణ్యాధాయ కర్మాణి సఙ్గం త్యక్త్వా కరోతి యః,
లిప్యతే న స పాపేన పద్మపత్రమివాంభసా. 10

యెవ్వడు తనను తాను తెలిసికొని ఫలాపక్తిని విడిచి కర్మలను నొనర్చునో అతడు నీటిచే తామరాకువలె పుణ్యపాపముల వలన అంటబడడు.

శ్లో॥ కాయేన మనసా బుద్ధ్యా కేవలైరిన్ద్రియైరపి,
యోగినః కర్మ కుర్వన్తి సఙ్గం త్యక్త్వాత్మశుద్ధయే. 11

కర్తృత్వరహిత కర్మాచరణము గలిన యోగులు ఆత్మశుద్ధికొరకు శరీరము మనస్సు బుద్ధీంద్రియములతో కర్మనొనర్చుచున్నారు.

శ్లో॥ యుక్తః కర్మఫలం త్యక్త్వా శాన్తిమాప్నోతి నైష్ఠికీమ్
అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే. 12

ఫలాపేక్ష లేక కర్తృత్వ రహితముగా కర్మయొనర్చు కర్మయోగి శమాది షట్కసంపత్తి గలిగి శాంతిపొందుచుండియున్నాడు. అన్యులు కామ పరవశముచే కర్మఫలమున ఆసక్తి బద్ధులగుచున్నారు.

శ్లో॥ సర్వకర్మాణి మనసా సన్న్యస్యాఽస్తే సుఖం వశీ.
నవద్వారే పురే దేహీ నైవ కుర్వన్న కారయన్. 13

కర్తృత్వ రహిత కర్మాచరణ గల పురుషుడు తాను నవద్వారపురమున వుండి కర్మయొనర్చుచున్నానని గాని తనకు వేరుగా నొక ప్రకృతి యున్నది. అది కర్మచేయించుచున్నదని గాని నిర్ణయము లేక వెలయుచుండును.

శ్లో॥ న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః
న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే. 14

శ్లో॥ నాదత్తే కస్యచి త్పాపం న చైవ సుకృతం విభుః.
అజ్ఞానే నావృతం జ్ఞానం తేన ముహ్యన్తి జన్తవః 15

పరిపూర్ణ పరమాత్మ తాను యితర వస్తువును స్పృశించదు. యితర యే వస్తువుచేతను స్పృశించబడదు. గనుక అది జనులను సృష్టించుట లేదు కర్మఫలాసక్తిని సృజించుచుండుట లేదు. కాని జనన మరణ స్వభావపద్ధతిగల మాచేతనే ఇట్లు ప్రవర్తిల్లుచున్నది. మరియు పరిపూర్ణపరమాత్మ సర్వవ్యాపకుడు గనుక యేవొకరి పాపమును పుణ్యమును గ్రహించడు సర్వపూర్ణున్ని తెలుసుకొనుటకు అహంయను అజ్ఞానము కప్పియున్నది. గనుక అందువల్ల జీవులు మోహమునందుచున్నారు.

శ్లో॥ జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశిత మాత్మనః.
తేషా మాదిత్యవ జ్జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్. 16

శ్లో॥ తద్బుద్ధయ స్తదాత్మాన స్తన్నిష్ఠా స్తత్పరాయణాః,
గచ్ఛన్త్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూతకల్మషాః. 17

ఆత్మజ్ఞానము వలన యెవరి అహంవృత్తియగు ఆ అజ్ఞానము నష్టమైనదో, వారి యాత్మజ్ఞానము పరబ్రహ్మరూపమై ఆదిత్యునివలె ప్రకాశింపజేయును. మరియు ఆ పరమాత్మనిశ్చయముగల ఆత్మభావులును ఆత్మస్థితులును ఆత్మపరాయణులును ఆత్మజ్ఞానముచే పోగొట్టబడిన ఆవరణము గలవారు అగు ముముక్షువులు జన్మరహితమును పొందుచున్నారు.

శ్లో॥ విద్యావినయసమ్పన్నే బ్రాహ్మణే గవి హస్తిని,
శుని చైవ శ్వపాకే చ పణ్డితా స్సమదర్శినః. 18

ఆత్మజ్ఞానులే, విద్యతోను వినయముతోను పొందిన అంతఃకరణ వృత్తితో వుందురు గనుక బ్రాహ్మణునియందును, శునకమునందును దానిని తిను చండాలుని యందును ఆవునందును. ఏనుగునందును సమదృష్టిగలవారు అగుచున్నారు.

శ్లో॥ ఇహైవ తైర్జిత స్సర్గో యేషాం సామ్యే స్థితం మనః,
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్బ్రహ్మణి తే స్థితాః 19

ఎవ్వరిమనస్సు పూర్ణపద్ధతియందు సమభావమున నిశ్చలమగుచున్నదో వారి వలన యీ జీవితమునందే సృష్టిరూపమైన సంసారము జయింపబడుచున్నది. ఎట్టులనగా బ్రహ్మము గుణదోషరహితమగు సమస్వరూపము కనుక వారు పూర్ణపద్ధతిగా ప్రవర్తించుచున్నారు.

శ్లో॥ న ప్రహృష్యేత్ప్రియం ప్రాప్య నోద్విజేత్ప్రాప్య చాప్రియమ్
స్థిరబుద్ధిరసమ్మూఢో బ్రహ్మవి ద్బ్రహ్మణి స్థితః 20

స్థిరబుద్ధితో మోహవర్జితుడగు పూర్ణపురుషుడు, ప్రియవస్తువును పొంది సంతోషింపడు అప్రియవస్తువును పొంది విషాదమునందడు.

శ్లో॥ బాహ్యస్పర్శేష్వసక్తాత్మా విన్దత్యాత్మని యత్సుఖమ్,
సబ్రహ్మయోగయుక్తాత్మా సుఖ మక్షయ మశ్నుతే. 21

కర్మఫల రహిత కర్మాచరణపద్ధతిగలవారు తన్మాత్రలచే తెలియు బాహ్య విషయాదులతో ఆనందింపబడు పూర్ణనిర్గుణము అమృతానందము పొందును.

శ్లో॥ యేహి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే,
ఆద్యన్తవన్తః కౌన్తేయ! న తేషు రమతే బుధః. 22

ఓ! కుంతీపుత్రా! యే సుఖభోగములు విషయజాతములో అవి దుఃఖ కారణములె మరియు సంయోగ, వియోగాత్మకములు గనుక జ్ఞాని ఆవిషయములలో ప్రీతినందజాలడు.

శ్లో॥ శక్నోతీహైవ యః సోఢుం ప్రాక్ఛరీరవిమోక్షణాత్,
కామక్రోధోద్భవం వేగం స యుక్త స్స సుఖీ నరః 23

యెవ్వడు శరీరము విడుచు వరకు కామక్రోధములనుండి కలుగు వేగమును యీ జీవితమునచే సహించి నిర్జీవమొనర్చ సమర్థుడగునో, అతడు యోగి మరియు ఆనందమయుడగు పురుషుడు.

శ్లో॥ యోऽన్తస్సుఖోऽన్తరారామ స్తథాన్తర్జ్యోతిరేవ యః
సయోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతోऽధిగచ్ఛతి. 24

యెవ్వడు ఆత్మయందే సుఖించువాడును, ఆత్మయందే క్రీడించువాడును అయి మరియు అంతరదృష్టితో బ్రహ్మస్వరూపుడై యుండునో ఆ యోగి నిర్వాణమును పొందుచున్నాడు.

శ్లో॥ లభన్తే బ్రహ్మనిర్వాణ మృషయః క్షీణకల్మషాః,
ఛిన్నద్వైధా యతాత్మానః సర్వభూతహితే రతాః. 25

పుణ్యపాపవర్జితులు సంశయ శూన్యులు సంయమచిత్తులు సమస్త జీవులకు శుభమొనర్చువారు ఋషులు బ్రహ్మస్వరూపముగనే నిర్వాణము పొందెదరు.

శ్లో॥ కామక్రోధవియుక్తానాం యతీనాం యతచేతసామ్,
అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్. 25

కామక్రోధ విముక్తులును సంయమ చిత్తులును ఆత్మజ్ఞులును నగు యతులకు శరీర త్యాగమునకు పూర్వమునను తరువాతను గూడ మోక్షము లభించుచున్నది.

శ్లో॥ స్పర్శాన్కృత్వా బహిర్బాహ్యాం శ్చక్షుశ్చైవాన్తరే భ్రువోః,
ప్రాణాపానౌ సమౌకృత్వా నాసాభ్యన్తరచారిణౌ.
యతేన్ద్రియమనోబుద్ధి ర్ముని ర్మోక్షపరాయణః, 27
విగతేచ్ఛాభయక్రోధో య స్సదా ముక్త ఏవ సః 28

బాహ్యములగు విషయాదులను అంతఃకరణమునందు నివాసమొనర్చ నివ్వకుండా బాటసారులను పంపివేసినట్లు పంపివేయవలెను. నేత్రముల రెంటిని ఆత్మపద్ధతిగా యేకమొనర్చి అజ్ఞేయమందునిలిపి నాసికారంధ్ర మందు సంచరించు ప్రాణవాయువు అపానముతో చేర్చి వ్యానరూప మున కుంభించి వూర్ధ్వఅధోగమనమును శూన్యమొనర్చి, బుద్ధినిశ్చ యమున, ముముక్షువై ఇచ్ఛ భయము కోపములేనివాడై యే యోగి వెలయుచుండునో అతడే సర్వదా బంధములేనివాడగును.

శ్లో॥ భోక్తారం యజ్ఞతపసాం సర్వలోక మహేశ్వరమ్,
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాన్తిమృచ్ఛతి 29

నన్ను యజ్ఞమునకును తపస్సునకును భోక్తగను, సర్వలోకేశ్వరునిగను సర్వజీవుల మిత్రునిగను, తెలుసుకొని, యోగి శాంతిని పొందు చున్నాడు.

పంచమోధ్యాయం కర్మసన్న్యాసయోగము
సంపూర్ణము.

అస్పర్శయోగము అను శ్రీ మద్భగవద్గీత

రా జ యో గీ య ము

ఆత్మసంయమయోగం

శ్రీ భగవానువాచ.

శ్లో॥ అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః
స సన్న్యాసీచ యోగీచ న నిరగ్నిర్నచాక్రియః 1

శ్రీ భగవానుడు చెప్పుచున్నాడు,

కర్మఫలత్యాగ పద్ధతిగా కర్తవ్యము నిత్యకర్మములను యెవ్వడు యొనర్చుచున్నాడో అతడే సన్న్యాసి, యోగి యని చెప్పఁగును. అగ్ని కర్మలనుగాని అగ్న్యపేక్షలేని తపోదానాది కర్మములను గాని త్యజించిన మాత్రమున వాడు సన్న్యాసియును కాడు, యోగియును కాడు. వైదికకర్మ ఇష్ట పూర్త దత్తములని త్రివిధము ఇష్టమనయజ్ఞయాగాదులు. పూర్తమన తటాక నిర్మాణాదులు, దత్తమనదానము.

శ్లో॥ యంసన్న్యాస మితి ప్రాహు ర్యోగం తం విద్ధి పాణ్డవ,
న హ్యసన్న్యస్తసఙ్కల్పో యోగీ భవతి కశ్చన. 2

అర్జునా! శాస్త్రము యెద్దానిని సన్న్యాసమనిచెప్పునో దానిని యోగమని గ్రహింపుము యేలయన సంకల్ప త్యాగి కాని యెడల యెవ్వడును యోగి కాజాలడు.

శ్లో॥ ఆరురుక్షో ర్మునే ర్యోగం కర్మ కారణ ముచ్యతే.
యోగారూఢస్య తస్యైవ శమః కారణ ముచ్యతే. 3

ధ్యానయోగమును పొందగోరు మునికి నిష్కామ కర్మానుష్ఠానము సాధనమని చెప్పబడుచున్నది జ్ఞానమును అధిష్ఠించిన అధ్యాననిష్ఠునకు సర్వకర్మనివృత్తియే సాధనమని చెప్పబడుచున్నది.

శ్లో॥ యదాహి చేన్ద్రియార్థేషు న కర్మ స్వనుషజ్జతే.
సర్వసఙ్కల్పసన్న్యాసీ యోగారూఢ స్తదోచ్యతే. 4

యెప్పుడు కర్తృత్వ రహిత కర్మాచరణ పద్ధతియందు సర్వసంకల్ప త్యాగియగువాడు నిత్యనైమిత్తిక కర్మలకు ఆసక్తుడుకాడో అప్పుడు యోగారూఢుడని చెప్పబడును.

శ్లో॥ ఉద్ధరే దాత్మనాఽఽత్మానం నాత్మాన మవసాదయేత్,
ఆత్మైవ హ్యాత్మనో బన్ధు రాత్మైవ రిపు రాత్మనః. 5

మనుష్యుడు వివేకముతో కూడిన కర్తృత్వ రహితమగు మనస్సువలన తన్ను తానే సంసారమునుండి వుద్ధరించుకొనవలయును. యెప్పుడున్నూ విషయాసక్తి రూపకర్తృత్వము పొందకూడదు యేలననగా కర్తృత్వ రహిత మనస్సే మనుష్యునకు యథార్థమగు హితమును తెలియచేయు మిత్రము. కర్తృత్వరూప విషయాసక్తమగు మనస్సే మనుష్యునకు పరమ శత్రువు

శ్లో॥ బన్ధురాత్మాఽఽత్మనస్తస్య యేనాత్మైవాత్మనా జితః,
అనాత్మనస్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్. 6

యే వివేకముతో గూడిన మనస్సు వలన దేహేంద్రియాదులు జయింపబడుచున్నవో ఆ మనస్సు ఆ జీవాత్మకు మిత్రము కాని అజితాత్ముని వివేకశూన్యమగు మనస్సు కర్తృత్వరూపస్వేచ్ఛా ప్రవర్తనవలన శత్రువువలె అపకృతి నొసర్చ ప్రవర్తించును.

శ్లో॥ జితాత్మనః ప్రశాన్తస్య పరమాత్మా సమాహితః,
శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానావమానయోః. 7

జితేంద్రియుడును శాంతుడును అయినవాడు శీతోష్ణసుఖదుఃఖములోను, సన్మాన తిరస్కారములు సంభవనప్పుడును ఆత్మపద్ధతిగానుండును యేలాంటిచలనము వుండదు.

శ్లో॥ జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేన్ద్రియః,
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాఞ్చనః. 8

జ్ఞానమనగా మోక్షవిషయమైనబుద్ధి విజ్ఞానమనగా మోక్షవిషయవస్తు నిశ్చయము తెలుసుకొనుట తృప్తాత్మ అనగా ఆత్మపరమాత్మల ఏకైక స్థితిపొందిన నిర్వికారజితేంద్రియుడు. అతడుమట్టిబెడ్డనురాతినిబంగారమును సమముగా జూచును. అటువంటివాడు యోగారూఢుడని యోగియని చెప్పబడును.

శ్లో॥ సుహృన్మిత్రార్యు దాసీనమధ్యస్థ ద్వేష్యబన్ధుషు,
సాధుష్వపిచ పాపేషు సమబుద్ధిర్విశిష్యతే. 9

సుహృదుడు మిత్రుడు శత్రువు వుదాసీనుడు మధ్యస్థుడు ద్వేషుడు బంధువు వీరియందును. సాధువులయందును దురాచారులందును సమబుద్ధిగలవాడు యోగారూఢుడనుచున్నాడు.

1. సుహృదుడు= స్వభావమువలననే హితమునుగోరువాడు.
2. మిత్రుడు= స్నేహమున వుపకారమొనర్చువాడు.
3. శత్రువు= ఘాతకుడు చంపువాడు మరియు నొప్పించువాడు.
4. వుదాసీనుడు= యిరువురుపోరాడుచుండగావుపేక్షనువహించువాడు
5. మధ్యస్థుడు= పోరాడే యిరువురి మంచిని గోరువాడు.
6. విరోధి= విద్వేషింపదగినవాడు.
7. బంధువు= చుట్టము.
8. సాధువు= సృష్టినిర్ణయ స్థితికి అనుకూలముగా ప్రవర్తించువాడు
9. దురాచారుడు= సృష్టినిర్ణయమునకు వ్యతిరేకముగా ప్రవర్తించువాడు.

అర్జునా మనస్సు మిక్కిలి చలించుచుండును. ఈ మనశ్చాంచల్యమును మాన్పుటయే యోగము యొక్క ముఖ్యోద్దేశ్యము. యిట్టి యుత్తమ ఫలప్రాప్తికి సాధనములగు యోగాంగములు చెప్పుదును వినుము,

శ్లో॥ యోగీ యుఞ్జీత సతత మాత్మానం రహసి స్థితః,
ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీర పరిగ్రహః. 10

యోగి నిర్జన స్థానమున యేకాకిగా నుండి కాంతో శూన్యుడును పరిగ్రహ రహితుడును నై దేహమును మనస్సును సంయమ మొనర్చి అంతఃకరణమును సమాహిత మొనర్చవలయును.

శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసనమాత్మనః
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్ 11
తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేన్ద్రియక్రియః,
ఉపవిశ్యాసనే యుఞ్జ్యా ద్యోగమాత్మ విశుద్ధయే. 12

పవిత్ర స్థానమున మిక్కిలి యెత్తుకానిదియు. మిక్కిలిగ క్రిందుకాని దియునగు కుశాజినచేలయుతమగు స్థిరాసనమును తనకొరకు నిర్మించు కొని యందాసీనుడై బాహ్యేంద్రియ కార్యములను అంతరింద్రియ కార్యములను నిరోధించి ఏకాగ్రమనస్కుడై చిత్తశుద్ధికొరకు యోగము నభ్యసించవలయును.

సమం కాయశిరో గ్రీవం ధారయన్నచలం స్థిరః,
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్, 13
ప్రశాన్తాత్మా విగతభీ ర్బ్రహ్మచారివ్రతే స్థితః,
మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీతమత్పరః. 14

బ్రహ్మ దండిని కంఠమును శిరస్సును స్థిరముగను సమానముగను నిలిపి కదలిక లేనివాడై నాసికాగ్రమున దృష్టి నిలపి ప్రశాంత చిత్తుడును భయరహితుడును బ్రహ్మచర్య వ్రతమునందున్న వాడునై నాయందు చిత్తము నిల్పి వన్నొక్కనినే భావించుచు సమాహితుడై యుండవలయును.

యుఞ్జన్నేవం సదాఽఽత్మానం యోగీ నియతమానసః.
శాన్తిం నిర్వాణపరమాం మత్సంస్థామధిగచ్ఛతి. 15

యోగి యిట్లు నిరంతరము సమాహితుడై మనస్సును సమాధాన మునచ్చి నాయాధీనమగు నిర్వాణరూపమగుశాంతిని బొందుచున్నాడు

నాత్యశ్నతస్తు యోగోఽస్తి న చైకాన్తమనశ్నతః,
న చాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున! 16

అత్యధినా మిక్కుటముగా భుజించువానికి ధ్యానము కుదురదు. అస్లే మేమి తినని వానికి కూడా యిది లభించదు మిక్కుటగా నిద్రించు వానికిని అనుతముగా మేల్కొనియుండు వానికిని గూడ ధ్యానము కుదరదు.

యుక్తాహార విహారస్య యుక్తచేష్టస్య కర్మసు,
యుక్తస్వప్నావ బోధస్య యోగో భవతి దుఃఖహా, 17

పరిమితములగు ఆహార విహారములు గలిగి జపతపములగు కర్మములందు పరిమితములగు ప్రయత్నము గలిగి నియమితములగు నిద్రాజాగరణములు గలిగియుండువాని ధ్యానము సంసార దుఃఖమును పోగొట్టుచున్నది.

యదా వినియతం చిత్తమాత్మన్యేవావతిష్ఠతే,
నిస్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా. 18

ఐహికాముష్మిక విషయతృష్ణనుండి విడువబడి నిస్పృహుడైన యోగి చిత్తము విశేషముగ నిరోధింపబడి ఆత్మయందే వెలయునప్పుడు అతడు యోగసిద్ధుడని చెప్పబడును.

యథా దీపో నివాతస్థో నేజ్గతే సోపమా స్మృతా,
యోగినో యతచిత్తస్య యుఞ్జతో యోగమాత్మనః. 19

గాలిలేనిచోట దీపమెట్లు కంపింపకుండునో ఆత్మయందు యోగమును అభ్యసించు యోగి చిత్తము అట్లు కంపించకుండును.

యోగశబ్దమున కర్థము కర్తృత్వ కర్మాచరణయని సమాధియని చెప్ప

బడినది యీ రెంటిలో ముఖ్యమెయ్యదియో యీ దిగువ 20-21-22 ౨౩ శ్లోకములయందు చెప్పబడుచున్నది.

యత్రోపరమతే చిత్తం నిరుద్ధం యోగసేవయా,
యత్ర చైవాత్మనాఽఽత్మానం పశ్యన్నాత్మని తుష్యతి. 20

యేస్థితియందు యోగాభ్యాసము వలన నిరోధింపబడిన చిత్తము వుపరతిచెందుచున్నదో మరియు యేస్థితియందు యోగిశోధిత చిత్తమువలన ఆత్మచైతన్యమును దర్శించుచు పరితుష్టినందుచుండునో.

సుఖమాత్యన్తికం యత్తద్బుద్ధిగ్రాహ్యమతీన్ద్రియమ్.
వేత్తి యత్ర న చైవాయం స్థితశ్చలతి తత్త్వతః. 21

యేస్థితియందు యోగి యింద్రియ నిరపేక్షమును బుద్ధిగ్రాహ్యమును అతీంద్రియమునగు అనంత సుఖమునను భవించునో మరియు యేస్థితియందుండిన యోగి ఆత్మతత్వమునుండి అణుమాత్రమైన చలింపకుండునో.

యం లబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తతః.
యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాఽపి విచాల్యతే. 22

యేస్థితిని పొందిన యోగి తదితరములగు లాభములు అనగా అణిమాది అష్టసిద్ధులు కోరడో యేస్థితియందుండిన మహాదుఃఖములవలన గూడా చలింపకుండునో.

తం విద్యాద్దుఃఖసంయోగ వియోగం యోగసంజ్ఞితమ్.
స నిశ్చయేన యోక్తవ్యో యోగోఽనిర్విణ్ణచేతసా, 23

దుఃఖముయొక్క అత్యంతిక నివృత్తియగు ఆస్థితిని యోగమని గ్రహింపుము అనగా కర్తృత్వరహిత కర్మాచరణయోగమని నిశ్చయము విసుగులేని చిత్తముతో పట్టుదలబూని యీ యోగమునభ్యసింపదగును పరిపడు సరిపడదనకను సరిగా సమరస బుద్ధితో అనుష్ఠింపవలయును.

సంకల్పప్రభావాన్కామాం స్త్యక్త్వా సర్వాన శేషతః,
మనసై వేన్ద్రియగ్రామం వినియమ్య సమన్తతః. 24

సంకల్పమువలనకలుగు సమస్త కామములను సంపూర్ణముగా త్యజించి మనస్సువలన యింద్రియ సమూహమును సమస్త విషయములనుండి మరలించి.

శనైశ్శనై రుపరమేద్బుద్ధ్యా ధృతిగృహీతయా,
ఆత్మసంస్థం మనః కృత్వా న కించిదపి చిన్తయేత్. 25

ధైర్యముతో గూడిన బుద్ధితో మనస్సును నిదానముగా పుపరతి యొనర్చవలయును అనగా మనస్సును ఆత్మయందువుండు దానిగా యొనర్చవలయును యితర చింతలు యేమియున్నవుండకూడదు. అంతేయు ఆత్మయే ఆత్మకంటె మరియేమియు లేదని భావించుచుండవలెను. యిదియే యోగమును గురించిన పరమవిధి ఇదియే తత్వనిష్ఠ.

యతో యతో నిశ్చరతి మనశ్చంచలమస్థిరమ్.
తతస్తతో నియమ్యైతదాత్మన్యేవ వశం నయేత్. 27

చంచలమును అస్థిరమును అగు మనస్సు యేయే విషయములనైపు పరుగిడునో ఆయా విషయముల నుండి మరల్చి ఆత్మను స్వాధీనము నకు తీసుకొని రావలయును. ఆత్మయందె స్థిరమొనర్పవలయును.

ప్రశాన్తమనసం హ్యేనం యోగినం సుఖముత్తమమ్,
ఉపైతి శాన్తరజసం బ్రహ్మభూతమకల్మషమ్, 27

ప్రశాంతచిత్తుడును రజోగుణ కార్యములగు విక్షేపాదులులేనివాడును. పాపరహితుడును. బ్రహ్మభావమును పొందినవాడును అగు యోగినే, పరమమగు పరిపూర్ణశాంతి ఆశ్రయించును. అనగా నాతనికే పరిపూర్ణస్థితి లభించును.

శ్లో॥ యుంజన్నేవం సదాఽఽత్మానం యోగీ విగతకల్మషః,
సుఖేన బ్రహ్మసంస్పర్శ మత్యన్తం సుఖమశ్నుతే. 28

ఇట్లు మనస్సును సర్వదా యోగయుక్త మొనర్చిన పాపరహితుడగు యోగి అనాయాసముగా బ్రహ్మానుభూతివలన కలుగు ఆత్యంతిక శాంతి బొందుచున్నాడు.

సర్వభూతస్థ మాత్మానం సర్వభూతాని చాత్మని,
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః. 29

కర్తృత్వ రహిత నిర్మాణముగల పురుషుడు సర్వభూతములయందు బ్రహ్మమును దర్శించుచు తన ఆత్మను బ్రహ్మాదిస్థావరాంతముగగల సర్వభూతములలోను సర్వభూతములను తనయందును దర్శించు చుండును.

యో మాం పశ్యతి సర్వత్ర సర్వం చ మయి పశ్యతి,
తస్యాహం నప్రణశ్యామి సచ మేన ప్రణశ్యతి. 30

యెవ్వడు సర్వభూతములలో నన్ను చూచునో మరియు నాయందు జీవేశ్వర జగత్తు నంతటిని చూచునో నేను వానికి అదృశ్యుడనుగాను మరియు వాడు అతను పరోక్షుడవడు అనగా వుభయులము యేకమే.

సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే. 31

సర్వభూతములయందు వెలయుచున్న నన్ను యేకత్వముగా తెలుసుకొని యెవ్వడు భజించునో ఆజ్ఞాని యేయవస్థయందున్నను నాయందే వెలయుచుండును.

ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యోఽర్జున!
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః. 32

అర్జునా భూతముల నన్నింటిని తనతోడ బోల్చుకొనుచు సుఖముగాని

దుఃఖములుగాని సమభావమున చూచునో ఆ ఆత్మజ్ఞాని శ్రేష్ఠుడని నా అభిప్రాయము.

అర్జున ఉవాచ :

యోఽయం యోగస్త్వయా ప్రోక్తః సామ్యేన మధుసూదన!
ఏతస్యాహం న పశ్యామి చంచలత్వాత్ స్థితిం స్థిరామ్. ౩౩

అర్జునుడు పల్కెను.

మధుసూదనా మనస్సులయ విక్షేపశూన్యమై కేవలాత్మాకారమై వెలయు సమత్వ యోగమును నీవు చెప్పితివి. చంచలస్వభావముగు మనస్సున యీసమత్వభావమెల్ల స్థిరమగునో గ్రహింపజాలకున్నాను.

చంచలం హి మనః కృష్ణ! ప్రమాథి బలవద్దృఢమ్,
తస్యాహం నిగ్రహం మన్యే వాయోరివ సుదుష్కరమ్. ౩౪

కృష్ణా మనస్సు చంచలము. శరీరమునకు యింద్రియములకు కలత కలుగ జేయునదై యున్నది. దీనిని విషయ వాసనల నుండి నివృత్తి మొనర్చుట అత్యంత కఠినము, దీని నిరోధించుట ఆకాశమునందలి వాయువును నిరోధించు ప్రయత్నమువలె అసాధ్యమని తలంచుచున్నాను.

శ్రీ భగవానువాచ—

అసంశయం మహాబాహో! మనో దుర్నిగ్రహం చలమ్,
అభ్యాసేన తు కౌన్తేయ! వైరాగ్యేణ చ గృహ్యతే. ౩౫

శ్రీకృష్ణుడు పల్కెను మహావీరుడవగు ఓ కుంతీ పుత్రా! మనస్సు నిగ్రహింప కష్టమనుటలో సందేహములేదు. కాని ధ్యానాభ్యాసము వలనను, కర్తృత్వ రహిత కర్మాచరణవలనను, ఐహిక పారలౌకిక విషయ వితృష్ణవలనను దీనిని నిరోధింపవచ్చును.

అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః,
వశ్యాత్మనా తు యతతా శక్యోఽవాప్తుముపాయతః. 36

స్వాధీన చిత్తుడుకాని వానికి యీ యోగము పొందనశక్యము అని నా అభిప్రాయము. కాని యత్నశీలుడును వశీభూత చిత్తుడునగు వ్యక్తి వలన తగిన వుపాయమున యియ్యది పొంద సంభవమైనది.

అర్జున ఉవాచ :

అయతిః శ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః,
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ! గచ్ఛతి? 37

అర్జునుడు పల్కెను: కృష్ణా శ్రద్ధతో యోగసాధన నారంభించియత్న హీనతవలన చిత్త స్థైర్యమును కోల్పోయిన యోగభ్రష్టుడు యోగ సిద్ధిని పొందడు. మరి అతడు యెటువంటిగతిని పొందుచున్నాడు.

కచ్చిన్నోభయవిభ్రష్టశ్ఛిన్నాభ్రమివ నశ్యతి,
అప్రతిష్ఠో మహాబాహో! విమూఢో బ్రహ్మణః పథి. 38

కృష్ణా బ్రహ్మప్రాప్తి సమయమున కలతనందినవాడు నిరాశ్రయతవలన కర్మధ్యానములకు రెంటికిని చెడినవాడై చెదరిన మేఘపు తునకవలె వినాశనమును పొందడుకదా! అనగా.

కర్తృత్వ రహిత కర్మాచరణ పద్ధతి ప్రాసక కర్మలను ఈశ్వరార్పణ మొనర్చినను లేక త్యజించినను స్వర్గము లభింపదు. మరియు ప్రాగర్ధ చరమార్గ సంయోగసిద్ధినందకపోవుటవలన మోక్షము లేదు. స్వర్గమోక్షములకు రెంటికిని చెండినవాడగుట వలన వుభయ భ్రష్టుడగుచున్నాడు అనగా

విచ్ఛిన్న మేఘము పూర్వమేఘమునుండి తెగినదై తర్వాత దానిని మరలపొందజాలక సుడిగాలియందుపడి నశించుచున్నది. అదే పద్ధతిగా యోగభ్రష్టుడు నశింపడు గదా! యని అర్జునుని భయము.

ఏతన్మే సంశయ కృష్ణ! ఛేత్తుమర్హస్యశేషతః,
త్వదన్యస్సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే. 39

కృష్ణా నా ఈ శంకను సంపూర్ణముగ నివారింప నీవు యోగ్యుడవు స్వచ్ఛందుడవు ఋషులుగాని దేవతలుగాని ఈ సంశయమును దీర్పజాలరు

శ్రీభగవానువాచ :

పార్థ! నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే,
న హి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత! గచ్ఛతి. 40

శ్రీకృష్ణుడు పలికెను. అర్జునా యోగభ్రష్టునకు యీ లోకమున శిక్షలవిందకలుగదు. పరమున నరక ప్రాప్తియున్నగునది కూడ కలుగదు. కర్మఫలత్యాగ రహిత కర్మాచరణగలవాడు మానవలోకమునకు మంచినొనర్చువాడుగానేవుండును అందువల్ల అధోగతిని పొందడు.

ప్రాప్య పుణ్యకృతాం లోకా నుషిత్వా శాశ్వతీస్సమాః
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే. 41

ఒకప్పుడు కర్మఫలత్యాగముతో కర్మనొనర్చిన యెడల యోగభ్రష్టుడగును. అట్టి వ్యక్తి పుణ్యాత్ముల లోకముల పొంది పెక్కు సంవత్సరములు అక్కడవుండి సదాచారపరులును, ధనికులును యగువారి గృహమున పుట్టును.

అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్,
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్, 42

లేక జ్ఞానులును యోగులును అగు వారి వంశమున జన్మించును. యిటువంటి జన్మము కలుగుట అత్యంత దుర్లభము.

తత్రతం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికమ్,
యతతే చ తతో భూయః సంసిద్ధౌ కురునన్దన! 43

అర్జునా పూర్వజన్మమందు పొంది యుంఁడిన అమోక్ష పరమగు బుద్ధిని పొందును. మరియు పూర్వజన్మమున నొనర్పబడిన సాధనతో పూర్వ జన్మమునందలి సంస్కారముల ప్రేరేపణ వలన సిద్ధిని బొంద అంత కంటె యెక్కువగ ప్రయత్నించును.

పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః,
జిజ్ఞాసు రపి యోగస్య శబ్దబ్రహ్మాఽతివర్తతే. 44

అతడు ప్రయత్న మొనర్పక పోయినను, పూర్వజన్మము నందలి అభ్యాసముననే ఆకర్షింప బడును. యోగస్వరూపమును యెరుగ గోరు వాడు వేదోక్తములగు కర్మముల ననుష్ఠించిన కలుగు ఫలమును అతిక్రమించును.

ప్రయత్నా ద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః,
అనేక జన్మసంసిద్ధస్తతో యాతి పరాం గతిమ్. 45

పూర్వ జన్మ కృతమగు యత్నముకంటె యెక్కువగా ప్రయ త్నించుచు పాపరహితుడై యోగి బహుజన్మ సాధనా ఫలముగ పరమ గతిని పొందును.

తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః,
కర్మిభ్య శ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున. 46

యోగియగు తత్వజ్ఞాని కృచ్ఛ్ర చాంద్రాయణాది రూపకమగు తపస్సు నొనర్చువాని కంటెను శ్రేష్ఠుడు. శాస్త్రజ్ఞానము, శాస్త్రార్థము నెరుగు పండితుల కంటెను శ్రేష్ఠుడు. అగ్నిహోత్రాది కర్మల నొనర్చువాని కంటెను శ్రేష్ఠుడు. అని నా నిర్ణయము గనుక అర్జున నీవు తత్వ జ్ఞానివి కమ్ము.

యోగినా మపి సర్వేషాం మద్గతే నాన్తరాత్మనా,
శ్రద్ధావాన్ భజతే యోమాం సమేయుక్తతమో మతః. 47

యెవ్వడు శ్రద్ధాయుక్తుడై ఆసక్తితో గూడిన చిత్తముతో నన్ను భజించునో అతడు రుద్రాదిత్యాది దేవతా ధ్యానపరులగు యోగులందరికంటెను సర్వశ్రేష్ఠుడు యిది నా సిద్ధాంతము.

కర్మషట్కము (షష్ఠాధ్యాయము) సంపూర్ణము

—*—